
Dwaraka

సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Fallow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

సోమవారం • 22 జనవరి 2018 ၊ సంపుటి : 20 సంచిక : 175 ၊ ఎడిటర్ : వి.వి.రమణమూర్తి ၊ 8 పేజీలు ၊ వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

బధిరీల క్రికెట్



విశాఖ జిల్లా బధిరుల సంఘం ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరుగుతున్న జిల్లా స్థాయి టీ-20 క్రికెట్ టోర్నీలో సత్తాచాటుతున్న బధిర క్రీడాకారులు.
- న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

చెత్తపోయి ఎరువొచ్చే



- మంచి ఫలితాలిస్తున్న కంపోస్టు తయారీ
- వ్యర్థాల తరలింపు సమస్యలకు చెక్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నగరాన్ని కాలుష్య రహితంగా, పర్యావరణ అనుకూలంగా తయారు చేయడానికి నగరపాలక సంస్థ తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, చెత్త, వ్యర్థాల కారణంగా వ్యాధికారక క్రిములు, దోమలు వ్యాప్తి చెంది, ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా జీవీఎంసీ పలు చర్యలు చేపడుతోంది. వీధుల్లో పోగవుతున్న చెత్తను జీవీఎంసీ సిబ్బంది ఎప్పటికప్పుడు సేకరిస్తూ, పేరుకుపోకుండా చర్యలు తీసుకుంటున్నారు. అయితే పెద్ద సంఖ్యలో అపార్ట్‌మెంట్లు ఉన్న కాంప్లెక్సుల్లో చెత్త సేకరణ జీవీఎంసీకి తలనొప్పిగా మారింది. దీనికి జీవీఎంసీ సోర్స్ సాగ్రిగేషన్ అండ్ కంపోస్టింగ్ (ఎస్ ఎస్ సి) అనే చక్కని పరిష్కారాన్ని ప్రతిపాదించింది. అపార్ట్‌మెంట్లలో పెద్ద ఎత్తున పోగయ్యే చెత్తను సేకరించిన చోటనే కంపోస్టు ఎరువుగా మార్చడం దీని ఉద్దేశ్యం. 100 అంతకంటే ఎక్కువ అపార్ట్‌మెంట్లు ఉన్న కాంప్లెక్సులలో నివసిస్తున్న వారు తమ ఇళ్ళలో పోగయిన తడి, పొడి చెత్తలను వేరు వేరుగా సేకరించి, చెత్తను ఉపయోగించి, తమ కాంప్లెక్సులోనే కంపోస్టు ఎరువును తయారుచేసుకోవాలి. కంపోస్టు ఎరువును తయారుచేసేందుకు అవసరమైన యూనిట్లను అపార్ట్‌మెంట్ పరిధిలోనే

మిగతా 2లో ▶

కంపోస్టు యూనిట్లతో
బహుళ ప్రయోజనాలు

స్వచ్ఛ భారత్ నిబంధనల ప్రకారం 100 కంటే ఎక్కువ అపార్ట్‌మెంట్లు ఉన్న ప్రతి కాంప్లెక్సులోను కంపోస్టు యూనిట్లు నెలకొల్పాలి. అపార్ట్ మెంట్లలో పోగయ్యే తడి చెత్తను కంపోస్టు తయారీకి వినియోగించాలి. పొడి చెత్తను జీవీఎంసీ యథావిధిగా సేకరిస్తుంది. ఎస్ఎస్‌సీ విధానం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉండడంతో జీవీఎంసీ నగరంలో పెద్ద మొత్తంలో యూనిట్లు నెలకొల్పే దిశగా అపార్ట్‌మెంట్ వాసులను ప్రోత్సహిస్తోంది.



– డాక్టర్ హేమంత్, జీవీఎంసీ వైద్యాధికారి

అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

అభివృద్ధిలో అత్యంత వేగం
చైనాను వెనక్కు నెట్టి పురోగమిస్తున్న ఇండియా
అనతి కాలంలో శిఖరాగ్రానికి



న్యూఢిల్లీ : భారతదేశం చైనాను దాటేసి 2018లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద మార్కెట్లుగా రూపాంతరం చెందుతాయని సాంక్టమ్ వెల్త్ మేనేజ్‌మెంట్ పేర్కొంది. వ్యవస్థీకృత మార్పులు లేకుండా మిగతా ప్రపంచమంతా తక్కువ వృద్ధిని నమోదు చేస్తుంటే అందుకు భిన్నంగా భారత్ మాత్రం ఆర్థిక సంస్కరణలతో దీర్ఘకాలిక వృద్ధిలో ముందుకు దూసుకుపోతోందని తెలిపింది. 'చైనాను దాటేసి భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు ప్రపంచంలోనే ఐదో అతి పెద్దదివిగా మారుతాయి' అని సాంక్టమ్ తన నివేదికలో వెల్లడించింది. ఇదే సమయంలో చైనా వృద్ధిరేటు మందగిస్తోందని తెలిపింది. భారత ఈక్విటీ మార్కెట్లు

మిగతా 2లో ▶

ప్రజా సమస్యల అధ్యయనానికే యాత్ర

జనసేన అధినేత పవన్‌కల్యాణ్



హైదరాబాద్ : జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోమవారం నుంచి తెలంగాణలోని మూడు జిల్లాల్లో రాజకీయ యాత్ర చేపట్టనున్నారు. రేపు జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానంతరం ఆయన యాత్రను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా పవన్ హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. దర్శనానంతరం యాత్ర ఎలా చేయాలనేది వెల్లడిస్తానని తెలిపారు.కేవలం ప్రజా సమస్యల అధ్యయనం కోసమే యాత్ర చేపడుతున్నట్లు వెల్లడించారు. పాదయాత్ర వల్ల ఎక్కువ మంది జనాలను కలిసే అవకాశం ఉండదని అన్నారు. 2009 ఎన్నికల ప్రచారం సందర్భంగా కొండగట్టు వద్ద జరిగిన పెను ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డానని.. తమ కుటుంబ ఇలవేల్పు

మిగతా 2లో ▶

సమర్థతకే ప్రజల పట్టం

- 175 నియోజకవర్గాల్లో గెలుస్తాం
- త్వరలో నదులు అనుసంధానంతో మహాసంగ్రామం
- నేరాల అదుపునకు సత్వర చర్యలు
- టీడీపీ కార్యశాలలో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు



అమరావతి, న్యూస్‌లీడర్ : సమర్థతను బట్టే అధికారం కట్టబట్టే రోజుల వచ్చాయని అందుకు తగిన విధంగా పనిచేయాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఆదివారం ఉదయం ఉండవల్లిలోని సీఎం నివాసం వద్ద టీడీపీ రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతాన్ని తీసుకుని భవిష్యత్తు

మిగతా 2లో ▶

'ఎన్నారై వధువు'లపై
పరిశోధన



న్యూఢిల్లీ : దేశంలోని ఎన్నారై వధువులపై పరిశోధన నిర్వహించేందుకు కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే భారత సామాజిక శాస్త్రాల పరిశోధక మండలి (ఐసీఎస్ఎస్ఆర్) ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 'విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న యువకులు సొంత దేశానికి వచ్చి ఇక్కడి అమ్మాయిలను పెళ్లిళ్లు చేసుకుంటున్న సంస్కృతి పెరిగిపోయింది. కానీ వాటిలో అన్ని బంధాలు విజయవంతం అవ్వడం లేదు. చాలా సందర్భాల్లో పెళ్లికొడుకులు అమ్మాయిలను ఇక్కడే వదిలేసి వెళ్తున్నారు. లేదంటే అసంపూర్తి వివరాలు మాత్రమే

మిగతా 2లో ▶

- నేరుగా ఫిర్యాదు చేయవచ్చు
- పని ప్రదేశంలో మహిళలకు రక్షణకు ఆన్‌లైన్ ఫిర్యాదుల విధానం

మహిళలకు
షీ బాక్స్ వెబ్‌సైట్

విశాఖ క్రైం, న్యూస్‌లీడర్ : మహిళలపై లైంగిక దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి. కొన్ని ఫిర్యాదులు బయటకు రావడం లేదు. మరికొన్ని బయటకు చెప్పలేక బాధిత మహిళలు కుమిలిపోతూ తల్లడిల్లిపోతున్నారు. ఇలాంటి సంఘటనలు విశాఖలో కూడా జరిగాయి. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలంటే సిగ్గు, భయంతో సతమతం అవుతున్నారు. ఇటీవల విశాఖ నగరంలో ఒక ప్రయివేటు సంస్థ యజమాని సంస్థలో పనిచేసే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు అసభ్యకర వీడియోలను చిత్రీకరించి బెదిరింపులకు పాల్పడ్డాడు. విషయం బట్టబయలు కావడంతో మరింత మంది బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇలాంటి

మిగతా 2లో ▶



జార్ఖండ్‌లో రోడ్డు ప్రమాదం
8 మంది మృతి

రాంచీ : ఝార్ఖండ్‌లోని దుమ్కా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుంది. ఒక జీపు, లారీ ఢీకొన్న ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ఏడుగురు ఒక వాహనంలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్ష రాసేందుకు దుమ్కా నుంచి డియోగారిన్ వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు. ఆ వాహనం డ్రైవర్ కూడా ప్రాణాలు కోల్పోయాడు. జర్ముండి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడిన వ్యక్తిని దుమ్కాలోని సర్దార్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

జగమే మాయ!



అంటే ఎన్నికలు ఎప్పుడొచ్చినా... బాబు గారు లిస్టుని మనం అన్నీ మూసుకుని గెలిపించాలని... !

వీవీ రమణ సుగర్స్ నిర్వీర్యం దిశగా మరో అడుగు
మూతకు వేళాయేనా..?



వీవీ రమణ సుగర్స్

అనకాపల్లి (తుమ్మపాల), న్యూస్‌లీడర్ : సర్గీయ రాజ్యసభ సభ్యులు వీవీ రమణ నేతృత్వంలో రైతుల భాగస్వామ్యంతో సహకార రంగంలో పురుడుపోసుకుని ఒకప్పుడు ఒక వెలుగువెలిగిన తుమ్మపాల వీవీ రమణ సుగర్స్‌ను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం మరో అడుగు ముందు కేసింది. పరిశ్రమలో పనిచేస్తున్న 144మంది కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తున్నట్టుగా మేనేజింగ్ డైరెక్టర్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఫ్యాక్టరీలో క్రషింగ్ నిలిపివేసిన తర్వాత దీనిని ప్రైవేటీకరించేందుకు గాను ప్రభుత్వం కుట్ర పన్నుతోందనే అనుమానాలు ముందు నుంచి వ్యక్తమయ్యాయి. ఆ సమయంలోనే రైతులు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు వెరసి వీవీ రమణ సుగర్స్ పరిరక్షణ సమితిగా ఏర్పడి సుమారు 50రోజుల పాటు ఉద్యమం సాగించినా ఫలితం లేకపోయింది. కనీసం క్రషింగ్ కూడా ప్రారంభించలేదు. పైగా ఈ ఫ్యాక్టరీలో క్రషింగ్ జరిపించే విషయమై ప్రభుత్వం విచారణ చేపట్టగా ఫ్యాక్టరీ పరిధిలో తగినంత చెరకు సాగు జరగడం లేదని తప్పుడు నివేదికను ప్రభుత్వానికి పంపారు. ఆ సమయంలోను రైతు సంఘాలు

మిగతా 2లో ▶




నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | సోమవారం 22-1-2018

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్



ఆరిలోవలో ఉచిత వైద్య శిబిరం

ఆరిలోవ : పెదగదిలిలో మైక్యూర్ అస్పత్రి ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించింది. ఈ శిబిరాన్ని విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్యులు 200 మందికి వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పేదలకు చీరలు పంపిణీ చేశారు.



'ఎన్నారై వధువు'లపై పరిశోధన

(మొదటిపేజీ తరువాయి)

చెబుతున్నారు' అని బసీఎస్ఎస్ఆర్ ఛైర్మన్ బీబీ కుమార్ తెలిపారు. 'ఇప్పటి వరకు దేశంలో ఎన్ని ఎన్నారై పెళ్లిళ్లు జరిగాయో పరిశోధన జరగలేదు. కొన్నేళ్లు గడిచిన తర్వాత ఆ బంధాల పరిస్థితి ఎలా ఉందో తెలియదు. అసంపూర్తి సమాచారంతో ఎన్నారై సంబంధాల పేరుతో మోసపోయిన అమ్మాయిలకు చివరికి ఎలాంటి న్యాయం జరిగింది? మనం కఠిన నిబంధనలు రూపొందించాలా? ఇలాంటివన్నీ అధ్యయనం చేయాల్సి ఉంటుంది' అని బీబీ కుమార్ పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టుకు పరిశోధక మండలి ఇంకా ఆమోదం తెలపలేదు కానీ విషయాన్ని మాత్రం తీవ్రంగానే పరిశీలిస్తోంది. ప్రాథమిక సమాచారం లభించగానే, సాధ్యాసాధ్యాలపై ఒక అంచనాకు రాగానే ప్రాజెక్టుకు ఆమోదం లభిస్తుంది. పనులు ప్రారంభం అవుతాయి. 'ఎన్నారై పెళ్లి కొడుకులపై తల్లిదండ్రులు ఎందుకు ఆకర్షితులు అవుతున్నారు? విదేశాల్లో విలాసవంతంగా జీవించడం మినహాయిస్తే ఇంకా ఎలాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు? వివరాలను ఎలా తనిఖీ చేస్తున్నారు? ఇలాంటి అంశాలన్నీ పరిశోధనలో తేలుతాయి' అని కుమార్ వెల్లడించారు.

అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

(మొదటిపేజీ తరువాయి)

6-8 శాతం కన్నా అధికంగా రాబడులు అందిస్తున్నాయని వెల్లడించింది. ఐతే పెరుగుతున్న ధరలు, ద్రవ్యోల్బణం ప్రభావం మార్కెట్ ఎదుగుదలపై తప్పకుండా ఉంటుందని పేర్కొంది. 'నిఫ్టీ 50 ఇప్పుడు జీవితకాల గరిష్ఠాల్లో ఉంది. 10,490-10,580 స్థాయిల వద్ద నిలదొక్కుకుంటే, 11,200-11,500 స్థాయిలకు ర్యాలీ కొనసాగే సమయం ఎంతో దూరంలో లేదు. దేశీయ మదుపర్లు ఈక్విటీ కొనుగోళ్లుఅధికంగా చేపడుతున్నారు. 2017లో విదేశీ పెట్టుబడిదారులు 800 కోట్ల డాలర్లను మ్యూచువల్ ఫండ్లలో పెట్టగా దేశీయ పెట్టుబడిదారులు 1500 కోట్ల డాలర్లు పెట్టారు' అని నివేదిక వెల్లడించింది. ఆధార్, జన్‌ధన్, నోట్ల రద్దు, వస్తు సేవల పన్ను, ఇంకా మరెన్నో ఆర్థిక సంస్కరణలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేస్తాయని తెలిపింది. ఇది సరికొత్త సమ్మిళిత మౌలిక సదుపాయాలను సృష్టిస్తాయని సాంక్టమ్ వెల్త్ మేనేజ్‌మెంట్ సీఈవో శివగుప్త తెలిపారు.

చెత్తపోయి ఎరుపు వచ్చే

(మొదటిపేజీ తరువాయి)

నెలకొల్పాలి. దీనికి కావలసిన సాంకేతిక సలహా, సూచనలు జీవీఎంసీ అందజేస్తుంది. ఈ విధంగా తయారైన కంపోస్టు ఎరువు అపార్ట్‌మెంట్లలో, ఖాళీ స్థలాల్లో పూలమొక్కలు, కూరగాయల పెంపకానికి ఉపయోగపడుతుంది. ఈ విధానంలో ఉన్న బహుళ ప్రయోజనాల దృష్ట్యా అపార్ట్‌మెంట్లలో చెత్త నుంచి కంపోస్టు తయారుచేసుకోవడం తప్పనిసరి చేస్తూ జీవీఎంసీ ఆదేశాలు జారీచేసింది. అంతే కాకుండా 100 కంటే ఎక్కువ అపార్ట్‌మెంట్లు ఉన్న కాంప్లెక్సులు, గేటెడ్ కమ్యూనిటీల నుంచి జీవీఎంసీ చెత్తను సేకరించడం జరగదని కూడా స్పష్టంచేసింది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే 20కి పైగా కాంప్లెక్సుల వాసులకు కంపోస్టు తయారీకి సంబంధించిన వివరాలను తెలియజేశామని జీవీఎంసీ వర్గాలు వెల్లడించాయి. ఈ విధానం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నట్లు చెబుతున్నారు. కాంప్లెక్సుల నుంచి చెత్తను సేకరించడం, తరలించే అవసరం ఉండదు. చెత్తను కంపోస్టు ఎరువుగా మార్చడం వల్ల దోమలు, వ్యాధి కారక క్రిముల బెడద ఉండదు. చెత్త నుంచి తయారు చేసిన కంపోస్టు ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, కంపోస్టు ఎరువుకు మంచి డిమాండ్ ఉంది. దేశంలో ఇప్పటికే పెద్ద నగరాల్లో ఈ విధానం అమలు చేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 100కు పైగా అపార్ట్‌మెంట్లు ఉన్న కాంప్లెక్సులకే పరిమితమైన ఈ విధానం భవిష్యత్తులో చిన్న కాంప్లెక్సుల్లో ప్రవేశపెట్టేందుకు జీవీఎంసీ యోచిస్తోంది.

కూరగాయల వ్యర్థాలు అధికంగా పేరుకొనే రైతు బజార్ల వంటి చోట ఎప్పటికప్పుడు చెత్త పేరుకుపోవడంతో జీవీఎంసీ సిబ్బంది దీనిని తరచుగా తొలగించవలసిన అవసరం ఏర్పడుతోంది. కొద్దిసేపు అలస్యమైనా, ఇక్కడ దుర్వాసన, అపారిశుధ్యం చోటుచేసుకుంటోంది. దీంతో అటు వ్యాపారులకు, ఇటు వినియోగదారులకు ఇబ్బందికరంగా ఉంటోంది. వాస్తవానికి రైతు బజార్లలో ఈ కంపోస్టు తయారీ యూనిట్లను నెలకొల్పడం వల్ల సమస్యలకు పరిష్కారంతో పాటు లాభదాయకంగా కూడా ఉంటుంది. ఇప్పటికే ఎంవిపి రైతు బజార్లో ఈ తరహా యూనిట్ పనిచేస్తోంది. ఇక్కడ కంపోస్టు తయారీ సులభంగాను, పెద్ద మొత్తంలోను జరుగుతోంది. ఇక్కడ పోగయ్యే చెత్త ఎప్పటికప్పుడు కంపోస్టు యూనిట్‌కు తరలిపోవడం వల్ల రైతులకు, వినియోగదారులకు, జీవీఎంసీకి ఎంతో ప్రయోజనం ఒనగూరుతోంది. ఈ యూనిట్‌ను నెలకొల్పడం మంచి ఫలితాన్నిచ్చిందని అందరూ సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఈ ప్రాజెక్టును మరింత ప్రోత్సహించేందుకు జీవీఎంసీ మరిన్ని చర్యలు చేపడుతోంది. అపార్ట్‌మెంట్ల వాసులు ముందుకు వస్తే అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తామని చెబుతోంది.

సమర్థతకే ప్రజల పట్టం

(మొదటిపేజీ తరువాయి)

ప్రణాళికలు రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల సంతృప్తి గెలుపుకు పునాది అన్నారు. గతంలో రెండు సార్లు తాము గెలిచినా ఒక చిన్న తప్పిదం వల్లనే అధికారం కోల్పోవాల్సి వచ్చిందని గుర్తుచేసారు. కొన్ని అంశాలలో జాగ్రత్త పడివుంటే పరిస్థితి ఇబ్బందులు ఉండేవి కావన్నారు. ప్రజల అవసరాలను, ఇబ్బందులపై దృష్టి సారించాలన్నారు. లక్ష్యాలను విభాగాలుగా నిర్దేశించుకోవాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధి మన వల్ల కాదనేవారు 1995కు ముందు హైదరాబాద్, 1995 తరువాత హైదరాబాద్‌గా పోల్చుకుంటే అర్థమవుతుందన్నారు. ఆనాడు తెలుగుజాతి కోసం పాలన చేశామని, హైదరాబాద్ అభివృద్ధి చేశామని చెప్పారు. విభజన తరువాత ఇక్కడకు వచ్చి అభివృద్ధి ప్రారంభించామని, ఇప్పుడు ఉండవల్లిలో కట్టిన ఈ హాలు హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ పార్టీ ఆఫీసు కంటే కూడా బాగా నిర్మించుకోగలిగామని చెప్పారు. విభజన హామీల నెరవేరకపోవడం వల్ల దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే తలసరి ఆదాయం తక్కువగా ఉందని, 35వేలు వ్యత్యాసం ఉందన్నారు. ఇందుకు చట్టపరంగా న్యాయం చేయాలని ప్రధానిని కోరినట్లు చంద్రబాబు తెలిపారు. మూడున్నరేళ్ల పాలన తరువాత ప్రజల వద్దకు ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో మంచి ఆదరణ లభించిందన్నారు. రాష్ట్రంలో 1,38,67,769 కుటుంబాలు ఉంటే 1,38,37,122 కుటుంబాల గడపలు తొక్కామని, 95.45 శాతం కుటుంబాలను కలుసుకున్నామని చెప్పారు. ఎన్నికల సమయంలో కూడా ఈ రకంగా కలిసుండలేదని చెప్పారు. 54 లక్షల వినతులు అందాయని, వాటిలో ఎక్కువ పరిష్కారం అయ్యాయని చెప్పారు. ఇప్పటివరకు నిర్వహించిన 23 జన్మభూమి కార్యక్రమాలలో ఈసారి విజయం అయినట్లు ఎప్పుడూ కాలేదని, తనకు ఎంతో తృప్తినిచ్చిందన్నారు. ప్రజల్లోనూ సంతృప్తి పెరిగిందని, కానీ వారికి అవగాహన కలిగించడం కూడా మన బాధ్యతేనన్నారు. ప్రజలకు వ్యాయామం అలవాటు చేసేందుకు క్రీడల పోటీలు పెట్టామని, ఆందోళనలు తొలగించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. ఆరోగ్యం బాగుంటేనే విజయం సాధించగలుగుతామని తెలిపారు. దీనివల్ల అధికారుల్లోనూ సంతోషం పెరుగుతుందన్నారు. అధికారులు భయపడకుండా పనులు చేసుకుంటూ వెళితే ప్రజలు మద్దతు కలుగుతుందన్నారు. జన్మభూమిలో అదే రుజువయిందని వివరించారు. అన్ని నియోజకవర్గాలలో ఒకే రకంగా సంక్షేమ పథకాలు అందించగలిగినప్పుడు అన్ని చోట్ల విజయం సాధిస్తామని, 175 నియోజకవర్గాల్లోనూ గెలుపు మనదేనన్న ధీమా ఉందన్నారు. నదుల అనుసంధానంతో తాగు, సాగునీటి సమస్యలు పరిష్కరించామని, నరేగా నిధులు పూర్తిస్థాయిలో వినియోగించుకున్నామని, విద్యుత్ కొరత నుంచి మిగులు స్థాయికి చేరుకున్నామని తెలిపారు. విద్యుత్ చార్జీలు పెంచబోమని తేల్చిచెప్పారు. భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం పోలవరంగా నిలుస్తుందని, 2018నాటికి గ్రావిటీ ద్వారా నీటిని తీసుకువస్తామని చెప్పారు. కాంట్రాక్టు పనులు ఎవరూ చేసినా ప్రాజెక్టు పూర్తిచేయడమే తమ లక్ష్యమన్నారు. దీనిపై అందరూ అవగాహన కలిగివుండాలని చెప్పారు. కరువు కాటకాలతో ఉన్న రాయలసీమలోని పలు ప్రాంతాలు సస్యశ్యామలంగా ఉన్నాయన్నారు. అనంతపురంలోని బుగ్గపట్నం చెరువును చూస్తే సముద్రంలా ఉందన్నారు. హంద్రినీవా పూర్తిచేయడం వల్లనే ఈ ఫలితాలు పొందామని చెప్పారు. అన్ని జిల్లాలు ఓడీఎఫ్‌లుగా మారాయని అన్నారు. ఇంకా చిత్తూరు, శ్రీకాకుళం, అనంతపురం పూర్తి బహిరంగమలమూత్ర రహితంగా మారలేదని, త్వరలో మారకపోతే ఆయా జిల్లాల్లో ధర్నా చేస్తానని చెప్పారు. కృష్ణా-గోదావరి అనుసంధానంతో పలు జిల్లాల్లో నీటి సమస్యను తీర్చామని, ఇంకా నదుల అనుసంధానంతో త్వరలో మహాసంగమం చేపట్టబోతున్నామని చెప్పారు. నీటి సమస్యను నివారించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రూ.22వేల కోట్ల ఖర్చుతో ప్రతి ఇంటికి మంచినీరు అందించ బోతున్నామని తెలిపారు. సంస్కృతిని పరిరక్షించేపనిలో జూదాలకు తావివ్వకూడదని అన్నారు. నాయకులు విలువలను ప్రోత్సహించాలే తప్ప వ్యసనాలను కాదన్నారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన కోడిపందాలలో ప్రజాప్రతినిధులు పాల్గొనడం సరికాదన్నారు. నేరాల అదుపునకు, త్వరితగతిన పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టామని చంద్రబాబు చెప్పారు. నియోజకవర్గాల వారీగా ప్రజాప్రతినిధులు తమ ప్రాంతంలోని నేరాల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి టీడీపీ నేతలు హాజరయ్యారు.

త్వరలో అన్నక్యాంటీన్లు, నిరుద్యోగభృతికి శ్రీకారం : చంద్రబాబు

పోలవరం ప్రాజెక్టుతో రాష్ట్ర భవిష్యత్తు, ముఖచిత్రం, రూపురేఖలు మారుతాయని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉండవల్లిలో సీఎం నివాసం వద్ద ఏర్పాటు చేసిన తెదేపా కార్యశాలను చంద్రబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 2019 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని పునరుద్ఘాటించారు. మూడేళ్లలో ప్రతి ఇంటికీ శుద్ధనీటిని అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని.. అన్న క్యాంటీన్లు, నిరుద్యోగ భృతికి త్వరలో శ్రీకారం చుడతామని సీఎం వెల్లడించారు. ప్రజలతో మమేకమై వారిని మెప్పించే విధంగా ప్రవర్తన ఉండాలని నాయకులకు చంద్రబాబు సూచించారు.

మహిళలకు షీ బాక్స్ వెబ్‌సైట్

(మొదటిపేజీ తరువాయి)

వారి కోసం కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిహారం అనే అంశాలను క్రోడీకరిస్తూ... పని ప్రదేశంలో మహిళలకు రక్షణ, భద్రతాపరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఆన్‌లైన్ ఫిర్యాదుల విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. http://www.shebox.nic.in 'షీ బాక్స్' (సెక్సువల్ హెరాస్‌మెంట్ ఎలక్ట్రానిక్ బాక్స్) అనే వెబ్‌సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఫిర్యాదుల స్వీకరణ, ఫిర్యాదు ప్రస్తుత స్థితిని తెలుసుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ వెబ్‌సైట్ ద్వారా పని ప్రదేశంలో లైంగిక వేధింపులకు గురయ్యే ఏ మహిళ అయినా నిరభ్యంతరంగా, నిర్భయంగా ఇంట్లో నుంచే ఫిర్యాదు చేయవచ్చు. ఈ వెబ్‌సైట్ ద్వారా వ్యవస్థీకృత, అసంఘటిత, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పనిచేసే మహిళలతో పాటు ఇళ్లలో పని చేసుకునే మహిళలు సైతం 2013 లైంగిక వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేసుకునే సదుపాయం కల్పించారు. ఒక్కసారి ఈ వెబ్‌సైట్లో ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత పరిధిలోని అధికారులకు నేరుగా స్పందిస్తారు. షీ బాక్స్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలనుకునే మహిళలు తప్పనిసరిగా వినియోగంలో ఉన్న ఇ-మెయిల్ ఐడీని కలిగి ఉండాలి. వెబ్‌సైట్ హోం పేజీలోని తెరపై ఉన్న 'రిజిష్టర్ యువర్ కంప్లైంట్' ద్వారా వెంటనే ఫిర్యాదుదారుకు సంబంధించిన వివరాలు, పని చేస్తున్న కార్యాలయం, ఇతర వ్యక్తిగత వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. సబ్‌మిట్ బటన్ నొక్కిన వెంటనే నిర్ధారణ సమాచారం మీ ఇ-మెయిల్ ఐడీకి తక్షణమే వస్తుంది. మీ ఇ-మెయిల్ ఐడీనే షీ బాక్స్ యూజర్ ఐడీగా గుర్తిస్తుంది. మీరు పాస్‌వర్డ్‌ను ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది. యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ ద్వారా ఎప్పటికప్పుడు మీ ఫిర్యాదు స్థితిని వెబ్‌సైట్లో తెలుసుకోవచ్చు.

ప్రజా సమస్యల అధ్యయనానికే యాత్ర

(మొదటిపేజీ తరువాయి)

అంజనేయస్వామి కావడం వల్లే యాత్రను కొండగట్టు నుంచి ప్రారంభించనున్నట్లు పవన్ నిన్న పేర్కొన్న విషయం తెలిసిందే.

పవన్‌తో పోలాండ్ విద్యార్థుల భేటీ..

అంతకుముందు ఆదివారం ఉదయం పవన్ కల్యాణ్ సికింద్రాబాద్‌లోని సెయింట్ మేరీస్ చర్చిలో ప్రార్థనలు చేశారు. పోలాండ్ అంబాసిడర్ ఆడమ్ బురాకోవస్కీతో కలిసి పవన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఉదయం 7 గంటలకే తన సతీమణి అన్నాతో కలిసి పవన్ చర్చికి చేరుకున్నారు. అనంతరం ప్రశాసన్‌నగర్ జనసేన కార్యాలయంలో పవన్‌తో పోలాండ్ ప్రతినిధులు సమావేశమయ్యారు. భేటీ సందర్భంగా రాజకీయాలు, సినిమాలపై పవన్ అభిప్రాయాలను వారు తెలుసుకున్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తన సినిమాల్లో మహిళల విద్య, భద్రతకు ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. చదువులో తాను ఫెయిల్ అయినట్లు తెలిపిన ఆయన బాగా చదువుకుని ఉంటే ప్రొఫెసర్ అయ్యేవాడినని చెప్పారు. భారత్-పోలాండ్‌ల మధ్య ఉన్న అనుబంధాన్ని వివరిస్తూ ఓ సంఘటనను పవన్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో భయభ్రాంతులకు గురైన అక్కడి కొంతమంది మహిళలు, పిల్లలు(640) నౌకాయానం ద్వారా భారత్‌కు విచ్చేశారు. కాగా అప్పటి ముంబై స్థానిక బ్రిటీష్ గవర్నర్ వారికి ఆశ్రయం కల్పించడానికి నిరాకరించారు. దీంతో నవానగర్‌కు చెందిన మహారాజా దిగ్విజయ్‌సింగ్‌జీ రంజిత్‌సింగ్‌జీ జడేజా వీరిని ఆహ్వానించి ఆశ్రయం కల్పించారు. రాజా వారు తన సంస్థానంలో వారి జీవనశైలికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు.. అదేవిధంగా అక్కడి వాతావరణాన్ని తలపించేలా ఓ మినీ పోలాండ్‌నే ఏర్పాటు చేశారు. దీనికి గుర్తుగా అనంతర కాలంలో పోలాండ్ ప్రభుత్వం మహారాజా సేవలను గుర్తుచేసుకుంటూ పోలాండ్‌లో రాజావారి పేరుమీదుగా ఓ స్కూల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిపై ఆడమ్ బురాకోవస్కీ స్పందిస్తూ తాను అదే స్కూల్లో చదువుకున్నట్లు పేర్కొన్నారు.

మూతకు వేళాయేనా..?

(మొదటిపేజీ తరువాయి)

ఆధారలతో సహా దీనిని వ్యతిరేకించాయి. ఆయా పరిణామాలు, అదే సమయంలో కొందరు రాజకీయ నాయకుల వ్యాఖ్యలు ఫ్యాక్టరీ ఆధునీకరణ తథ్యమనే అనుమానాలు రేకెత్తించాయి. వారి అనుమానానికి ఊతమిస్తూ గత కొద్ది కాలం క్రితం ప్రభుత్వం ఒక జీఓను విడుదల చేసింది. ఫ్యాక్టరీ రైతులు, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల నిమిత్తం అవసరమైన నగదును అప్పుగా ఇచ్చేందుకు ఆప్కాబ్‌కు సిఫారసు చేస్తూనే, బకాయిలు తిరిగి వసూలు కాని పక్షంలో ఫ్యాక్టరీ ఆస్తులను అమ్ముకోవచ్చనే భరోసా ఇచ్చింది. ఫ్యాక్టరీని రైతుల భాగస్వామ్యం నుంచి తప్పించే క్రమంలో అది తొలి అడుగుగా భావించాల్సిన పరిస్థితి. ఇప్పుడు చూస్తే ఇంత కాలం జీతాలు ఇవ్వకపోయినా ఫ్యాక్టరీపై మమకారంతో పనిచేస్తూ వచ్చిన కార్మికులను ఉన్నట్టుండి తొలగించేలా ఉత్తర్వులు ఇవ్వడం అనేది ఫ్యాక్టరీని పూర్తిగా మూసి వేయడం లేదా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే క్రమంలో రెండో అడుగుగా చెప్పుకోవచ్చు. ఇకపోతే ఫ్యాక్టరీ పరిధిలో పర్మినెంట్ కార్మికుల సంఖ్య బహు స్వల్పం. ఫ్యాక్టరీని గనుక నడిపించాలనుకుంటే ఒప్పంద కార్మికులు తప్పనిసరి. ఇప్పుడు వారినే విధుల నుంచి తొలగించడం అంటే అది కేవలం ఫ్యాక్టరీ మూసివేతకే అనడంలో సందేహం లేదు. ఇదిలావుండగా ఈ ఫ్యాక్టరీ ఆధునీకరణ నిమిత్తం పూర్తి వివరాలు తెలియజేయాలంటూ ఇప్పటికి రెండు దఫాలు రాష్ట్ర ప్రభుత్వం కమిటీలను నియమించి ఇక్కడికి పంపింది. ఆయా కమిటీలు వచ్చి వెళ్లాయి తప్పితే వారి పరిశీలనలో ఏం తెలిసిందనేది మాత్రం బహిర్గత పరచలేదు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరిస్తాననే వాగ్దానంతోనే ఎమ్మెల్యేగా పీలా గోవింద సత్యనారాయణ ఇక్కడ గెలుపొందారు. ఆయననే కాదు. ఆయన ముందు గెలిచిన గంటా శ్రీనివాసరావు కూడా అదే హామీ అప్పట్లో ఇచ్చారు. అయితే ఏం ప్రయోజనం. ఎన్నికలు ముగిసి అధికారంలోనికి రాగానే ఆ వాగ్దానాన్ని విస్మరిస్తూ వచ్చారు. ఇప్పుడైతే కనీసం ఆ ప్రస్తావనే తీసుకు రావడం లేదు. ఇవన్నీ పరిశీలిస్తే ఫ్యాక్టరీని నడిపించడం ప్రభుత్వానికి ససేమిరా ఇష్టం లేదనిరుజువవుతోంది. కానీ రైతు సంఘాలు, రైతులు మాత్రం దీనిని అంగీకరించడం లేదు. ఒప్పంద కార్మికులు ఈ సరికే ఉద్యమ బాట పట్టారు. ప్రభుత్వం దిగిరాకపోతే ఆందోళనను ఉధృతంచేస్తామని, ప్రజా ప్రతినిధుల ఇళ్లను ముట్టడిస్తామని రైతులు, కార్మికులు హెచ్చరిస్తున్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
సోమవారం 22-1-2018

22 నుంచి ఏయూలో యోగా తరగతులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఏయూ యోగా కేంద్రంలో ఈనెల 22 నుంచి ప్రత్యేక యోగా థెరపీ తరగతులు నిర్వహించనున్నట్లు కేంద్రం సంచాలకులు ఆచార్య టి.వి.ఆనందరావు ఒక ప్రకటలో తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6గంటల నుంచి 7గంటల వరకు, సాయంత్రం 6గంటల నుంచి 7గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9490536733 నెంబర్‌కు సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌కేఎస్‌వీ కుమార్

విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మె

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగుల గౌరవ అధ్యక్షుడు రాజేశ్వరరావు

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే ఈనెల 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని యునైటెడ్ విద్యుత్ ఉద్యోగుల గౌరవఅధ్యక్షుడు జీఎస్ రాజేశ్వరరావు తెలిపారు.ఆదివారం జగదాంబ సిఐటి యూ కార్యాలయంలో ఉద్యోగులంతా భవిష్యత్తు కార్య చరణపై సభను నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాటాడుతూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ గుత్తేదా రుల కొమ్ముకాస్తున్న ప్రభుత్వ విదానాలను వ్యతిరేకిం చారు. ప్రభుత్వాని కి,ఉద్యోగులకు మధ్య వున్న కాంటాక్టు వ్యవస్తను రద్దుచేయాల న్నారు.దశల వారిగా ఉద్యోగులందర్నీ క్రమబద్ధీకరించాలన్నారు.విద్యుత్ రంగంలో అవుట్ సోర్సి గ్ విధానాన్ని ప్రవేశపెట్టకుండా ఉద్యోగభద్రత కల్పించాలన్నారు.వేల మంది కార్మికులు కావాలా? కొద్దిమంది గుత్తేదారులు కావాలా? ప్రభుత్వమే తేల్చు కోవాల న్నారు.ఈకార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఆర్‌కె ఎస్‌వీ కుమార్, నగరఅధ్యక్షుడు జి సత్యారావు, కాంట్రాక్టు వర్కర్ల అధ్యక్షుడు అచ్చింనాయుడు,కంప్యూటర్ ఆపరేటర్ల జనరల్‌సెక్రటరీ ఎస్‌వీ అప్పారా వు,అధ్యక్షుడు టి పరశురాం అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధిపై 27న ఛలో డిల్లీ

- పోలవరం ప్రాజెక్ట్ సత్వరమే పూర్తి చేయాలి
- అన్ని పార్టీల సహాకారం అవసరం
- మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి రావాల్సిన డిమాండ్ల అమలుపై అన్ని పార్టీల ముఖ్యనాయకుల ప్రమేయంతో ఈనెల 27వ తేదిన డిల్లీ బయలుదేరుతున్నామని మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ తెలియజేశారు. ఆదివారం ఆశీలమెట్ట వినాయకగిరి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 27వ తేదిన ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో బయలు దేరి నిరహారదీక్షను 29వ తేదిన డిల్లీలో విరమిస్తామని చెప్పారు. మన ప్రాంతం వెనుకబాటుతనంపై ఉత్తరాంధ్రలో వున్న పార్లమెంట్ సభ్యులు, మంత్రులను కలవడం జరుగుతుందన్నారు. శ్రీకాకుళంలో ఎంపీ రామ్మోహన్‌రావు, అరుకు ఎంపీ, బీజేపీ ఎంపీ, అనకాపల్లి ఎంపీ తదితర ముఖ్య నాయకులందరితో పాటు పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులుతో ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి ప్రాధన్యత ఇస్తూ ప్యాకేజీ ఇవ్వాలని వారి ద్వారా కేంద్రంపై ఒత్తిడి తేవాలని ప్రయత్నిస్తున్నామన్నారు. కోరాపుట్, ఒరిస్సా, ఇతర ప్రాంతాలకు కేంద్రం ప్రభుత్వం వేలకోట్లు ఇచ్చి మన ప్రాంతానికి మాత్రం జిల్లాకు కేవలం 50 కోట్లు ఇవ్వడం దారుణమన్నారు. శతాబ్దాల ప్రజల కోరిక రైల్వేజోన్ విషయంలో కూడా చాలా అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. రైల్వేజోన్ 6 మాసాల ఇచ్చిన కమీటి నివేదిక కూడా ఇంతవరకు బయ టపెట్టకపోవడం దారుణమని అన్నారు. అలాగే 80 శాతం గిరిజనలు వున్న మన ప్రాంతానికి ఎన్నికల ముందు గిరి జన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటి వరకు దాని ఊసే లేదన్నారు. అత్యంత వెనుకబడి వున్న ఉత్తరాంధ్రలో చిన్నపిల్లల సైతం అనేక మంది అనారోగ్యంతో చనిపోతున్న నేపథ్యంలో విమ్స్‌లో ఆల్ ఇండియా ఇనిస్ట్యూట్ మెడికల్ సైన్స్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా, వ్యక్తిగతంగా, విద్యా, ఉద్యోగపరంగా అన్ని విదాల నష్టపోయిన నేపథ్యంలో ఉత్తరాంధ్రను పూర్తి అభివృద్ధి చేయాలన్నారు. గతంలో మాదిరిగా ఒకే ప్రాంతం కాకుండా వికేంద్రికరణ జరగాలన్నారు. జీవనాడీగా వున్న పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిర్మించేందుకు అవసరమైన నిధులు కేంద్రం ఏర్పాటు చేసి త్వరిగతిన పూర్తిచేయాలన్నారు. ఒరిస్సాలో వున్న మహానది, సర్పలెస్ వాటర్స్ ఎమైతే ఉన్నాయో వాటిని గోదావరికి జాతీయ ప్రాజెక్ట్‌లో భాగంగా అనుసంధానం చేయాలన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి అన్ని పార్టీల నాయకులు సహాకారం అవసరమ న్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఈ బడ్జెట్‌లో నైనా అమలు నరేంద్రమోడీ అమలు చేస్తారని కోరుతున్నామన్నారు. ప్రజల నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా నారాముఖ్యమంత్రి కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివిజే కుమార్, జెడ్‌పీటీసీ పి.సత్యవతి, కె. వేణుగోపాల్, అరిగా అప్పలరాజు, రేగిశ్రీను పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ

బాదంగీర్ సాయికి అక్కినేని కళాపురస్కారం



దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: బాదంగీర్ సాయి చేసిన సేవలు గుర్తించి అవార్డు కు ఎంపిక చేసిన అక్కినేని కళాసాగర్ వారికి రంగసాయి నాటక సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అక్కినేని నాగేశ్వర రావు వర్థంతి సందర్భంగా విశాఖ పౌరగ్రంథాలయంలో ఆదివారం సాయంత్రం అవార్డు అందుకోనున్నారన్నారు. బాదంగీర్ సాయి నాటకరంగానికి విశేష సేవలందిస్తూ భారతదేశంలో 8వేల నాటక పుస్తకాలతో గ్రంథాలయం నెలకొల్పిన వ్యక్తిగాను ఈ అవార్డుకు ఎంపికయ్యారన్నారు. అలాగే సురభి నాటకాలను చేసిన సేవకుగానూ ఈ పురస్కారానికి అర్హత సాధించారన్నారు.

ఉక్కు ఎన్నికల్లో సిఐటియూ గెలవాలి

గాజువాక ,న్యూస్ లీడర్: త్వరలో జరగనున్న స్టీల్ ప్లాంట్ గుర్తింపు ఎన్నికల్లో కార్మికులు ఐఖ్యంగా ఉండి సిఐటియూని గెలిపించాలని సిఐటియూ జాతీయ నాయకులు ఎస్ రామారావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శనివారం ఉక్కునగరం సిఐటియూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఫిబ్రవరిగిన జరగబోయే ఉక్కు గుర్తింపు ఎన్నికల్లో ఇంటక్ నాయకత్వానికి చమరగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఉన్నతమైన స్థానంలో ఉన్న ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు పరం చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకొందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేలేని స్తితిలో కాలం వెల్లబుచ్చిందని తెలిపారు. ఇలానే కొనసాగితే ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వెనకాడదని, రానున్న గుర్తింపు ఎన్నికల్లో సిఐటియూ గెలవాలని, కేంద్రానికి బుద్ధి చెప్పాల ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె సింహాచలం, వెంకటేశ్వరరావు, బి అప్పారావు, వెంకటేశ్వర్లు,రామస్వామి సత్యన్నారాయణ, పూర్ణచంద్రరావు, పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపునకు విశేష స్పందన



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: విశాఖ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం విశాఖ సెంట్రల్ పార్కు దరి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మేరకు సుమారు 300 మంది పేదలకు చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు పి.రాజాపాత్రుడు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవఅధ్యక్షుడు నరవరాంబాబు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చెస్‌పోటీలు



పోటీల్లో పాల్గొన్న చిన్నారు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: చదువుతో పాటు చిన్నతనం నుండి స్పోర్ట్స్‌పై పట్టు సాధించేలా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కెఎస్ఎన్ రాజు అన్నారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ ఆధ్వర్యంలో ఆదివారం రైల్వేఇనిస్ట్యూట్‌లో డిఆర్ఎమ్ కప్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ ఫర్ చిల్డ్రన్ పోటీలు జరిగాయి. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు అండర్ 9, 12, 15 కేటగిరిల్లో చెస్‌పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పిల్లలో సృజనాత్మకతను వెలికితీసేందుకు క్రీడలు దోహం పడాతాయన్నారు. సాయంత్రం 5 గంటల వరకు పోటీలు జరుగుతాయని, గెలుపొందిన విజేతలకు వాల్తేర్ డివిజన్ డీఆర్ఎం, ఎడీఆర్ఎంలు చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్‌వి. రమణ, టీవీ. మాళీశ్వరరావు, కె. త్రినాథ్, ఎన్.వి.ప్రసాద్, ఎస్. కొండలరావు, సిహెచ్. రమణ, ఎస్. మురళిమోహన్ పాల్గొన్నారు.

ఉద్యమించకముందే ఎస్టీలో చేర్చండి



దీక్షలో పాల్గొన్న మత్స్యకార నాయకులు

మత్స్యకార నాయకులు డిమాండ్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేయకముందే ఇచ్చిన హామీను నిలబెట్టుకుని ఎస్టీలో చేర్చాలని మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. వాడబలిజ నేతాజీ సంక్షేమ సంఘం తాటితూరి మత్స్యకారుల అధ్యక్షతన ఆదివారం 26వ రోజు రిలే నిరహార దీక్షలు జరిగాయి. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత , మహానీయుడు బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లు ఇప్పిటికి నోచుకోని అణగారిన వారిలో మత్స్యకారుల ఒకరని అన్నారు. దేశంలో 80శాతం మంది అణగారిన కులాలకు చెందిన వారు వుంటే కేవలం 20శాతం అగ్రకులాలు పాలన సాగిస్తూ ఇతర కులాలను అణగదొక్కుతున్నారన్నారు. తమకిచ్చిన హామిలను తక్షణమే అమలు చేసి ఎస్టీ జాబితాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. తమ ఉద్యమాన్ని ఉధృతం చేయకముందే తమకిచ్చిన హామీను నేరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోలాగురువులు, మాజీ కార్పొరేటర్, మత్స్యకార నాయకులు నీలకంఠం , పేర్ల విజయచంద్ర, కోరాడ రమణ, మేడ చిన్నారావు, మాజీ సర్పంచ్ కొమర రాము, ఎం. గురినాథ్, షిప్పియార్డ్ కాలనీ ఐఎన్‌టియూసీ అధ్యక్షుడు ఎం వెంకట్రావ్, ఎం.ప్రసాద్, రామకృష్ణ, ఎం. రమణ, కొమర అప్పలరాజు, జి. మధు గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

అంధుల స్ఫూర్తి ప్రదాత బ్రెయిలీ



కేక్ కట్ చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: అంధులకు స్ఫూర్తి ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. గిడిజాల స్ఫూర్తి ప్రదాత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలోని రెవిన్యూ గెస్ట్‌హౌస్‌లో లూయిస్ బ్రెయిలీ 209వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపితో అంధులకు చదువుకునే భాగ్యం కలిగిందన్నారు. ఆయన రూపొందించిన ఆరు చుక్కల బ్రెయిలీ లిపితో అంధులంతా చదువు కోగలుగుతు న్నారన్నా రు. ఆయన కనిపెట్టిన బ్రెయిలీ లిపి వల్లే అంధులంతా విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థానాల్లో స్థిరపడగలుగుతున్నారన్నారు. చూపులేని వారికంతా చదువుకునే అవకాశం కల్పించిన లూయిస్ బ్రెయిలీ అందరి మనసుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ప్రదాత వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారిక శంకర్, డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గౌరవ సలహాదారుడు కె.వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు అర్జునరావు, వికలాంగ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు చేయూత



ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
సాయి సాయింతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వృద్దులకు మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తెన్నెటినగర్ మాదవదారాలో ఫౌండర్ కె.సీ.హెచ్ రాజా రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యంగా పేదలకు అనాధలకు మహిళలకు దుప్పట్లు, పిల్లలకు విద్యాసామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిండి గుడ్డ నీడా లేనటువంటి వయోవృద్ధులకు ఆదరించడం నాకెంతో సంతృప్తికరం అన్నారు. నా చిన్ననాటి నుంచి పిండి కొరకు ఎన్ని యాత్రలు పడ్డానని అటువంటి అటువంటి బాధలు ఎవరూ పడకూడదని నా తపనతో ఈ సేతంగా చేస్తున్న తెలిపారు. మనకున్న దానిలో కొంత భాగము ఇతరులకు పెట్టడంలో సేవా ఎంతో సంతృప్తికరంగా ఉంటుంద న్నారు. గత ఐదేళ్ల నుండి పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో పేద బడుగు పాలన వర్గాలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయనున్నాని సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సుమారు 2000 వేల మందికి పైగా పైగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జి అంతర్జాతీయ మానవహక్కుల సంఘం కంచరాన కిరణ్ కుమార్, ఎస్.వీ రమణ, ప్రముఖ వాస్తు కన్సల్టెన్ట్ టంకాల రవికుమార్, పాల్గొన్నారు.

బూత్ కమిటీలు చురుకైన పాత్ర పోషించాలి : తిప్పల నాగిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నాగిరెడ్డి

గాజువాక,న్యూస్‌లీడర్ : రాష్ట్ర పార్టీ ఆదేశాలమేరకు వైసీపీ నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో బూత్ కమిటీల నాయకులు కొద్దిపాటి అశ్రద్ధ చేయడం వల్లే గ్రామాల్లో ప్రజలతో మమేకం కాలేకపోయామని గాజువాక వైసిపి సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి నాయకులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం గాజువాక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వార్డు అధ్యక్షుల సమావేశంలో ఆయన బూత్ కమిటీ నాయకులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసారు. రాష్ట్ర పార్టీ ఆదేశాలు ప్రతీ కార్యకర్త పాటించాలని తెలిపారు. గాజువాకలో ఉన్న 15వ వార్డుల్లో ఉన్న 317 బూత్‌ల కమిటీలు సక్రమంగా విధిని నిర్వర్తించాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు చేస్తున్న అన్యాయాన్ని నిలదీసే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పూర్ణానందశర్మ, పల్లా చినతల్లి, రాజాన రామారావు, విజయారెడ్డి, వివిధ వార్డులకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

సరైన ఉపాధితోనే రెల్లీల అభివృద్ధి



సదస్సులో ప్రసంగిస్తున్న ఆడమ్స్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రెల్లీలు ఇతర సామాజిక వర్గాలతో సమానంగా జీవించటానికి, అభివృద్ధి చెందటానికి ఉపాధి ఒక్కటే సరైన మార్గమని రాష్ట్ర రెల్లి విద్యా, వైద్య డెవలప్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దలాయి ఆడమ్స్ తెలిపారు. రాష్ట్ర రెల్లి విద్యా, వైద్య డెవలప్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్, రెల్లి జనవికాస కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో రామాటాకీస్ దరి అంబేద్కర్ భవన్‌లో ఆదివారం రెల్లి నిరుద్యోగ యువతీ, యువతులకు ఉపాధి శిక్షణపై ఉచిత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెల్లి సామాజిక వర్గాలలో యువతరం ఎక్కువగా పారిశుధ్య పనులు చేస్తూ, ప్రమాదకర పరిశ్రమల్లో దినసరి కూలీలుగా జీవనం సాగిస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ సహకారంతో పదవ తరగతి నుంచి డిగ్రీ చదువుకున్న 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయస్సు గల రెల్లి యువతీ, యువకులకు ఉచిత శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెల్లీల సమగ్ర అభివృద్ధికి తమ ట్రస్ట్ నిరంతరం పాటుపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి శిక్షణా సంస్థ మేనేజర్ సి.వి.ఎస్.దాస్, స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ మేనేజర్ జి.శశిభూషణరావు, మీసాల గురుమూర్తి, కూన బోడన్న, తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జరిగే 9 రోజుల కార్యక్రమంలో భాగంగా 16వ వార్డులో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి ప్రతాప్, బొట్టా వెంకట రమణ, డాక్టర్ రమణమూర్తి, ఒమ్మి అప్పారావు, అఖిల్, దువ్వి స్వామి, బుగత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు — న్యూస్‌లీడర్, విశాఖపట్నం

వరుణ్‌బజాజ్ కొత్త మోడల్ బైక్ ఆవిష్కరణ



నూతన బైక్ ప్రారంభిస్తున్న దృశ్యం

గాజువాక : న్యూస్ లీడర్ బజాజ్ ఆటో యువతరానికి కొత్త వరవడికను అందించేందుకు నూతనంగా డిస్కవర్110సిసి,125సిసి మోడల్ బైక్‌లను విడుదల చేసిందని వరుణ్ బజాజ్ సిఇఓ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గాజువాక షోరూంలో నూతన బైక్‌లను ప్రారంభించిన ఆయన ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం బైక్‌లను వినియోగదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరికొత్త రూపు, సదుపాయాలతో ఇప్పటికే మార్కెట్లో 10 రకాల బైక్‌లను వినియోగదారులకు అందించడం జరిగిందని తెలిపారు. డే రన్నింగ్ లైట్లు, ఎక్కువ పొడవైన సస్పెన్సర్ కలిగిన బైక్‌లుగా మార్కెట్లో మన్ననలు పొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అప్పారావు,ఎఎస్ఎం రఫీ,బిఎం సురేష్ పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం
సోమవారం 22-1-2018


ఎడిటోరియల్

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, మాఘమాసం, శుక్లపక్షం
తి.పంచమి సా.4:26 వరకు
పూర్వాభాద్ర ఉ. 6:55వరకు
వర్జ్యం సా.4:57 నుండి 6:37వరకు
దు.ము: మ. 12-19 నుండి 1-18 వరకు
పు.దు.ము: మ. 2-31 నుండి 3-33 వరకు
రా.కా: ఉ. 7-52 నుండి 9-24 వరకు

అనర్హత వివాదం

ఢిల్లీ శాసన సభ్యుల సంఖ్య 70 అయినందున, రాజ్యాంగం ప్రకారం అక్కడ ముఖ్యమంత్రితో సహా ఏడుగురు మంత్రులు మాత్రమే ఉండాలి. ఈ సమస్యను అధిగమించడానికి, పాలనా సౌలభ్యం కోసం కొందరిని పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమించుకునే విచక్షణ ముఖ్యమంత్రికి ఉండకూడదా? ఈ మాత్రం దానికి కొంపలు మునిగినట్లు– న్యాయస్థానాలలో వివిధపక్ష వేసి పరిపాలనకు ఆటంకం కలిగించడం అవసరమా? రాజకీయాలలో విలువలను కాపాడవలసిందే. చట్టబద్ధ పాలన సాగించవలసిందే. ఢిల్లీ శాసన సభలోని ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఇరవై మంది ఎమ్మెల్యేలు లాభదాయక పదవుల్లో ఉన్నందున, వారిని అనర్హులుగా ప్రకటించాలని ఎన్నికల కమిషన్ రాష్ట్రపతికి సూచించడంతో ఈ అంశం మళ్ళా చర్చనీయాంశం అయింది. ఈ ఎమ్మెల్యేలు ఎన్నికల కమిషన్ సూచనను వ్యతిరేకిస్తూ న్యాయ స్థానాన్ని ఆశ్రయించవచ్చు. అనర్హత వేటుపడితే ఆ ఇరవై స్థానాలకు ఉపఎన్నికలు జరుగుతాయి. ఆమ్ ఆద్మీ పార్టీకి అసెంబ్లీలో భారీ మెజారిటీ ఉన్నందు వల్ల వీరు అనర్హులైనప్పటికీ ప్రభుత్వానికి ముప్పేమీ లేదు. కానీ ఇరవై స్థానాలకు ఒకేసారి ఉప ఎన్నికలు జరిగితే మాత్రం సంచలనమే. వచ్చే ఏడాది పార్లమెంటు ఎన్నికలు ఉన్నందున, ఈ ఉప ఎన్నికలు ఆసక్తికరంగా మారుతాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పార్లమెంటరీ కార్యదర్శులను నియమించడంపై కొంతకాలంగా వివాదం సాగుతున్నది. వీరికి జీత భత్యాలు, వసతులు కల్పించడం లేదని ఢిల్లీ ప్రభుత్వం స్పష్టం చేసింది. పార్లమెంటరీ కార్యదర్శి పదవి లాభదాయక పదవి పరిధిలోకి రాకుండా, ఢిల్లీ అసెంబ్లీ మొదట్లోనే తీర్మానం కూడా చేసింది. కానీ ఈ తీర్మానాన్ని రాష్ట్రపతి ఆమోదించలేదు. లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం లేదనే కారణంగా వీరి నియామకాన్ని హైకోర్టు కొట్టివేసింది. దీంతో వీరు ఆ పదవులను కోల్పోయారు. ఇప్పటికే లాభదాయక పదవుల నిర్వర్తించిన నేపథ్యంలో వీరిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఒకరు రాష్ట్రపతికి పిటిషన్ పెట్టుకున్నారు. దీని పర్యవసానంగా వీరిపై కత్తి వేలాడుతున్నది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చట్టసభ ప్రభుత్వాన్ని నియంత్రిస్తుంది. ఈ నేపథ్యంలో చట్టసభ సభ్యులు ప్రభుత్వ ప్రలోభాలకు లొంగకుండా స్వతంత్రంగా వ్యవహరించాలనే ఉద్దేశంతో, వీరు లాభదాయక పదవులు నిర్వహించకూడదని రాజ్యాంగం నిర్దేశిస్తున్నది. అయితే ఏది లాభదాయక పదవి అనే సందిగ్ధత నెలకొన్నది. వివిధ సందర్భాలలో న్యాయస్థానాల తీర్పుల ప్రాతిపదికగా కొంత స్పష్టత ఏర్పడ్డది. అయినప్పటికీ ఈ విషయంలో సందర్భానుసారం ఏ విజ్ఞతతో వ్యవహరించాల్సిందే తప్ప స్పష్టంగా రేఖ గీయడం సాధ్యం కాదు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు విధాన నిర్ణయాలలో సోనియాగాంధీ క్రియాశీల పాత్ర తెలిసిందే. సోనియా ఎంపీగా ఉంటూనే, జాతీయ సలహా మండలి అధ్యక్షురాలిగా వ్యవహరించారు. దీనిపై ఆమె లాభదాయక పదవిలో ఉన్నారనే వివాదం తలెత్తిం ది. ఈవివాదం నుంచి బయటపడటానికి సోనియా ఎంపి సీటుకు, జాతీయ సలహా మండలి అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆ వెంటనే జరిగిన ఉప ఎన్నికలో మళ్ళా లోక్‌సభకు ఎన్నికయ్యారు. జాతీయ సలహా మండలితో పాటు, మరో 55 రకాల పదవులను లాభదాయకత నుంచి మినహాయించే బిల్లును పార్లమెంటు ఆమోదించింది. కానీ నాటి రాష్ట్రపతిగా ఉన్న అబ్దుల్ కలాం ఈ బిల్లును తిప్పిపంపారు. లాభదాయక పదవి నిర్వచనం అస్పష్టంగా ఉన్నదని, దీన్ని అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఏకరీతిలో వర్తింపజేయాలని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. కానీ ఏ సవరణలు చేయకుండానే బిల్లును రెండవసారి పంపడంతో కలాం ఆమోదించారు. ఈచట్టం ద్వారా మినహాయింపు లభించిన తరువాత సోనియా మళ్ళా జాతీయ సలహా మండలి అధ్యక్ష పదవి చేపట్టారు. పార్లమెంటరీ కార్యదర్శుల విషయమై వివాదం సాగుతున్న ప్పటికీ, ఈ నియామకాలు కొత్తవేమీ కాదు. బ్రిటిష్ సహా పలు దేశాలలో పూర్వకాలం నుంచి ఉన్నాయి. ఈ పార్లమెంటరీ కార్యదర్శుల నియామకంపై పంజాబ్– హర్యానా హైకోర్టులో వ్యాజ్యం నడుస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో నియామకాలకు హైకోర్టు స్టే ఇచ్చింది. గోవా, హిమాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ఈ తరహా నియామకాలను ఆయా న్యాయస్థానాలు కొట్టివేశాయి. పార్లమెంటరీ కార్యదర్శి పదవులు ఇవ్వడం నేరమేమీ కాదు. కాకపోతే చట్టపరంగా కొందరికి వెసులుబాటు ఉంటే మరికొందరికి లేదు. రాజ్యసభ సభ్యురాలైన జయా బచ్చన్‌ను యూపీలో చలన చిత్రాభివృద్ధి సంస్థ అధ్యక్ష పదవిని కట్టబెట్టడాన్ని లాభదాయక పదవిగా తప్పుపట్టవచ్చు. కానీ ఢిల్లీ శాసన సభ్యుల సంఖ్య 70 అయినందున, రాజ్యాంగం ప్రకారం అక్కడ ముఖ్యమంత్రితో సహా ఏడుగురు మంత్రులు మాత్రమే ఉండాలి. ఈ సమస్యను అధిగమించడా నికి, పాలనా సౌలభ్యం కోసం కొందరిని పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమించుకునే విచక్షణ ముఖ్యమంత్రికి ఉండకూడదా? ఈ మాత్రం దానికి కొంపలు మునిగినట్లు– న్యాయస్థానాలలో వివిధపక్ష వేసి పరిపాలన కు ఆటంకం కలిగించడం అవసరమా? రాజకీయాలలో విలువలను కాపాడవలసిందే. చట్టబద్ధ పాలన సాగించవలసిందే. కానీ రాజకీయ వాదులు, పరిపాలకులు అనగానే అందరిని ఒకే గాటన కట్టి స్వార్థపరులుగా చిత్రీకరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. రాజ్యాంగ కోవిదులు, రాజకీయ నాయకులు, న్యాయవేత్తలు అందరూ ఆలోచించవలసిన విషయమిది.

పఠనాశక్తి



హృదయ సంస్కారానికి ఆలంబనం పుస్తకం. జీవన వికాసానికి సోపానం, కొత్త ఆలోచనలకు, వినూత్న భావాలకు ప్రేరణ పఠనం. మనకు తెలియని ప్రపంచాన్ని పరిచయం చేసే విజ్ఞానపు కిటికీ పుస్తకం. శతాబ్దాల చరిత్రను కళ్ళముందు ఆవిష్కరింపజేసే మాధ్యమం పుస్తకరాజం. శతాబ్దాల చరిత్ర గల లోకాన్ని పరికించే దృష్టి వైశాల్యం పఠనం ద్వారానే సాధ్యం. మనుషుల్లో మంచిని పెంచి, చెడును తొలగించేందుకు ఉపకరణం అధ్యయనం. ఇది జీవనశైలిలో అంతర్భాగం కావడం మానవీయ భావనల బలోపేతానికి ఉపయోగకరం.

> పుస్తకపఠనం పెరగడం సమాజ హితానికి శ్రేయస్కరం. సమాజంలో నేరాలు తగ్గుతాయి. సాటి మనుషుల పట్ల దయతో, బాధ్యతతో వ్యవహరించే సద్గుణాలు మానవ సంస్కారంలో భాగమవు తాయి. మహిళల పట్ల గౌరవభావం నెలకొంటుంది. కృతకమైన విలువలకు దూరంగా ఉంటారు. డబ్బు సంపాదన ఒక్కటే ధ్యేయంగా బతికే అవలక్షణం అబ్బ దు. కుటుంబంలో, సమాజంలో ఎలా మెలగాలో తెలు స్తుంది. అందుకోసమే మన ఇంట్లో పుస్తకాలు ఉండాలి. పెద్దలు చదవాలి, పిల్లలతో చదివించాలి. కౌమారం దాటి యవ్వనంలోకి అడుగుపెట్టినవారి మానసిక ప్రపంచాన్ని పుస్తకాలు వెలిగిస్తాయి.

ఇరవయ్యో శతాబ్ది అర్ధభాగం నుంచి అక్షరాస్యత పెరుగుతూ వచ్చింది. క్రమంగా చదివే అలవాట్లు విస్తరించాయి. సాటి భాషలలో రాసేవాళ్ళ సంఖ్య పెరగడమే కాదు, దేశ విదేశీ భాషలకు సంబంధించిన పుస్తకాల అనువాదాలు ఇనుమడించాయి. ఎన్నో క్లాసిక్స్ తెలుగులోకి అనువాదమయ్యాయి. బెంగాలీ రచయిత శరత్‌ని మనవాడు అనుకునేంతగా ప్రేమించాం. శరత్ సాహిత్యమంతా తెలుగులోకి తెచ్చుకున్నాం. సోవియట్ సాహిత్యం తెలుగునేల మీద దశదిశలా వ్యాపించింది. ఒక ఉద్యమంగా అనువాదమైన రష్యన్ సాహిత్య ప్రభావం తెలుగునేలపై అజరామరమైంది.

'అమ్మ' నవల ఎందరినో కమ్యూనిస్టుల్ని చేసింది. పీడనకు వ్యతిరేకంగా పోరాడే లక్షణాన్ని పాఠకుల్లో ప్రోది చేసింది. జనం కోసం పోరాడే వారి పక్షం నిలబడాల్సిన ఆలోచనను ఊపిరి పోసింది. మనుషుల్లో శాస్త్రీయ ఆలోచన మొగ్గలు తొడిగి వికసించింది. మూఢనమ్మకాల్ని ప్రశ్నించే చైతన్యం పాదుకుంది. రష్యన్ భాషలోంచి సాహిత్యమే కాదు, విజ్ఞానశాస్త్రాలు, పిల్లల పుస్తకాలను, జీవితచరిత్రలను, ఆర్థిక, సామాజిక శాస్త్ర గ్రంథాలని అనువాదం చేసుకున్నాం. ఈ విస్తృతి విభిన్న వర్గాల వారిలో చదివే అలవాట్లను పెంచింది. చదవడం నిత్యజీవిత వ్యాపకంలో విడదీయరాని భాగం చేసింది.

ఒకవైపున డిటెక్టివ్ నవలలు, కాల్పనిక నవలలు, రచనలు వచ్చినప్పటికీ సమాజంమీద, పాఠకలోకం మీద జనం కోసం నిలబడిన వారి సాహిత్యమే ప్రభా వం చూపింది. మంచిచెడుల మధ్యన విభజనరేఖలు అర్థమయ్యే కొద్దీ ఉత్తమ సాహిత్యానికి ఆదరణ లభి స్తుంది. ఉదయపోని కబుర్లతో కూడిన సాహిత్యం కనుమరుగు అవుతుంది. అందుకే తెలుగులో జనా కర్షక నవలలకు కాలం చెల్లింది. జనంకోసం నిలబడిన వారి రచనలకే ప్రాధాన్యం హెచ్చింది. సరిగా ఆలోచించ చదవ నేర్పే సాహిత్యం ఆదరణకు నోచుకుంటోంది. ఇటీవలి కాలాన జలంధర రచించిన 'పున్నాగపూలు' నవల మూడు ముద్రణలు పొందడమే ఇందుకు దాఖలా.


టీవీ, మొబైల్, ఇంటర్నెట్ కారణంగా పుస్తకపఠనం తగ్గుతుందన్నది మాట పాక్షిక సత్యం. నిజానికి వీటిని సాధనాలుగా చేసుకొని అధ్యయనం విస్తరించటం గమనార్హం. ఈ గ్రహింపు ఉన్నందునే పుస్తకం సరికొత్త రూపాల్ని సంతరించుకుంది. పుస్తకం అచ్చు రూపంలోనే గాక ఈబుక్, ఆడియోబుక్, వీడియో బుక్ రూపంలో ఒకేసారి విడుదల కావడం సంపన్నదేశాల్లో సాధారణమయింది. ఇక్కడా ఈ దశని అందిపుచ్చు కోగలిగితే అధ్యయన అభిరుచి విస్తృతమవుతుంది.

ఎందుకంటే పుస్తకపఠనం పెరగడం సమాజ హితానికి శ్రేయస్కరం. సమాజంలో నేరాలు తగ్గుతాయి. సాటి మనుషుల పట్ల దయతో, బాధ్యతతో వ్యవహరించే సద్గుణాలు మానవ సంస్కారంలో భాగమవుతాయి. మహిళల పట్ల గౌరవభావం నెలకొంటుంది. కృతకమైన విలువలకు దూరంగా ఉంటారు. డబ్బు సంపాదన ఒక్కటే ధ్యేయంగా బతికే అవలక్షణం అబ్బదు. కుటుంబంలో, సమాజంలో ఎలా మెలగాలో తెలుస్తుంది. అందుకోసమే మన ఇంట్లో పుస్తకాలు ఉండాలి. పెద్దలు చదవాలి, పిల్లలతో చదివించాలి. కౌమారం దాటి యవ్వనంలోకి అడుగుపెట్టినవారి మానసిక ప్రపంచాన్ని పుస్తకాలు వెలిగిస్తాయి. వారికి నూతన ద్వారాలు తెరుస్తాయి. యవ్వనప్రాయంలో సరైనరీతిలో ఆలోచించడం నేర్పిస్తాయి పుస్తకాలు. శాస్త్రీయ దృష్టిని అలవరుస్తాయి. అందుకే పుస్తకాలు మన ఇంట్లో ఉండాలి. పుస్తకాలు లేని ఇల్లు దయ్యాల కొంప వంటిదని ప్రఖ్యాత తత్వవేత్త సిసిరో అంటారు. మన ఇల్లు మానవ నిలయంగా ఉండాలంటే పుస్తకాలుండటం తప్పనిసరి.

ఇవాళ ఈ నేలమీద ఈమాత్రం సౌకర్యవంతంగా జీవిస్తున్నామంటే అందుకు మన వెనకటి తరాలవారు చేసిన అసమాన త్యాగాలే కారణం. ఈ సంగతి పిల్లలకు బోధపడాలంటే అధ్యయనమే మార్గం. దిన్నప్పట్నించి వారి చెంతన పుస్తకాలుండాలి. కథలు, జీవితచరిత్రలు, ఆత్మకథలు, చరిత్ర...

ఈ రీతిన వారి బుద్ధివికా సానికి తోడ్పడే పుస్తకాలు అందించడం పెద్దల బాధ్యత. అందుకే మన ఇండ్లు పుస్తకాలతో అలంకృతం కావాలి. పర్సనల్ లైబ్రరీ ఏర్పాటు చేసుకునే అలవాటు చేయాలి. అంతిమంగా ఇది మనుషులకు బాధ్యతగా ఉండడం అలవరుస్తుంది. మూఢత్వానికి అతీతంగా జీవించే చైతన్యాన్ని ప్రోది చేస్తుంది. ఈ చైతన్యం సమాజ గమనంలోని సవాళ్లను, సంక్షిష్టతల్ని ఎదుర్కొంటూ ముందుకు వెళ్ళే ఆత్మస్థైర్యాన్ని అందిస్తుంది. అందుకే అధ్యయనం మన జీవనసరళిలో భాగం కావటం మనకీ, సమాజానికీ అవసరం.

బుద్ధుడు సందేశాలు



అహంకార నిర్మూలనమే నిర్వాణం

అదిలో అస్తిత్వం మాత్రమే ఉంది జ్ఞానం లేదు. ఈ అజ్ఞాన సముద్రంలో కదలికలు సంఘటనాత్మకమైనవి నిర్మాణాత్మకమైనవి కాగా, వాటి నుంచి ఎరుక, అనుభూతులు ఉత్పన్నమై ఉన్నాయి. ఈ అనుభూతులు నుంచి విడివిడిగా ప్రతికే ప్రాణులు ఆర్విర్భవించాయి. ప్రాణులు పంచేంద్రియాలను, మనస్సును వికసింపజేస్తున్నాయి. పంచేంద్రియాలు ఏర్పడినాక వాటికి విషయాలతో సంసర్గం కలుగుతుంది. తద్వారా అనుభూతులు కలుగుతాయి అనుభూతులు వ్యక్తిగత అస్తిత్వాన్ని పెంచి పోషిస్తాయి. దాని వలన అనురాగ మమకారాలు వృద్ధి చెందుతాయి. అనురాగం పెరిగి అహంకారం కొనసాగడానికి అస్కారం కలిగిస్తుంది.అహంకారం కొన సాగడానికి అస్కారం కలిగిస్తుంది. అహంకారం పునర్జన్మ ల ద్వారా కొనసాగుతుంది. మళ్లీ మళ్లీ పుట్టడమే బాధలకు మూసలితనం, రోగం, మరణం రావడానికి కారణం వాటి వలనే అంతులేని విచారం నిస్పృహ మొదలైనవి అన్ని రకాల దుఃఖానికి మూల కారణం ఉంది జీవం పెరుగుదల జరిగే అజ్ఞానంలో అది దాగి ఉంది. అజ్ఞానాన్ని తొలగిస్తే తప్పుడు కోరికలు నశిస్తాయి అప్పుడు కోరికలు నశిస్తే వాటి వలన కలిగి తప్పుడు కోరికలు నశిస్తాయి. తప్పుడు కోరికలు నశిస్తే వాటి వలన కలిగిన తప్పుడు దృష్టి పోతుంది. దృష్టి మారితే దోషాలు అంతం అవుతాయి దోషాలు అంతమవుతాయి. దోషాలు అంతమైతే ఇంద్రియాలు, మనస్సు కలిగించే భ్రమలు అదృశ్యమవుతాయి. భ్రమలు మాయలు అదృశ్యమైతే విషయ సంస్పర్శ వలన తప్పుడు భావాలు ఉదయించవు. తప్పుడు భావాలు అంతరిస్తే తృష్ణ కలుగదు. తృష్ణలేకపోతే వ్యామోహాలు, వినాశకరమైన అనుబంధాలు నిన్ను బాధించవు. వ్యామోహం నశిస్తే స్వార్థం, అహంకారం ఉండవు. స్వార్థపూరిత అహంకారం నిర్మూలమైతే పుట్టుక, ముసలితనం, రోగం, మరణం– వీటిని అధిగమించ గలవు. అన్ని బాధలు నుంచి ముక్తి పొందగలవు. అహంకార నిర్మూలనమే నిర్వాణం.

దిన ఫలాలు

సోమవారం -22-1-2018

మేషం: భావోద్వేగాలను అదుపులో ఉంచుకోకపోతే సమస్యలు తప్పవు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు లాభదాయకంగా ఉంటాయి. స్త్రీములు కొనుగోలుదార్లను ఆకట్టుకుంటాయి.

వృషభం: ఆర్థిక సాయం కోసం అర్థించేవారి విషయంలో అప్రమత్తంగా ఉండాలి. పెద్దల అభిప్రాయాలను గౌరవించడానికి ప్రయత్నిస్తారు. మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

మిథునం: ఆధరణాలపై పెట్టుబడుల వల్ల లబ్ది పొందుతారు. స్నేహితులు తప్పుదారి పట్టించే ఆస్కారం ఉంది. ప్రయాణాల వల్ల ప్రయోజనం ఉంటుంది. మహిళలకు గుర్తింపు లభిస్తుంది.

కర్కాటకం: స్పెక్యులేషన్ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. స్నేహితులు, కుటుంబంతో సంతోషంగా గడుపుతారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి.

సింహం: ఆర్థిక సమస్యలు విమర్శలకు దారితీస్తాయి. వైవాహిక జీవితంలో ఇబ్బందులు ఎదురవుతాయి. వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. పునరాలోచన అవసరం.

కన్య: ఖర్చులు పెరిగినా ఆదాయం బాగుంటుంది. జీవిత భాగస్వామితో సంతోషంగా గడుపుతారు. ప్రయాణాల సమయంలో విలువైన వస్తువుల పట్ల ఏకాగ్రత అవసరం.

తుల: ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఖర్చులు పెరిగే ఆస్కారం ఉంది. కొత్తవారితో పరిచయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. సహనానికి పరీక్షా సమయం.

వృశ్చికం: ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. స్నేహితులతో విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది. ఆత్మీయుల్ని కలిసే అవ కాశాలు అందుకుంటారు. సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

ధనుస్సు: అసౌకర్యాన్ని కలిగించే ఆర్థిక సమస్యలకు తల్లిదండ్రుల సాయంతో ముగింపు పలుకుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు.

మకరం: ఆస్తి వ్యవహారాలు వాస్తవరూపం దాల్చి, అద్భుతమైన లాభాలను తెచ్చిపెడతాయి. దూరపు బంధువులను కలుసుకుంటారు. ప్రముఖులను కలుసుకుంటారు.

కుంభం: వృత్తిలో నైపుణ్యానికి పరీక్షా సమయం. పెట్టుబడులు, భవిష్యత్తు విషయాల పట్ల గోప్యత పాటించాలి. సన్నిహితుల ధోరణి ఆందోళన కలిగిస్తుంది.

మీనం: స్పెక్యులేషన్ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. దురలవాట్లను వదిలించుకోడానికి ప్రయత్నిస్తారు. ఊహించని ప్రయాణాల వల్ల అసహనానికి గురవుతారు.

ఆరోగ్యం



కొబ్బరిపాలతో లాభాలు

కొబ్బరినీళ్లను తాగితే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఇవి దాహాన్ని తీరుస్తాయి. శరీరానికి శక్తిని అందిస్తాయి. యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. విరేచనాలను తగ్గిస్తాయి. ఇంకా కొబ్బరి నీళ్ల వల్ల మనకు ఎన్నో లాభాలు కలుగుతాయి. అయితే ఇవే కాదు.. కొబ్బరి నుంచి తయారు చేసే కొబ్బరి పాల వల్ల కూడా మనకు అనేక లాభాలు కలుగుతాయి. పలు అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. శరీరానికి కావల్సిన కీలక పోషకాలు అందుతాయి. తరచూ కొబ్బరి పాలను ఆహారంలో భాగం చేసుకుంటే దాంతో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

1. జలుబును తగ్గించే వారు కాఫీ, టీ వంటి వాటిలో ఆ పాలకు ప్రత్యామ్నాయంగా కొబ్బరి పాలను వాడవచ్చు. తాజా కొబ్బరి పాలు అవు పాలకు సమానమైన పోషకాలను కలిగి ఉంటాయి.

2. నోటి పూతలను తగ్గించే గుణం కొబ్బరి పాలకు ఉంది. గుండె ఆరోగ్యానికి మంచి చేస్తాయి. అవు పాలతో పోలిస్తే కొబ్బరి పాలు సులభంగా జీర్ణమవుతాయి. జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తాయి.

3. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికమోతాదులో ఉంటాయి. ఐబీఎస్, క్రాన్స్ డిసీజ్ వంటి వ్యాధుల నుంచి మనల్ని రక్షించడంలో కొబ్బరి పాలు ఎంతగానో ఉపయోగపడతాయి.

4. పాస్ఫరస్, కాల్షియం వంటి పోషకాలు ఎక్కువగా ఉండడంతో ఎముకలకు దృఢత్వం లభిస్తుంది. దంతాలు, ఎముకలు బలంగా మారుతాయి. కీళ్ల నొప్పులకు కొబ్బరి పాలు మందులా పనిచేస్తాయి. శరీరంలో ఏర్పడే ఒత్తిడి కూడా తగ్గుతుంది. రోజుకో కప్పు కొబ్బరి పాలను తీసుకుంటే రక్తహీనత తొలగిపోతుంది.

చరిత్రలో ఈరోజు 22




1666 : ప్రపంచ వింతలలో ఒకటైన తాజ్‌మహల్ నిర్మాత షాజహాన్ మరణం (జ.1592).
1882: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు అయ్యదేవర కాళేశ్వరరావు జననం (మ.1962).
1885: ఆంధ్ర పితామహ గా పేరుగాంచిన మాడపాటి హనుమంతరావు జననం (మ.1970).
1900 అమెరికా సంయుక్త రాష్ట్రాలకు చెందిన ఒక శాస్త్రవేత్త మరియు సంగీత కారుడు డేవిడ్ ఎడ్వర్డ్ హ్యూస్ మరణం (జ.1831).
1901: అర్జెమూడేళ్లపాటు యునైటెడ్ కింగ్‌డమ్ ను ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలించిన విక్టోరియా మహారాణి మరణం (జ.1819).
1909: ఐక్యరాజ్య సమితి మూడవ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన యూ థాంట్ జననం (మ.1974).
1940 : తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి మరణం (జ.1863).
1972: స్వామి రామానంద తీర్థ మరణం (జ.1903).
2014 : తెలుగు సినిమా నటుడు అక్కినేని నాగేశ్వరరావు మరణం (జ.1923).

మాడపాటి హనుమంతరావు (జనవరి 22, 1885 – నవంబరు 11, 1970) ప్రముఖ రాజకీయ నాయకుడు మరియు రచయిత. హనుమంతరావు 20వ శతాబ్ది తొలిదశకంలో హైదరాబాదు రాజ్యంలోని తెలుగు ప్రాంతాల్లో (నేటి తెలంగాణ) ఆంధ్రోద్యమం వ్యాప్తిచేసేందుకు కృషిచేశారు. ఆయన చేసిన కృషికి గాను ఆంధ్ర పితామహుడు అన్న పేరును పొందారు. న్యాయవాద వృత్తిని చేపట్టిన మాడపాటి విజయవంతమైన లాయరుగా పేరుపొందారు. తీరిక సమయాలన్నీటా ఆంధ్రోద్యమానికి, తెలంగాణలో గ్రంథాలయాల అభివృద్ధికి కేటాయించేవారు. ఆంధ్రజన సంఘం, ఆంధ్రమహాసభ వంటి ప్రజాసంఘాల స్థాపన లోనూ, వాటి నిర్వహణలోనూ కీలకపాత్ర పోషించారు. తర్వాతి తరం ప్రజానాయకులు వీరిని మితవాదిగా గుర్తించారు. అయితే నైజాం ప్రాంతంలో తర్వాతి తరం రాజకీయ నాయకత్వం ఏర్పడడానికి పునాదిగా వీరు చేసిన కృషి సార్థకమైనది. ఆయన ప్రజాహితంగాలో, సాంస్కృతిక చైతన్యం కలిగించడంలో ఎంతో కృషిచేసి నినా చాలా కాలం పరకూ క్రియాశీలకమైన రాజకీయా ల్లోకి అడుగుపెట్టలేదు. 1952లో శాసనసభకు పోటీచేసి ఓడిపోయారు. హైదరాబాద్ నగరానికి తొలి మేయరు పదవి అధిష్ఠించారు. ఆయన తెలంగాణ రాజకీయ రంగంలో వహించిన బాధ్యతలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ మహాసభ విరుదుతో వ్యవహరిస్తూంటారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆయనను గౌరవ డాక్టరేట్, భారత ప్రభుత్వం 'పద్మ భూషణ్' బిరుదుతో గౌరవించాయి.

తిరుమల చరితామృతం

వరుణయాగంతో..రాత్రికి రాత్రే డామ్ నిండడం..ఆయన మహిమకు నిదర్శనం

ఈ విషయాలపై ఏం చేయాలన్నా సంస్థాగత సదుపాయాలు లేవన్నది అందరి అభిప్రాయం. వేదాలు, శాస్త్రాలు, సంబంధిత గ్రంథాలు, ఉపనిషత్తులు, పురాణాలు, రసాయనిక, భౌతిక, వైద్య, వృక్ష, మూలికా సంబంధ శాస్త్ర గ్రంథాలు ఇత్యాదులన్నీ ఒక్కచోట లభ్యమయ్యేటట్లు ఒక శాస్త్ర గ్రంథాలయం అవసరం. దీనికితోడు పలురకాల ధనకు అవసరమయ్యే ఆధునిక గ్రంథాలు, పరికరాలు, ఏర్పాటు చేసి, పరిశోధన చేయడంతుకున్న విషయాలు నిర్ణయించడానికి శాస్త్ర పండితులు, ఆధునిక శాస్త్రజ్ఞులతో నిపుణుల సంఘాలు ఏర్పాటు చేసి, సమాజానికి ఉపయోగ పడదే 10 విషయాలపై ప్రత్యేకంగా పరిశోధన ప్రాజెక్టులు అమలు చేయాలని తీర్మానించాం. పాలక మండలి ఆమోదం కూడా తీసుకుని తిరుపతి పద్మావతి అతిథి గృహం వెనుక 10 ఎకరాల స్థలం కేటాయించి, ఈ పరిశోధన గ్రంథాలయం, ప్రయోగశాల నిర్మాణానికి పునాది కూడా వేయించాం. ఆ శంకుస్థాపనకు స్వామి రంగనాథానంద, శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్యులు కూడా వచ్చారు. వారి ఆధ్వర్యంలోనే ఈ ప్రయోగశాల ఆశయాలు, ఆవకాశాలు, అవసరాల విషయంలో ఒక ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేయడం జరిగింది. ఇప్పటి వేద విశ్వ విద్యాల యం ఉపకులపతి శ్రీ సుదర్శన శర్మ ఈ విభాగంలో చేరిన మొదటి ఉద్యోగి. ఇలా ఏదో చేయాలన్న ప్రయత్నంలో ఉండగా నాకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి బదిలీ అవడం... ఈ పథకం మరుగున పడిపోవడం జరిగింది. కానీ నేటిష్టే భవన నిర్మాణం చేపట్టడం వలన భవనం మాత్రం పూర్తయింది. అదే నేను దేవస్థానం వదిలిన ఏడు సంవత్సరాల తర్వాత. తర్వాత వచ్చిన వారికి, చాలా కాలం గడిచినందున, ఈ భవనం ఎందుకు ప్రారంభించామో, ఏ ఆశయ సాధనకు మొదలుపెట్టామో తెలిసినట్లు లేదు. నాకు తెలిసినంత వరకు దాదాపు నిర్మాణాలు పూర్తి అయ్యాక పదేళ్ళ ఆ భవనాలు ఖాళీగా వుంచేశారు. నేను ఒకటి రెండుసార్లు కార్యనిర్వాహణాధికార్లకు చెప్పినా, ఎందుకో పని జరగలేదు. ఉద్యోగంలో చేరిన రెండు సంవత్సరాలకు సుదర్శన శర్మ గారికి సంస్కృత విద్యాపీఠంలో అధ్యాపకుడి ఉద్యోగం రావడంతో ఆయనా వెళ్లిపోయారు. ఈ ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయడంలో పూర్తిగా సహకరించిన రఘునాథా చార్య, తర్వాత విద్యాపీఠానికి కులపతి కావడంతో తర్వాత తిరుమల దేవస్థానాలలో కొలువుకు చేరినా, ఈ కార్యక్రమం ముందుకు తీసుకెళ్లే అవకాశం కలగలేదు. అప్పటి పీఠాధిపతి రావుల సూర్యనారాయణ మూర్తి కూడా పదవీవిరమణ చేసి, రాజమండ్రి వెళ్లిపోయారు. దేవస్థానాల తరపున స్వామి రంగనాథానంద గారిని కాని, ఎక్కిరాల కృష్ణమాచార్యులు గారిని ఎవ్వరూ సంప్రదించ లేదు. అలా ఆ కార్యక్రమంతో సంబంధం వున్న వారందరూ దేవస్థానానికి దూరమవడం తో, ఈ పథకానికి కార్యరూపం రాలేదు. తర్వాత ఆ భవనాల్లో 'శ్వేత'– తిరుమల దేవస్థానాల ఉద్యోగుల శిక్షణ కేంద్రం దాన సాహిత్య ప్రాజెక్టు, భాగవతం ప్రాజెక్టుల నిర్వహణకు వినియోగించడం మొదలుపెట్టారు. ఇప్పటి దాకా అలానే జరుగుతోంది. నేను దేవస్థానాల కార్య నిర్వహణాధికారిగా వెళ్లిన కొత్తలో, వేదాల విషయంలో, యజ్ఞయాగాదులు, వాటి ఫలితాల విషయంలో నాకు అంత అవగాహన కాని, కార్య నిర్వహణాధికారికి వుండవలసిన నమ్మకంగాని ఉండేవికావు. కాని, శ్రీ ఉప్పులూరి గణపతి శాస్త్రిగారితో ఈ విషయాలు చర్చించే అవకాశం కల్గడం... కొండమీద తీవ్ర నీటి ఎద్దడి వచ్చి, దిక్కుతోచని పరిస్థితులలో శ్రీ గణపతి శాస్త్రిగారి దగ్గరకు వెళ్లి ఆయన సలహా ఇచ్చి, నా చేత తిరుమలలో వరుణయాగం చేయించడం, ఫలితంగా మేఘాలు లేకుండా కుంభవృష్టి పడి గోగర్భం డామ్ రాత్రికి రాత్రి నిండడం... నాకు ఈ ప్రక్రియలపై విశ్వాసాన్ని పెంచా యి. ఈ విషయాలు విపులంగా నా పుస్తకం 'సాహం కర్తా హరికర్తా' (సర్వసంభవామ్)లో వివరించాను. ఇటువంటి ఘటనలు... ఉప్పులూరి వారు నాకు చెప్పిన విషయాలపై గట్టి నమ్మకం కలిగించాయి.... ఆయన నాకు చెప్పింది "మోక్షాన్ని ఇచ్చే గల వేదాలు, శాస్త్రాలు, మానవుని లైకి కోర్కెలు తీర్చలేవా? విశ్వాసంతో శ్రద్ధతో చెప్పిన రీతిలో యోగ్యులైనవారు కర్మచేస్తే, ఆ కర్మకు శాస్త్రంలో చెప్పిన ఫలం తప్పక లభి స్తుంది.... మానవుని ప్రతి కోరికనూ తీర్చే ఉపాయం వేదా ల్లో, శాస్త్రాల్లో వుంది". నేను చేసిన ప్రయ త్నం అంతా, సమాజానికి పనికొచ్చే కొన్ని సౌలభ్యాలన్నా వేదాల ద్వారా అందించి, వేదాలపై ప్రజలకు నమ్మకం పెంచాలని...! ఆ భాగ్యం పూర్తిగా కలగలేదు. ఐఏఎస్ అధికారిగా నేను పదవీ విరమణ చేశాక, అప్పటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఇంకో నాలుగు సంవత్సరాలు, మళ్ళీ చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలోనే నన్ను కొనసాగించడం, తర్వాత నన్ను తిరుమల తిరుపతి దేవస్థానాల సలహాదారుగా రాజశేఖర రెడ్డిగారి కాలంలో నియమించడం జరిగింది.



హోటల్‌పై ఉగ్ర దాడి.. భారీ ప్రాణ నష్టం

కాబూల్ :

అఫ్ఘనిస్థాన్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. శనివారం రాత్రి సాయుధులైన ఆగంతకులు నగరంలోని ఓ స్టార్ హోటల్‌లోకి ప్రవేశించి కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ప్రాణ నష్టం భారీగానే సంభవించినట్లు సమాచారం. కాబూల్‌లోని అతిపెద్ద హోటళ్లలో ఇంటర్ కాంటినెంటల్ ఒకటి. సుమారు రాత్రి 9 గంటల ప్రాంతంలో హోటల్ వంట గది ద్వారా ప్రవేశించిన దుండగలు విచక్షణ రహితంగా కాల్పులు ప్రారంభించారు. ఆపై గ్రేనేడ్ దాడులు చేయటంతో మంటలు ఎగసిపడ్డాయి. ఘటన నుంచి తప్పించుకున్న హోటల్ మేనేజర్ అహ్మద్ హరిస్ నయబ్ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించాడు. ఉగ్రవాదులు పెద్ద ఎత్తున హ్యాండ్ గ్రేనేడ్‌లతో హోటల్‌లోకి ప్రవేశించినట్లు ప్రత్యక్ష సాక్ష్యులు చెబుతున్నారు.

మృతుల సంఖ్య భారీగానే ఉండొచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గాయపడిన ఆరుగురిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేయిస్తున్నారు. ఎదురు కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుపెట్టినట్లు భద్రతా దళాలు ప్రకటించాయి. ప్రస్తుతం పరిస్థితి ఇంకా



అదుపులోకి రాలేదని తెలుస్తోంది. ఇదిలా ఉంటే హోటల్‌కు సమీపంలో ఉన్న పాక్ ఎంబసీ కార్యాలయంలో కూడా కాల్పులు జరిగినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది.

కాబూల్ హోటళ్లపై దాడులకు అవకాశం ఉందని అమెరికా ఎంబసీ హెచ్చరించిన కొద్దిరోజులకే ఈ దాడి చోటు చేసుకోవటం గమనార్హం. గతంలో(2011) ఇదే హోటల్ పై తాలిబన్ ఉగ్రవాదులు దాడి చేశారు.


అంకిత భావంతో పనిచేసేవారికే అవకాశం: రజినీ

చెన్నై:

రాజకీయ పార్టీని ప్రారంభించటానికి ముందుగా తన అభిమాన సంఘాలను పటిష్టపరిచే దిశగా తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ చర్యలు ప్రారంభించారు. ఇటీవల తన అభిమాన సంఘాలన్నింటినీ కలిపేలా 'మక్కళ్ మండ్రం' (ప్రజా మండలి) పేరుతో ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. తనకు మద్దతు నిచ్చేవారంతా ఆ వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవచ్చునని రజనీ విజ్ఞప్తి చేశారు. తమిళనాట నవశకాన్ని ఆవిష్కరించేందుకు తన ప్రజామండలిని పటిష్ట పరచి, గ్రామీణ స్థాయి నుంచి ప్రజల అభిమానాన్ని పొందాలని రజనీ భావిస్తున్నారు. ఆ దిశగా లైకా సంస్థలో పనిచేస్తుండిన రాజు మహాలింగం రజనీ ప్రజామండలి సాంకేతిక బృందం ఇన్‌ఛార్జిగా నియమితులయ్యారు.

రాజు మహాలింగం వేలూరులోని రజనీ అభిమాన సంఘాల నిర్వాహకులతో మాట్లాడుతూ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డుల స్థాయి నుంచి పార్టీకంటూ చక్కగా పనిచేసే నిర్వాహకులను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఇక తరచూ జిల్లా స్థాయిల్లో అభిమాన సంఘాల సమావేశాలు జరుగుతాయని, ప్రతి నియోజక వర్గంలోనూ 20 శాతం మంది ఓటర్లను రజనీ మక్కల్‌మండ్రం వైపు మళ్లేలా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

రజనీ ప్రారంభించనున్న కొత్త పార్టీకి అంకిత భావంతో పనిచేసే మెరికల్లాంటి యువకులకు మండలిలో సభ్యత్వం కల్పించాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఇదే రీతిలో పలు జిల్లాల్లో అభిమానులతో సమీక్షా సమావేశాలు



జరపాలని రజనీకాంత్ అభిమాన సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తోంది.

మేడారానికి పోటెత్తిన భక్తులు



భూపాలపల్లి:

మేడారానికి భక్తజనం పోటెత్తింది. సెలవు దినం కావటంతో లక్షలాది మంది భక్తులు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ రోజు మేడారం భక్తుల సంఖ్య పది లక్షలకు చేరే అవకాశం ఉంది. సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతుంది. దర్శనం చేసుకుని అమ్మవార్లకు నిలువెత్తు బంగారం, కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. పోలీసుల భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. రహదారుల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ జంపన్నవాగు వద్దే వాహనాల నిలిపివేస్తున్నారు. మహా జాతర సమయంలో రద్దీ ఎక్కువగా ఉంటుందని అమ్మవార్లకు భక్తుల ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు.

ఉద్గారాలను పసిగట్టే పూలచెట్లు

వాషింగ్టన్:

వాతావరణంలో మార్పులకు అనుగుణంగానే పలు అడవుల్లోని పూల చెట్లు స్పందిస్తున్నట్లు తాజాగా ఓ అధ్యయనం వెల్లడించింది. బొగ్గుపులుసు వాయువు (కార్బన్ డై ఆక్సైడ్) పెరుగుతున్న కొద్దీ.. ఉష్ణ మండల అడవుల్లోని పూలు అధికంగా వికసిస్తున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈమేరకు గత 28ఏళ్లుగా పనామాకు చెందిన బర్రో కొలరాడో ద్వీపంలోని దట్టమైన అడవుల్లో పరిశోధనలు జరిపారు. అనేక రకాల చెట్ల భాగాలను సేకరించి.. విస్తృత పరిశోధనల అనంతరం అధ్యయనాన్ని వెలువరించారు. దశాబ్దాల తరబడి ఉష్ణోగ్రతలు, బొగ్గుపులుసు వాయువు పెరుగుతుండగా.. అదే సమయంలో ఉష్ణ మండల అడవులు వాటిని నియంత్రించేందుకు అమాంతం పూల ఉత్పత్తిని పెంచుతున్నట్లు పరిశోధనల్లో తేలింది. వాతావరణం సాధారణంగా ఉన్నప్పుడు అడవులు కూడా సాధారణంగానే స్పందిస్తున్నట్లు అమెరికాలోని ఫ్లోరిడా స్టేట్ విశ్వవిద్యాలయానికి చెందిన స్టెఫనై పో తెలిపారు. ఉష్ణమండల ప్రాంతాల్లో అవి స్పందిస్తున్న తీరుతో ఆయా ప్రాంతాలు వేడెక్కకుండా ఉండే అవకాశం ఉన్నట్లు వివరించారు.

వివిధ రకాల పూలు వికసిస్తున్న సమయంలో ఉష్ణోగ్రతలు, వర్షపాతం, కాంతి, బొగ్గుపులుసు వాయువుల పరిమాణాలు, స్థాయిలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. వాతావరణంలోని బొగ్గుపులుసు వాయువును



చెట్లు చక్కెర రూపంలోని ఇంధనశక్తిగా మారుస్తున్నట్లు గుర్తించారు. బొగ్గుపులుసు వాయువు ఎంతగా వాతావరణంలోకి విడుదలైతే పూలచెట్లు అంతగా కొత్త ఇంధనశక్తిని ఉత్పత్తి చేయగలుగుతున్నట్లు పో తెలిపారు.

డార్విన్ సిద్ధాంతం శాస్త్రీయంగా తప్పు

కేంద్రమంత్రి సత్యపాల్‌సింగ్



ఔరంగాబాద్:

మానవ పరిణామక్రమంపై ఛార్లెస్ డార్విన్ సిద్ధాంతం శాస్త్రీయపరంగా చూస్తే తప్పని కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ సహాయమంత్రి సత్యపాల్‌సింగ్ అభిప్రాయపడ్డారు. అందుకే, ఆ అంశాన్ని పాఠశాల, కళాశాలల పాఠ్యాంశాల్లో మార్చాలని ఆయన పేర్కొన్నారు. ఓ వానరం మానవుడిగా పరిణామం చెందడం గురించి మన పూర్వీకులెవరూ కూడా అటు లిఖితపూర్వకంగా కానీ...ఇటు మౌఖికంగా గానీ ఎక్కడా పేర్కొనలేదన్నారు. అమ్మమ్మలు, తాతయ్యలు, నాన్నమ్మలు చెప్పిన కథల్లోనూ ఎక్కడా ఇలాంటి ప్రస్తావనే లేదని చెప్పారు. ఏ పుస్తకాల్లోనూ ఈ తరహా అంశాన్ని చెప్పలేదన్నారు. భూమి మీద మానవుడిని చూసినప్పటి నుంచీ అతడు మానవరూపంలోనే ఉన్నాడన్నారు. అందుకే, ఈ అంశాన్ని ఆయా పాఠ్యాంశాల్లో మార్చాలని శుక్రవారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ఉద్ఘాటించారు. ఇక్కడ జరిగిన అఖిలభారత వైదిక్ సమ్మేళనంలో పాల్గొన్నారు.

బీజేపీ చీలికకి చంద్రబాబే కారణం: రామచంద్రయ్య



హైదరాబాద్:

ఏపీలో బీజేపీ రెండు వర్గాలుగా చీలిపోయిందని... దీనికి ముఖ్య మంత్రి చంద్రబాబే కారణమని కాంగ్రెస్ నేత సి.రామచంద్రయ్య అన్నారు. చంద్రబాబు అక్రమాల గురించి కేంద్ర ప్రభుత్వానికి గవర్నర్ నరసింహన్ చెప్పారని... దీంతో, గవర్నర్ కు వ్యతిరేకంగా బీజేపీ నేతలతో కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయిందారని అన్నారు. తనకు అనుకూలంగా ఉండే బీజేపీ నేతలలో లేఖ రాయిందారని చెప్పారు. సొంత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను చంద్రబాబు తాకట్టు పెట్టారని రామచంద్రయ్య మండిపడ్డారు. ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్నందునే కేంద్రానికి చంద్రబాబు భయపడుతున్నారని చెప్పారు. నాలుగేళ్ల కాలంలో చంద్రబాబు చేసిందేమీ లేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కాకుండా అడ్డుపడుతున్నది కూడా చంద్రబాబేనని అన్నారు. గవర్నర్ నరసింహన్ ను మార్చాలంటూ బీజేపీ ఎంపీ కంభంపాటి హరిబాబు లేఖ రాసిన సంగతి తెలిసిందే. మరోవైపు, బడ్జెట్ సమావేశాల్లోగా ఏపీకి కొత్త గవర్నర్ రావాల్సిందేనని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలోనే, సి.రామచంద్రయ్య పైవ్యాఖ్యలు చేశారు.

హిట్లర్ నా 'గాడ్ ఫాదర్'.. రొమేనియా వృద్ధుడి సంచలన ప్రకటన!

రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఓ క్యాంపులో జన్మించా



రొమేనియా :

రొమేనియా పెన్షనర్ సంచలన ప్రకటన చేశాడు. ప్రపంచాన్ని గడగడలాడించిన అడాల్ఫ్ హిట్లర్ తన 'గాడ్ ఫాదర్' అని పేర్కొన్నాడు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఓ క్యాంపులో జన్మించిన తనకు హిట్లరే బాప్టిజం చేశారని నార్తరన్ రొమే నియాలోని సుసీవా కౌంటీకి చెందిన అడాల్ఫ్ ఎర్నెస్ట్ స్ట్రాడ్లెర్ (77) పేర్కొ న్నారు. అయితే తనకు ఇప్పటి వరకు జర్మన్ పౌరసత్వం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మన్-ఆస్ట్రియా సరిహద్దు సమీపంలోని హోహెనషావంగ్వాలో జర్మన్లు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులో పుట్టిన తొలి బిడ్డను తానేనని పేర్కొన్నారు. తన తల్లిదండ్రులు జర్మన్లు అని వివరించారు.

క్యాంపులో జన్మించిన మొదటి బేబీకి తాను గాడ్‌ఫాదర్‌గా ఉంటానని హిట్లర్ ప్రామిస్ చేశారని, ఆ విషయాన్ని తల్లి తనతో చెప్పిందని పేర్కొన్నారు. తన బర్త్ సర్టిఫికెట్‌పై స్వయంగా హిట్లర్ సంతకం చేసినట్టు చెప్పుకొచ్చారు. హిట్లర్ తనకు గాడ్ ఫాదర్ కాబట్టే తన పేరులో అడాల్ఫ్ వచ్చినట్టు వివరించారు. హిట్లర్ తనను ఎత్తుకుని ముద్దాడినట్టు కూడా తల్లి చెప్పిందని తెలిపారు. ఆ సందర్భంగా హిట్లర్ తన తల్లికి కొంత మొత్తం ఇచ్చి, పిల్లాడి బాధ్యతను తాను చూసుకుంటానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

మంచులోనే జీవ సమాధి

లెబనాన్ :



దేశంలో రావణకాష్టంలా రగు లుతున్న అంతర్యుద్ధం కోరల నుంచి దూరంగా వెళ్లి బ్రతకాలనుకున్న సిరియా శరణార్థులపై ప్రకృతి కన్నెర్రజేసింది. సిరియాను వదిలి లెబనాన్‌లో ప్రవేశించాలంటే సరిహద్దులోని పర్వతాలను దాటాల్సి వుంటుంది. సరిహద్దును జాగ్రత్తగా దాటేందుకు శరణార్థుల గ్రూపు ఇద్దరు స్మగ్లర్లతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

సిరియా నుంచి బయల్దేరిన శరణా ర్థులు గ్రూపు లెబనాన్ సరిహద్దులోని మన్నా వద్దకు వెళ్లేసరికి పెను మంచు తుపాను ప్రారంభమైంది. దీంతో గ్రూపులోని వారందరూ చెల్లాచెదురయ్యారు. కొందరు మంచు తుపాను ధాటికి గడ్డకట్టుకుపోయి సజీవ సమాధి అయ్యారు. మృతుల్లో పసిపిల్లలు కూడా ఉండటం మరింత బాధాకరం.

ఘటనపై సమాచారం అందుకున్న లెబనీస్ పౌర రక్షణ అధికారులు శనివారం మంచులో కూరుకుపోయిన 15 మంది శరణార్థుల మృతదేహాలను వెలికి తీశారు. శరణార్థులను ప్రమాదంలో వదిలేసిన ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేశారు. 2011లో సిరియా అంతర్యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకూ 10 లక్షల మంది సిరియన్లు లెబనాన్‌కు వలస వెళ్లారు. 2015లో దేశంలో ప్రవేశించే శరణార్థులపై లెబనాన్ ఆంక్షలు విధించింది.

టీటీడీ సరికొత్త ఆఫర్

కరెంట్ బుకింగ్ భక్తులకూ వర్తింపు

తిరుపతి:



తిరుమల తిరుపతిలో అద్దె గదుల విషయంలో భక్తులు పడుతున్న అవస్థలను తొలగించేందుకు టీటీడీ నడుంబిగించింది. భక్తులు తమకు కేటాయించిన గదులను నిర్దేశిత వ్యవధి కంటే ముందుగా ఖాళీ చేస్తే ప్రోత్సాహకంగా కొంత మొత్తాన్ని అందిస్తున్న టీటీడీ ఇకపై ఈ సదుపాయాన్ని కరెంట్ బుకింగ్ కింద గదులు బుక్ చేసుకునే భక్తులకు కూడా అందించాలని యోచిస్తోంది. ఈ నెలాఖరు నుంచే ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం తిరుమలలో మొత్తం 6500 వరకు అద్దె గదులు ఉండగా, ఇంటర్నెట్‌లో 1500 గదులను భక్తులకు కేటాయిస్తోంది. ఒక రోజు కాల పరిమితితో భక్తులకు గదులను కేటాయిస్తున్న టీటీడీ, ఆన్‌లైన్‌లో గదులు పొందిన వారు 18 గంటలలోపు ఖాళీ చేస్తే అద్దెలో 25 శాతం, 12 గంటలలోపు అయితే 50 శాతం తిరిగి ఇస్తోంది. ఇకపై ఈ విధానాన్ని కరెంట్ బుకింగ్ యాత్రికులకు కూడా అందుబాటులోకి తెచ్చేందుకు సిద్ధమైంది. ఇందుకోసం ప్రస్తుత సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయనుంది. అలాగే గదులు పొందిన భక్తులు 24 గంటలలోపు వాటిని తప్పనిసరిగా ఖాళీ చేయాలనే నిబంధన కూడా విధించనుంది. లేదంటే రూ.100 నుంచి రూ.150 వరకు అద్దెను పెంచాలని నిర్ణయించింది.

ఏపీ సీసీఐ కుంభకోణంలో 11 మందికి నోటీసులు

గుంటూరు:

సీసీఐ కుంభకోణంలో మార్కెటింగ్‌శాఖ అధికారులు, ఉద్యోగులే సూత్రధారులని సీబీఐ తేల్చింది. ఈ మేరకు గుంటూరు, పెదనందిపాడు, క్రోసూరు, చింతలపూడి, నందిగామ, మైలవరం మార్కెట్‌యార్డుల్లో పని చేసిన 11 మంది ఉద్యోగులపై చర్యలకు సన్నద్ధమ వుతోంది. అవినీతికి పాల్పడిన 11 మంది అధికారులు, ఉద్యోగులపై చర్యలు తీసుకుంటున్నట్లు విశాఖ సీబీఐ అధికారులు నెల రోజుల కిందటే మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధి కారులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు గుంటూరు మార్కెటిం గ్‌శాఖ రాష్ట్ర కార్యాలయం నుంచి 11 మందికి నోటీసులు పంపారు. ఈ 11 మందిలో.. గుంటూరు యార్డు కార్యదర్శి వై.రామ్మోహనరెడ్డి, రవికు మార్, పెదనందిపాడులోని నరసింహారెడ్డి, క్రోసూరు కార్యదర్శి యోగేశ్వరరావు, శ్రీనివాసరావు, చింతలపూడి యార్డులోని నారాయణ, ఖాదర్ రెడ్డి, అప్పారావు, నంది గామలోని సుఖాంత్, వెంకటప్పయ్య, మైలవరంలోని ఎస్.శ్రీనివాసరావు ఉన్నారు. వీరిని త్వరలోనే అరెస్టుచేసే అవకాశాలు ఉన్నాయి.

జీతం ఇవ్వలేదని.. టైర్లలో గాలి తీసిన చోదకుడు

తాండూరు పట్టణం:

యజమాని తనకు జీతం సరిగ్గా ఇవ్వలేదని ఆగ్రహించిన ఓ చోదకుడు బస్సుల టైర్లలో గాలి తీసేసిన ఘటన తాండూరులో చోటుచేసుకుంది. మహబూబ్‌నగర్‌కు చెందిన రాజవర్ధన్‌రెడ్డి అద్దె ప్రాతిపాదికన తాండూరు, మహబూబ్‌నగర్ మధ్య మూడు బస్సులు నడుపుతున్నారు. వాటిలో ఒక బస్సు చోదకుడిగా దామరగిద్ద మండలం కేతన్‌పల్లికి చెందిన ఖాసిం పనిచేస్తున్నారు. తనకు 3 నెలలుగా యజమాని వేతనం ఇవ్వటం లేదని ఆగ్రహించిన ఖాసిం శనివారం యజమానికి చెందిన 3 బస్సుల టైర్లలో గాలి తీసేసి నిరసన వ్యక్తం చేశారు. తనకు నెలకు రూ.18వేల చొప్పున మూడు నెలలుగా ఇవ్వాల్సి ఉందని వాపో



యారు. టైర్లలో గాలి తీసిన విషయాన్ని ఇతర బస్సుల చోదకులు యజమానికి సమాచారం అందించారు. స్పందించిన యజమాని చరవాణిలో సదరు చోదకుడితో మాట్లాడారు. బస్సుల టైర్లలో గాలి తీయటంతో రెండు గంటల పాటు బస్సులు కదల్లేదు. అనంతరం తిరిగి గాలి నింపి బస్సులు నడిపారు.

విద్యాబాలన్‌కే ఉత్తమ నటి అవార్డు

ముంబయి :



జియో ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ 2018 వేడుక ముంబయిలో ఘనంగా జరిగింది. 2017 సంవత్సరానికి గాను 63వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల ప్రధానోత్సవాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. బాలీవుడ్ సినీ రంగానికి చెందిన చిత్రాలు, నటులు ఇతర విభాగాలకు ఈ అవార్డులు అందజేశారు. అట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్, ఆయన మిత్రుడు నిర్మాత కరణ్ జోహార్ ఆతిథ్యం నిర్వహించారు. 2017 సంవత్సరానికిగాను అందించిన ఈ అవార్డుల్లో ఉత్తమ చిత్రంగా 'హిందీ మీడియం' ఎంపికైంది. కాగా, ఉత్తమ నటుడు అవార్డును ఇర్ఫాన్ ఖాన్ అందుకున్నారు. అలాగే, ఉత్తమ నటిగా విద్యాబాలన్ నిలిచారు. ఆమెకు ఇది ఆరో ఫిల్మ్‌ఫేర్ అవార్డు. 'తుమారి సులు' చిత్రంలో నటనకు గాను విద్యాబాలన్‌కు ఈ అవార్డును అందించారు. కాగా, ఉత్తమ దర్శకత్వం అవార్డును అశ్వినీ అయ్యర్ తివారీ అందుకున్నారు. ఇక క్రిటిక్స్ అవార్డ్స్ కింద ఉత్తమ చిత్రంగా న్యూటన్ నిలవగా ఉత్తమ నటుడిగా రాజ్‌కుమార్ రావ్ (ట్రాప్డ్), ఉత్తమ నటిగా జైరా వాసిం (సీక్రెట్ సూపర్‌స్టార్) నిలిచారు. దీంతోపాటు పలు విభాగాల్లో కూడా అవార్డులు అందజేశారు.

అంధుల క్రికెట్ ప్రపంచకప్ విజేతకు సచిన్ సలామ్





ఢిల్లీ:


డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి వరుసగా రెండో సారి అంధుల ప్రపంచకప్ కైవసం చేసుకున్న భారత జట్టుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్రమోదీ, క్రికెటర్లు సచిన్ తెండుల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ అభినందనలు తెలియజేశారు. ఆటగాళ్లపై ప్రశంసల జల్లు కురిపించారు.

'మీ ఆటతో, గొప్ప దృక్పథంతో దేశం గర్వించేలా, ప్రతి భారతీయుడూ స్ఫూర్తి పొందేలా చేశారు. మీరు నిజమైన ఛాంపియన్లు' అని మోదీ అన్నారు. 'అంధుల ప్రపంచకప్ గెలిచిన భారత జట్టుకు అభినందనలు. జట్టు తమ నైపుణ్యాలను, పట్టుదలను, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించింది. మీరు సాధించిన విజయానికి జాతి గర్విస్తోంది' అని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ట్వీట్ చేశారు. 'పెద్దలన్నట్టుగా సంకల్ప బలం ఉంటే విజయం దానంతటదే సిద్ధిస్తుంది. భారత జట్టుకు ప్రణామం. అంధుల ప్రపంచకప్ గెలిచినందుకు మొత్తం జట్టు సభ్యులందరికీ అభినందనలు' అని సచిన్ ట్వీట్ చేశారు. వీవీఎస్ లక్ష్మణ్ సైతం ట్విటర్‌లో అభినందనలు తెలియజేశారు.

శనివారం షార్జాలో ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో భారత్ 2 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌పై విజయం సాధించింది. 308 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ 10 బంతులు మిగిలుండగా 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. సునీల్ రమేష్ (62 బంతుల్లో 93), కెప్టెన్ అజయ్ కుమార్ రెడ్డి (60 బంతుల్లో 62) భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఓపెనర్లు వెంకటేష్ (32 బంతుల్లో 35), ప్రకాష్ (42 బంతుల్లో 44) ఛేదనలో భారత్‌కు మెరుపు ఆరంభాన్నిచ్చారు. మధ్యలో భారత్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి ఇబ్బందుల్లో పడ్డప్పటికీ సునీల్, అజయ్ అద్భుత పోరాటంతో జట్టును గెలిపించారు. మొదట బ్యాటింగ్ చేసిన పాక్ 40 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 307 పరుగులు చేసింది.

పాక్‌ను భారత్ లీగ్ దశలోనూ ఓడించింది. ఇప్పటిదాకా అంధుల క్రికెట్లో ఐదు ప్రపంచకప్‌లు జరగ్గా.. తొలి టోర్నీలో దక్షిణాఫ్రికా విజేతగా నిలిచింది. తర్వాతి రెండు పర్యాయాలు పాకిస్థాన్ ఛాంపియన్ అయింది. ఆపై వరుసగా రెండుసార్లూ ప్రపంచ విజేత భారతే.

నాకు ప్రాణహాని ఉంది: గద్దర్



హైదరాబాద్:

1997లో తనపై జరిగిన కాల్పుల ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని ప్రజా గాయకుడు గద్దర్ హోంమంత్రిని కోరారు. సచివాలయంలో హోంమంత్రి నాయని నర్సింహారెడ్డిని ఈ రోజు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ ఘటనపై విచారణ జరిపించాలని 2016 డిసెంబర్‌లో అప్పటి రాష్ట్రపతిని కోరినట్టు చెప్పారు. గతంలో ఈ అంశంపై గవర్నర్, ముఖ్యమంత్రి, డీజీపీలకు సైతం పలుమార్లు విజ్ఞప్తి చేశానన్నారు. అయినప్పటికీ, నిందితులను ఇంకా గుర్తించకపోవడంతో తనకు ప్రాణహాని ఉందని అన్నారు. ఇప్పటికీ తనకు గుర్తు తెలియని నంబర్ల నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నాయని, అందువల్ల ప్రభుత్వం సీబీఐతో విచారణ జరిపించాలని గద్దర్ కోరారు.

900 కి.మీ దాటిన జగన్ పాదయాత్ర

చిత్తూరు:

ప్రజాసంకల్పయాత్ర పేరిట విపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న పాదయాత్ర ఆదివారం నాటికి 900 కిలోమీటర్లు దాటింది. కడప జిల్లా ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం దాకా దాదాపు మూడు వేల కిలోమీటర్లు, ఆరు నెలలపాటు జగన్ పాదయాత్రను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. కాగా... ప్రస్తుతం ఆయన పాదయాత్ర చిత్తూరు జిల్లాలో జరుగుతోంది. కాగా... ఆదివారం చెర్లోపల్లి గ్రామం నుంచి జగన్ తన పాదయాత్రను ప్రారంభించగా ఇప్పటికీ 900 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తయింది.



ఫిబ్రవరి 24నుంచి ఎల్లమ్మ జాతర

భీమునిపట్నం, న్యూస్‌లీడర్ : భీమిలి ఎల్లమ్మ జాతర ఫిబ్రవరి 24నుంచి 27వరకు మూడు రోజులు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ఛైర్మన్ వెరుపండా శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 24న తోలేళ్ల ఉత్సవం, 25న అనుపోత్సవం, 26న కుంకుమ పూజలు జరుగుతాయని అయన అయన వివరించారు.

నాయి బ్రహ్మణులకు పనిముట్ల అందజేత



పనిముట్లు అందిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా జరిగే 9 రోజుల కార్యక్రమంలో భాగంగా 3వ రోజు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు కార్యాలయంలో విశాఖ నాయి బ్రాహ్మణ సభ్యులకు 50 మందికి పని ముట్లు, సామగ్రి ఆయన అందజేసారు ఈ కార్యక్రమంలో బైరెడ్డి పోతన రెడ్డి, మల్ల అప్పల్రాజు, కాళ్ళ శంకర్, బుగత సత్యనారాయణ, నాయి బ్రాహ్మణ సేవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో స్వచ్ఛభారత్

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 41వ వార్డు కప్పరాడ స్మశాన వాటికలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం బీజేపీ నగర ఓబీసీ మోర్చా కార్యదర్శి రాపేటి నారాయణరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి స్వచ్ఛభారత్ జాతీయ కన్వీనర్ ఆడారి కిషోర్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యంగా కప్పరాడ స్మశానవాటిక, సిద్ధార్థనగర్, ఐటిఐ జంక్షన్, గణేష్ నగర్ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటానికి ఎవరికి వారే ముందుకు రావాలి. ఇది ఒక సామాజిక, వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించాలి. ప్రజల ఆలోచనల్లో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ఒక్కరోజుతో జరగదన్నారు. నిరంతరం అవగాహన పెంచుతునే ఉండాలి. ఎవరికి వారు ముందుకు వచ్చి స్వచ్ఛతలో పాలుపంచుకుంటేనే స్వచ్ఛభారత్ సాధ్యమవుతోంది. అందరూ అర్థం చేసుకునే వరకు పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాలను చేపట్టాలి. సమాజంలో మార్పు తీసుకురావటానికి చేస్తున్న ప్రయత్నమిది. స్వచ్ఛత గురించి మార్పు చిన్నారుల నుంచే ప్రారంభించాలన్నది మా భావన. ఉపాధ్యాయులతో కూడా స్వచ్ఛత అంశంపై మమేకమవుతున్నారు. సదస్సులో స్వచ్ఛత గురించి వీరు చక్కగా వివరించగలుగుతున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింతమంది ముందుకు వస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్‌నగర్, కాలనీ అధ్యక్షుడు నమ్మి అప్పారావు, స్థానికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించాలి

ఏయూ,న్యూస్ లీడర్ : తల్లిదండ్రులు విద్యతో పాటు తమ పిల్లలకు క్రీడలు, వ్యాయామం. యోగా లాంటి వాటిని ప్రోత్సహించాలని, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి శివరామ ప్రసాద్ అన్నారు. ఏ.యూ క్రీడా మైదానంలో సర్వశిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని కస్తూరిభాయి బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలోని విద్యార్థులకు ఆటల పోటీలను ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు 23న ముగియనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులతో ఈ ఆటల పోటీలను నిర్వహించడం ఒక క్రీడా స్ఫూర్తిని కలుగజేస్తుందన్నారు. చదువుల్లో, ఆటల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు ఆ నెల 24న జాతియ బాలికల దినోత్సవం సందర్భంగా రాష్ట మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావులచే బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో 352 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

వర్మను తక్షణం అరెస్టు చేయాలి : ఐద్వా



వర్మదిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న ఐద్వా సంఘం మహిళలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ మహిళలను కించపరిచేలా రాంగోపాల్ వర్మ గాడ్ సెక్స్ ట్రూత్ అనే సినిమా తీయడం ఎంతమాత్రం తగదని ఈ సినిమా వలన యువత పెడదోరణులకు గురౌతారని మహిళలపై అత్యాచారాలు పెరుగుతాయని ఐద్వా నేతలు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరశన కార్యక్రమ చేపట్టారు. రాంగోపాల్ వర్మ దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి ఆర్.ఎన్.మాధవి, రాష్ట్ర మహిళా సమాఖ్య కార్యదర్శి విమల, సీఐటీయూ నరగ కార్యదర్శి కామేశ్వరి, ఐద్వా నగర అధ్యక్షురాలు బి. సూర్యమణి, జిల్లా కార్యదర్శి అరుణతో పాటు సీహెచ్ సుమిత్ర, బి.రమణి, కె.సంతోషం, రంగమ్మ, కె.కుమారి, బేగం, భారతి, పద్మ, ఈశ్వరమ్మ, అనంతలక్ష్మి, సుజాత, మంగవేణి, ప్రభావతి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి నష్టపరిహారం ఇప్పించండి

సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం



వినతి పత్రం అందిస్తున్న సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండుసీతారాం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విద్యుత్ షాక్‌తో తీవ్రంగా గయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న లహరికకు నష్టపరిహారం ఇప్పించాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం ఆధ్వర్యంలో బాలిక తండ్రి శ్రీనివాస్, సీఆర్‌పీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు టి.హరి, సభ్యులు హేమాసుందర్, జీవి.కుమార్ తదితరులు ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలోని డివిజనల్ ఇంజినీర్ కె.సురేఖను కలిసి వినతి ప్రతం అందించారు. వినతి పత్రాన్ని పరిశీలించిన ఆమె మాట్లాడుతూ తక్షణ చర్యలు చేపట్టడమే కాకుండా బాలికకు తమ శాఖ నుంచి నష్టపరిహారం విషయమై ఉన్నతాధికారుతలో మాట్లాడి సత్వర చర్యలు చేపట్టి న్యాయం చేస్తానని హామీ ఇద్చారు

ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాం

సీతంపేట, న్యూస్‌లీడర్ : బోయ వాల్మీకిలను గిరిజన జాబితాలో చేర్చుతూ శాసన సభ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రధాన డిమాండ్‌తో సీతంపేట ఐటీడీఏ ముఖద్వారం వద్ద ఆదివాసీ సంఘాల జేఏసీ చేస్తున్న నిరహార దీక్షను పిఓ. సందర్శించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇద్చారు. ఐటీడీఏ పివోతో పాటు స్థానిక ఎమ్మెల్యే కళావతి దీక్షను సందర్శించారు. ఎమ్మెల్యే కళావతి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు జేఏసీ ఐక్యంగా పోరాడాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కార్యదర్శి తేజేశ్వరరావు, నిమ్మ కాంతారావు, హారిక భాస్కరరావు, ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు .



దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న పీఓ

పోలవరం ప్రోజెక్టు ఆఫీసు రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేయాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పోలవరం ప్రోజెక్టు అథార్టీ ఆఫీసును రాజమహేంద్ర వరం కేంద్రంగా ప్రారంభించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, విశాఖ ఎంపీ డాక్టర్ కంభంపాటి హరిబాబు కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీకి ఒక లేఖ ద్వార వివరించారు. పనుల వేగవంతం కోసమే పోలవరం ప్రోజెక్టు ఆఫీసును రాజమహేంద్ర వరంలో నెలకొల్పాలని కోరిటనట్లు ఆయన తెలిపారు.

పది మంది కేర్ టేకర్ల ఎంపిక

సీతంపేట, న్యూస్‌లీడర్ : సీతంపేట ఐటీడీఏ టూరిజంలో భాగంగా మెట్టుగూడ జలపాతం , ఎన్టీఆర్ అడ్వంచర్ పార్క్ వద్ద గిరిజను అభ్యర్థుల ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి 40మంది అభ్యర్థులు హాజరయ్యారు. పీఓ శివశంకర్ ఇంటర్వ్యూలు నిర్వహించి 10మందిని ఎంపిక చేసారు. ఎంపికైన వారికి నెలకు రూ. 5వేలు ఇవ్వనున్నారని తెలిపారు. ఎంపికైన వారు బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు .ఈ కార్యక్రమంలో డిపీఓ సతీష్ పాల్గొన్నారు .



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఐటీడీఏ పీఓ

28న ఏయూ దూర విద్య డిగ్రీ ప్రవేశ పరీక్ష

శ్రీకాకుళం, న్యూస్‌లీడర్ : ఈ నెల 28న ఆంధ్ర విశ్వవిద్యాలయ దూర విద్య డిగ్రీ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.బాబూరావు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఏటా జనవరి, జూన్ నెలల్లో రెండు సార్లు దూర విద్య ద్వారా డిగ్రీలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలకు 2018 జనవరి 1నాటికి 18ఏళ్ల వయసు కలిగివుండాలన్నారు, శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలి, బారువ ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో నిర్వహిస్తారని ఈ నెల 22వ తేదీలోగా రూ.200 పరీక్ష ఫీజును సంబంధిత దూరవిద్య కేంద్రాల్లో చెల్లించాలని ఆయన తెలిపారు.

టీడీపీ నాయకులకు షోకాజ్ నోటీసులు



బుద్ద నాగజగదీశ్వరరావు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
తెలుగుదేశంపార్టీ అనకాపల్లి నియోజకవర్గంలోని అనకాపల్లి మండల నాయకులు పార్టీకి నష్టం కలిగించే విధంగా సమావేశాలు నిర్వహించడంపై వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వవలసిందిగా కోరుతూ విశాఖ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగ జగదీశ్వరరావు ఐదుగురికి నోటీసులు అందించారు. పార్టీకి నష్టం కలిగిస్తూ సమావేశాలు నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ రొంగలి శ్రీరామమూర్తి, అనకాపల్లి మండల మాజీ అధ్యక్షులు కొణతాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గొర్లె అప్పలరాజు, అనకాపల్లి మండలపార్టీ మాజీ అధ్యక్షులు నడిపల్లి గణేష్, ఎంపీటీసీ గొర్లె మోదినాయుడులను ఏడు రోజులలో వివరణ ఇవ్వవలసిందిగా పేర్కొన్నారు.

సీఎం సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయల చెక్కు అందజేత

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
మండలంలో బవులవాడ గ్రామానికి చెందిన బలిరెడ్డి ధనలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.రెండులక్షలు చెక్కును ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అందజేశారు. ధనలక్ష్మి గంత కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యుల కోరిక మేరకు ఎమ్మెల్యే పీలా ఈ ఆర్థిక సహాయాన్ని గవరపాలెంలో గల తన కార్యాలయంలో ఈ సహాయాన్ని ఆయన చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మండల దేశంపార్టీ అధ్యక్షులు పచ్చికూర రాము, సుందరయ్యపేట టీడీపీ నాయకులు రేఖా రమణమూర్తి, సంపతిపురం సర్పంచ్ నంబారి శ్రీను, బవులవాడ సర్పంచ్ కోట్ని ఈశ్వరరావు, టీడీపీ నాయకులు పల్లెల నాగేశ్వరరావు, ముత్తుపాటి గోపాలరావు, వానపల్లి బాబూరావు, కసిరెడ్డి సత్తిబాబు, తుమ్మపాల సర్పంచ్ చదరం మహాలక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే పీలా

తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ యూనిట్ కార్మిక సదస్సు

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ యూనిట్ కార్మిక సదస్సు మాధవధార కనకదుర్గా ఫంక్షనాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు విల్లా రామ్మోహనరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేసి తదనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ రంగంలో ఉద్యోగులు కార్యక్రమంలో పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని ఎదుర్కొనే విధంగా మనం ఐక్యంగా పోరాడాలని సందర్భంగా ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్‌పీఎస్ న్యూ పెన్షన్ స్కీం రద్దు చేయాలని ఎఫ్‌డీఐ రద్దు చేయాలని రక్షణ రంగంలోని ఈ విధానాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా తెలిపారు. తదనంతరం నూతన కార్యవర్గం ఎందుకు ఎంపిక జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి గణబాబును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మిగతా సభ్యులను తదుపరి ప్రకటిస్తామని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్వీ రమణ, అధ్యక్షుడు జి.ఎస్‌యన్ మూర్తి, కార్యదర్శి అరు బ్రహ్మాజీరావు, అదనపు కార్యదర్శి బివి శంకర్‌రావు, కోశాధికారి జి నవీన్, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.



యువతకు మార్గదర్శకులు వయోవృద్ధులే



సత్కరిస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: సమాజంలో వయోవృద్ధుల అభిప్రాయాలను గౌరవించి వారి ఆలోచనలను, సూచనలను యువత ఆచరించడం ద్వారా భావితరాలకు ఎంతగానో ఉపాయోగపడుతుందని గ్రామీణ వయో వృద్ధుల ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు తెలిపారు. వి.వి.రమణ రైతు భారతిలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వృద్ధుల సేవా కార్యక్రమాలకు ఈ సంస్థ పనిచేస్తుందని, ఈ సంస్థ ద్వారా వయోవృద్ధులు గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. కొత్తగా కార్డులు కావలసినవారు దరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వృద్ధులకు 3వేల రూపాయల పింఛన్లను, ప్రయాణం చేసే వృద్ధులకు 50శాతం రాయితీ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మళ్ల నాగేశ్వరరావు, రైతు సంఘం సెక్రటరీ విల్లూరి రాము విచ్చేసి మాట్లాడుతూ వృద్ధుల సమస్యలకు ఈ సంఘం చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం వృయో వృద్ధులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బుద్ద వెంకట అప్పారావు, బి.కృష్ణ అప్పారావు, అడ్డేపల్లి రామారావు, కర్రి గోవింద్, చిన అప్పలనాయుడు, బి.నారాయణరావు, వి.సత్యనారాయణ, అళ్ల సత్యనారాయణ, మళ్ల మురళీకృష్ణ, పాల్గొన్నారు.

అంబరాన్నంటిన గౌరీపరమేశ్వరుల ఉత్సవం



భక్తులను ఆకట్టుకున్న ఈశ్వరుని సెట్టింగు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ప్రసిద్ధిగాంచిన వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల మహోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. సాయంత్రం ఆరు గంటల నుంచి నేలవేషాలతో గౌరీపరమేశ్వరులను వేల్పులవీధి పురవీధుల గుండా ఊరేగించారు. రాత్రి పది గంటల నుంచి స్టేజ్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన జనాలతో ఉత్సవం మరింత ఆకట్టుకుంది. ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన లైటింగు, ఎన్టీఆర్ స్టేడియంలో రాత్రి రెండు గంటలకు భారీ బాణ సంచాలను వెలిగించారు. ఈ బాణ సంచాలను తిలకించేందు గ్రౌండ్ కిటకిటలాడింది. కీర్తిశేషులు మందు సీతారామయ్య, భార్య అమ్మాజీ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ మందుగుండు సరికొత్త రకాలతో భారీ మందుగుండును ఏకధాటిగా రెండు గంటలసేపు వెలిగించారు. ఉత్సావానికి విచ్చేసిన అశేష ప్రజానీకం సరికొత్త రకాలతో కూడిన మందుగుండును చూసి మంత్రముగ్ధులయ్యారు. అదే విధంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఏర్పాటు చేసిన లైటింగు, స్టేజ్ ప్రోగ్రామ్‌లు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా జరిగాయి.

భారీ బందోబస్తు... ఉత్సవానికి విచ్చేసిన అశేష ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డీఎస్పీ కేవీ రమణ సారథ్యంలో పట్టణ సీఐ ఎస్.విద్యాసాగర్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహిం చేందుకు జాగ్రత్తలు తీసుకున్నారు. ఉత్సవానికి విచ్చేసిన వేలాది మంది ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా ఉత్సవాన్ని నిర్వహించే చర్యలను చేపట్టారు. స్టేజ్ ప్రోగ్రామ్‌లను రాత్రి ఒంటి గంటతో నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వాకాడ శంకరరావు, ఉపాధ్యక్షులు మద్దాల అచ్యుత రామయ్య, కార్యదర్శి మద్దాల చలపతి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొప్పోజీ చిన్న, కోశాధికారి వాకాడ కృష్ణమోహన్, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొర్లి శేఖర్, అర్బన్ జిల్లా తెలుగుదేశంపార్టీ సభ్యుడు వాకాడ కోటి, బొడ్డపు ప్రసాద్, దోమరౌతు రామారావు, నల్లల దేముడు, మద్దాల కూర్మారావు, వాకాడ బాబు, నల్లల రాజు, ముత్తా శ్రీనివాసరావు ఉన్నారు.



ఎన్టీఆర్ గ్రౌండ్‌లో మందుగుండు కాల్చుతున్న దృశ్యం





విద్యుత్‌దీపాలంకరణ సెట్టింగులు

గాంధీనగరంలో చోరీ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలో గాంధీనగరం పాతకోర్టు వద్ద గుర్తు తెలియని దొంగలు ఒక ఇంట్లో ప్రవేశించి శనివారం రాత్రి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఇంటి యజమాని వి.పైడితల్లి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం సాయంత్రం రాజమండ్రి బంధువుల ఇంటికి వెళ్లారు. దీంతో దొంగలు ఇదే అదనుగా చూసుకొని చోరీ చేశారు. పట్టణ సీఐ ఎస్.విద్యాసాగర్ అందించిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి క్లూస్ టీం చేరుకొని తనిఖీలు నిర్వహించారు.



మండల కేంద్రం అచ్చితపురం ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం 5వ ఉచిత మెడికల్ క్యాంప్ బ్రాండిక్స్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామాన్ని ప్రాంతములనుండి మహిళలు ఎక్కువగా తరలివచ్చారు అన్ని రకాలను స్త్రీల సమస్యలకు వైద్య నిపుణుడు పరీక్షలు సూచనలు చికిత్సలతోపాటు తగు సూచనలు ఉచితంగా మందులు కూడా పంపిణీ జరిగింది ఆడ పిల్లలకు తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఆనందంగా జీవించాలని బ్రాండిక్స్ వారి ఆశ ఈ సేవలు శాస్త్రమని బ్రాండిక్స్ ఇండియన్ పార్టనర్ పార్టనర్ దొరస్వామి తెలిపారు ప్రత్యేకంగా మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ నుండి వైద్య నిపుణులు ఉచిత పరీక్షలు చేయించి బ్రాండిక్స్ ద్వారా ఎంతోమందికి ఈ వైద్యం ద్వారా ఎంతోమందికి మంచి జరగాలనీ ప్రజలు ఆనందంగా ఉండాలని ఆశయములు ఈ సేవ ప్రజలు కూడా వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

-న్యూస్‌లీడర్, విశాఖపట్నం

మహిళా విభాగం డీఎస్పీగా పాపారావు



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
అనకాపల్లి మహిళా విభాగం పోలీసుస్టేషన్ డీఎస్పీగా జె.పాపారావు శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఎస్పీగా పనిచేసిన 2 నెలల క్రితం సిట్‌కు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. అయితే ఎట్టకేలకు పాపారావు నియమిస్తూ ఉత్తర్వులు అందడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాపారావు స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. పాపారావు గతంలో అనకాపల్లి పట్టణ సీఐగాకూడా పనిచేసిఉన్నారు.

రాజయోగిని కులదీప్‌బెంజ్‌కి ఘనస్వాగతం

గాజువాక : న్యూస్‌లీడర్ : ప్రజా పిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం శాంతి సరోవర్ హైదరాబాద్ డైరెక్టర్ రాజయోగిని కులదీఫ్ బెంజ్‌కి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో గాజువాక వర్తకసంఘం అధ్యక్షులు తిప్పల చినఅప్పారావు ముఖ్యఅతిథిగా పాల్గొని కులదీఫ్ బెంజ్‌కి పుష్పగుచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ మణి, సింధు, భవానీ, పెరుమాళ్ళు, సత్యన్నారాయణ, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
సాహిత్యం


పోరాటంలోనైనా, మృత్యువులోనైనా మీ శక్తినే విశ్వసించండి.
ప్రపంచంలో పాపమనేది ఉంటే అది బలహీనత మాత్రమే.
బలవంతులై ఉండండి, బలహీనతే పాపము. బలహీనతే మరణము.
మీ శరీరాన్నిగానీ, బుద్ధినిగానీ, ఆధ్యాత్మికతను గానీ బలహీన పరిచే
దేన్నయినా విషం వలె తిరస్కరించండి.
-స్వామి వివేకానంద



విశాఖపట్నం
సోమవారం 22-1-2018

'మూడవ మనిషి'

రేణుకా అయోలా కవిత్వ సమీక్ష



కవిత్వం తట్టుకోలేని ఆవేదన కలిగినప్పుడు ఆవేశంతోనూ, ఉద్విగ్నతతోనూ అభివ్యక్తి పొందుతుంది. అయితే ఒక దీర్ఘ కవిత రాసేటప్పుడు ఇది మరింత పటిష్ఠమైన నిర్మాణ పద్ధతిని అవలంబించాలి. దీనికి అంత సాంద్రమైన ఇతివృత్తం తో బాటు చదివించే బిగి ఉండాలి. అలాంటి దీర్ఘ కవితని అందించిన కవయిత్రి రేణుకా అయోలా. సృష్టి లోని అపశ్రుతిగా సృజియింపబడిన ఇటు స్త్రీ గానీ , అటు పురుషుడుగానీ కాని మూడో మనిషి గురించి ఒక దీర్ఘ కవితని రాయాలని పూనుకోవడం ఈ కవయిత్రి చేసిన సాహసమనే చెప్పాలి. 'ఒక హిజ్రా ఆత్మ కథ' రేవతి అనే ఒక హిజ్రా ఆత్మకథ ప్రేరణ గా ఆ ఇతివృత్తాన్ని కవిత్వీకరించడం రేణుక గారు చేసినది ఈ దీర్ఘ కవితలో. కవిత్వం రాసేవారు ఆ సమస్య తీవ్రతకు కలత చెంది మమేకమై రాస్తారు కొందరు, పైనుండి సానుభూతిని వ్యక్తం చేస్తూ రాస్తారు కొందరు. రేణుక మొదటి కోవకు చెందిన వారు. ప్రతి సమస్యకి వైయక్తిక, సామాజిక , ఆర్థిక కోణాలుంటాయి. రేణుక అన్నీ కోణాలనుండి పరిశీలనాత్మక వ్యాఖ్యగా ఈ కవితను రచించారు. ఇది ఎంతో సహానుభూతి ఉంటే తప్ప సాధ్యం కాదు. ఆ విషయం లో కవయిత్రి ఎవ్వరూ ఇంతవరకూ తీసుకోని ఇతివృత్తాన్ని తీసుకుని రాయడం ముదావహం. అదీ ప్రపంచంలో తమకంటూ ఒక స్థానం ఉందనీ , దానికోసం పోరాటం చెయ్యక్కర్లేకుండా తమకు వెసులుబాటు ఉండాలని ఒక మానవ ప్రాణి కోరుకోవడం అసహజం కాదు కదా అనే సహానుభూతితో. ఏదో సృష్టి వైపరీత్యం లే అని వారిని వారి బ్రతుకు బ్రతకనిస్తున్నామా, మనలో ఒకరుగా స్వీకరిస్తున్నామా ఈ ప్రశ్నలు తన ఆత్మను వేధించగా తను ఈ దీర్ఘ కవితను రాసానని రేణుక స్వయంగా చెప్పుకున్నారు తన మాటల్లో. ప్రసిద్ధ కవయిత్రి శీలా సుభద్రా దేవి కూడా మూడవ మనిషి హృదయం లోకి కవయిత్రి రేణుక పర్కాయ ప్రవేశం చేసి రాశారని అభినందించారు.

ముందు మాటల్లో ఆత్మీయాభినందనలు తెలుపుతూ రచయిత్రి వినోదిని గారు రాసిన మాటల్లో రెండు ముఖ్య విషయాలకు రేణుకాను అభినందించారు. ఒకటి కవయిత్రులెవరూ ఎంచుకోని దీర్ఘ కవితా ప్రక్రియను ఎన్నుకోవడం , రెండు ఎవరూ ఇంతవరకూ కవితా వస్తువుగా (తెలుగులో) ఎన్నుకోని ఇతివృత్తాన్ని ఎన్నుకోవడం. ఈ రెండూ చాలా సమర్థవంతంగా అర్థవంతంగా ఆర్ద్రతతో నిర్వహించారు రేణుక గారు. ఈ సుదీర్ఘ కవితలో ప్రతి వాక్యం, పద చిత్రం సహానుభూతినీ, సానుభూతినీ వ్యక్తం చేస్తున్నాయి.

పురుష శరీరం, స్త్రీ మనస్తత్వం తో ఒక మానవ ప్రాణి పడే ఈ అవస్థను, ఈ సంఘర్షణను చిత్రించడం లో కవయిత్రి కృతకృత్యులయ్యారు. కుటుంబం సైతం చీదరించుకున్న మనిషిని సమాజం అదరిస్తుందా. పుట్టుకతో గుడ్డిగానో, చొట్టగానో పుట్టిన వారిని సానుభూతితో ఆదరించే ఈ సమాజం వీరినెందుకు అసహ్యించుకుంటుంది? ఇది భయంకరమైన సమాధానం రాని ప్రశ్న. ఎవ్వరూ అలా పుట్టాలనికోరుకోరు కదా. ప్రకృతి వైపరీత్యానికి నిండు మనసున్న మనిషి బలికావాల్సిందేనా. కాస్తంత జాలి కరుణా చూపించలేమా? అన్నదే రేణుక ఆవేదన. ఈ ఆవేదన ఆమె మాటల్లో చూడండి " రూపాన్ని వ్యక్త పరచలేని/ఒక దేహ చరిత్ర రాసుకోవాలనుకున్నప్పుడు/అక్షరాల గాయాలు రహదారిలో నిలబడి/దిక్కులు చూస్తున్నాయి'. తన దేహాన్ని తల్లే దాచేసినప్పుడు ఇక రూపంలేని తనని గురించి రాసుకోవాలంటే అక్షరాలు దిక్కులు చూస్తున్నాయి ఎలా పదాలై వ్యక్తీకరించుకోవాలో అని. పుట్టింది మగపిల్లాడు అని సంతోషించేలోపల అది మగా ఆడా కాని శిశువు అని తెలిసి , తాను ఎదుగుతున్న సమయాలలో ఈ ఆడంగితనం నీకేల కొడుకా అని రోదించే తల్లి. కనీసం చదువుకున్న కాలేజీ అయినా తన జీవితాన్ని నిలబెడుతు%ళి%దనే ఆశతో ఎంతో నిరీక్షణ. కానీ అక్కడా నిరాశే ఎదురయింది. " కాలేజీ మెట్లు దిగిన పాదం/ మరో ప్రపంచం కోసం/మనసు సరిహద్దులు దాటి వెతికేది". కఠోర వాస్తవం లో దేనికీ చెందక తూనీగ ప్రపంచాన్ని అందుకోలేక ఎన్ని మార్లు కూలిపోతూ ఉంటే ఇక నిలబడటం ఎలా అన్నదే ఈ థర్డ్ జెండర్ సమాజానికి వేస్తోన్న ప్రశ్న.

ఈ దీర్ఘ కవితలోని ఐదవ భాగం లో ఈ మూడవ మనిషి తనలాంటివారినే కనుగొనడం జరుగుతుంది. " ఆ కొండ మీద వాళ్ళు నృత్యం చేస్తూ /కనిపించడం ఒక వరం/" అంటూ వాళ్ళని చూస్తూనే "కొత్త ప్రపంచ ద్వారాలు తెరుచుకున్నాయి" అనడం లో ఒక ఆవేదనాత్మక జీవన రాజీ తత్వం కనిపిస్తుంది. అయితే ఈ మూడవ మనిషి ప్రయాణం వీరితో సహ యాత్రికునిగా సాగలేదు. "ఎక్కడినుండి మొదలవుతుందో/ తెలియకపోయినా ప్రయాణం ఆగలేదు". ఏడవ భాగంలో " ఊపిరి సలపని ఉద్రేకంతో /స్త్రీగానే బతకాలని పచ్చని కోరికతో/కట్టెలు కొట్టే గొడ్డలిలా/శరీరాన్ని చెక్కుకుంటూ/ వయసు తెస్తున్న మార్పుల లోయలోకి/ జారుతూ రేపు అనే మలుపులో/ప్రతి ఉదయాన్ని ఆశగా చూడడం/ఈ జీవితం లో నేర్చుకున్న మొదటి పాఠం". తన అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాలనే తపన స్త్రీగానే బతకాలనే ఆకాంక్ష బతికించాయి ఈ మూడవ మనిషిని.

శరీరం లోని స్త్రీగా ఎదగనివ్వని, అలా అని ఎందుకు పనికి రాని పురుషాంగాన్ని ఖండించుకుని ఆ నొప్పిని బాధని ఓర్చుకుని బతకడానికి సిద్ధపడే సన్నివేశాన్ని హృదయవిదారకమైన ఆ వాస్తవికతని "ఏడిపోయిన అంగంతో శరీరం/చీకటి రాత్రుళ్ళ గుడారంలో/ ఏడుపుని నొక్కేసి/నొప్పిని ఒర్చేసుకుని/సరికొత్తగా ఉదయించే/వెలుగులో/మాటల సముద్రం మీదుగా /వెక్కిరింత లోయల మీదుగా/స్వేచ్ఛగా ఎగిరే లోపలి స్త్రీ/ ఆనందంతో సంతోషంతో తేలికగా ఎగురుతూ/జన ప్రవాహంలో ఆకాశంలో తేలుతున్న/రంగు రంగుల గాలిపటపు దృశ్యం వెంటబడింది/ ఇప్పుడు నేను స్త్రీని/అందమైన జీవితంతో/నీలినదిలో పడవలో తేలుతున్న చంద్రవంకని/రేపటి వెలుగులోకి తొంగి చూస్తున్న/ఒంటరి నక్షత్రాన్ని". అయితే ఈ కొత్త రూపాన్ని ప్రపంచం ఒప్పుకుంటుందా సభ్య సమాజం అదరిస్తుందా అసలు బతకనిస్తుందా అన్నది మళ్ళీ పెద్ద సందేహమే. చేతులు చాచి చాచి అలసి పోయి, పదాలు నర్తించి పుళ్ళు పడి కన్న తల్లి ఉన్న ఊరు గుర్తొచ్చి మరలా ఒక ఎగిరిన విత్తనం లా తన ఊరిలో వాలింది ఈ ప్రాణి.

కానీ అక్కడా ఘోర నిరాశ నిరాదరణ ఎదురయ్యాయి. నిర్దయగా అందరూ కలిసి మాటలతో చేతలతో హింసించితే " వెళ్ళిపోవాలి ఇక్కడనుండి వెళ్ళిపోవాలి/మగవాడిని కానందుకు /విలయతాండవం/అడదానిని అయినందుకు/అసహ్యం/రెండు శరీరాలను /మోస్తున్నందుకు ఏవగింపు". స్త్రీగానే బతకాలని నిశ్చయంతో మళ్ళీ బతుకు ఐంఝూటనలో తిరుగు ప్రయాణం. " కొద్దిగా మిగిలిన చిరునామాలన్నీ/కాల ప్రవాహంలో కొట్టుకుపోయి ఉంటాయి/నగరం కొత్తగా లేదు/నా మనసే మందుతున్న కాగదాలా ఉంది/ఇప్పుడు ఈ పోరాటం/ పూర్తిగా నాదే అయినప్పుడు/ప్రతి ఒక్కడు వెలిగించే/వెకిలి కాగడాలోనే ముఖం దాచుకోవాలి/మసికట్టీ నలుపెక్కిన దీపం వత్తికి/మనసు లోపలి ఆశతో/నూనె పోసి వెలిగించినట్టు/ జీవితాన్ని వెలిగిస్తూ ఉండక తప్పదు".

చివరికి దేహాన్ని అమ్ముకునే వృత్తిలో " వెర్రి వెన్నెలలో, కటిక చీకటిలో/ వర్షాలలో, ఉక్కపెట్టే రాత్రుళ్ళలో/రోడ్డు మీద గోడ వారగా/రేకు తలుపులు అనుకుని/దేహాన్ని అమ్మకానికి పరిచిన/ ప్రతిసారీ/ఒక నొప్పి పేగులు తెంచుకొని/రక్తాన్ని బయటికి తెస్తూనే ఉంది/నాతోపాటు వరుసగా నిల్చున్న/స్త్రీలందరి ముఖాలలో నొప్పి/ఆ శరీరాలకి వెల ఉంది/ప్రేమకు వెలలేదు/ దేహానికి నోటు ఉంది/ఆప్యాయతకి అసరా లేదు/చేతినిండా దాహపు పాత్రలే/ఆ పాత్ర నిండా ఆకలి/ ఒకరి కోసం ఒకరు పడే పోటీలో నొప్పి/ఆకలి నొప్పి/అసహ్యాల నొప్పి/వెలివేసిన జీవితాల మీద నొప్పి/దేహాన్ని తన్నుకుని వెళ్ళే/మగ దేహాల సంతృప్తే ఓ పెద్ద నొప్పి!".

దయనీయమైన శరీర బాధ ఇంత దారుణమైతే ఇక " ఉద్యోగం కోసం వేట మొదలైనప్పుడు/ ప్రతీ దరఖాస్తులోను/అతడు, ఆమె కానీ నువ్వు/సందేహంతో తల ఎత్తే చూపులకు/ నా సమాధానం 'స్త్రీ' నేను స్త్రీని/ ఎంత నిబ్బరంగా మాట్లాడినా/ఒక అంగం వెనుక చరిత్ర/వెలివేత హింసలో కూరుకుపోతుంటే/జన్మ కారణం తెలియకపోయినా వికృతమైన చూపులకి/శరీరాన్ని ఒప్పచెప్పడం అలవాటయింది". ఇది భరించలేని మానసిక మైన బాధ ఈ వివక్ష హీనపరిచే చూపులు తట్టుకుంటూ నిలవడం ఒక అగ్ని పరీక్ష. 12 భాగాలలో ఈ మూడవ మనిషి స్థితిని వర్ణించి చివరి భాగాలలో ఈ సమాజాన్ని, రాజ్యాంగాన్ని తమకు రక్షణ కల్పించే చట్టాలనుచేయడం జరుగుతుంది. " ఆ కొండ మీద వాళ్ళు నృత్యం చేస్తూ /కనిపించడం ఒక వరం/" అంటూ వాళ్ళని చూస్తూనే "కొత్త ప్రపంచ ద్వారాలు తెరుచుకున్నాయి" అనడం లో ఒక ఆవేదనాత్మక జీవన రాజీ తత్వం కనిపిస్తుంది. అయితే ఈ మూడవ మనిషి ప్రయాణం వీరితో సహ యాత్రికునిగా ఉప్ప తెలిసిన మనుషులకి-/వలస బతుకులై సముద్రాలు దాటి/తప్పిపోయి చరిత్రలో కరిగిపోయి/చట్టాలు అంటే ఏమిటో తెలియని/పేదరికపు మనుషులకి ఏం తెలుస్తుంది?/మామూలు మనుషులుగా /గుర్తించాలి/ఆ మూడవ జాతి నిర్మాణం /ఆగిపోవాలి/ఎలాంటి ముద్రలు లేని/స్వాతంత్ర్యం కావాలి"అని ఆక్రోశిస్తుంది మూడవ మనిషి. జీవన పోరాటం లో దస్సిపోయిన ఆత్మ కథ చివరి అంకం లో " వెనక్కి తిరిగి చూసుకుంటే /జీవితం గూడులో ఏముంది?/ప్రతి బాటన గాయపు సంకేతం తప్పా!/నిరంతరం స్త్రీగా బతకాలనుకున్న కోరిక/'స్త్రీని' ఎప్పటిలాగే తిప్పి కొట్టిన సమాజం/ఒక శరీరం మీద అనేక అలజడులు" అంటూ వాపోతుంది.

జీవితానికి గమ్యమే లేదా , ఈ జన్మ కి ప్రయోజనమే లేదా అనుకున్నప్పుడు ఇద్దరు అనాథ పిల్లలకు తాను అలంబన అయింది అమ్మా అని వారి చేత పిలిపించుకుంది. " అమ్మా అమ్మా అంటూ/వేల సార్లు పిలుస్తారు/అనుభవాలు గడ్డ గట్టి ఘనీభవించిన ప్రతీసారీ పిలుస్తారు/ రేపొకసారి మళ్ళీ వీళ్ళని /సమాజం ప్రశ్నిస్తుంది /జవాబు ఇవ్వకుండా/నిలబడి జీవించడానికి/అంతులేని అంతర్యుద్ధం చేయడానికి/వాళ్ళలో శక్తి ఉంది/శక్తి ఉంటుంది కూడా" ఆశావాహ దృక్పథం తో జీవన తాత్వికతతో కవిత ఇలా ముగిస్తుంది కవయిత్రి

"ఆత్మ ఘోషలోంచి/రాలిపడ్డ నెమలీక/పెన్నులా నటించింది/ ఆ నటన లోంచి వడకట్టిన /కాగితం మీద అక్షరాలు నల్ల చీమల్లా/ నల్లని ఆకాశాన్ని/నల్లని మౌనాన్ని/చీకటి దేహాన్ని తోసేస్తూ /ఉదయపు వెలుగులో మెల్లమెల్లగా /ఒక సైన్యమై నడుస్తున్నాయి/పగటి ఆకాశం మీదకు వస్తున్న సిపాయిల్లా/కాగితాలన్నీ /చిన్న దారంతో కలిపి కుట్టేస్తుంటే/ఒక పుస్తకం లా/ ఒక చరిత్రలా. ఒక స్త్రీ గుండె కథని./ ఒక ఆత్మ కథని/వినిపించడానికి సిద్ధంగా ఉన్నాయి".



బాధామయమైనప్పటికీ నేటి సమాజం లో ప్రత్యక్షమై ఉన్న అంశానికి దీర్ఘ కవితా రూపమిచ్చిన రేణుకా అయోలా గారికీ అభినందనలు. ఇదే ఇతివృత్తం తో ప్రఖ్యాత రచయిత సలీం రాసిన కథ " కొండయ్యమ్మ" , ప్రసిద్ధ కవయిత్రి కమలా దాస్ రాసిన 'ద డాన్స్ ఆఫ్ ద యునక్స్' ఇవి కొంత ఈ అంశాన్ని ప్రస్తావించినప్పటికీ ఒక దీర్ఘ కవితగా దీన్ని సమర్థవంతంగా సాంద్రంగా ఆవిష్కరించిన కీర్తి కవయిత్రి రేణుకా అయోలకు దక్కుతుంది. ఈ పుస్తకాన్ని జె వి పబ్లికేషన్స్ హైదరాబాద్ వారు ప్రచురించారు. వెల రూ. 50 /- మనసున్న ప్రతి వారూ చదివి స్పందించాల్సిన కావ్యం.

-జగద్ధాత్రి
87122 93994

కథా కళింగానికి "చాసో స్ఫూర్తి" కీర్తి

తాను సంపాదకత్వం వహించి అచ్చు వేసిన కథలకు సుప్రసిద్ధ కథకుడు, విజయనగరం కథల సంతకం చాసో, దశాబ్దాల కిందట, "కళింగ కథానికలు" అని పేరు పెట్టారు. అందులో అన్నీ తెలుగు కథలే అయినా, ఈ ప్రాంతం ఉమ్మడి సంస్కృతికి చెందిన కళింగాంధ్రగా, చాసో కి గల అవగాహన, భావి తరాలతో పంచుకునే పని ఇది. విశాఖకు చెందిన ప్రముఖ కథకులు, విశాఖ సాహితి అధ్యక్షులుగా సేవలు అందించిన గణపతిరకు అచ్యుత రామ రాజు కూడా, ఇది కళింగాంధ్ర ప్రాంతం అని తరచూ గుర్తు చేస్తూండే వారు. గోదావరి దరి పిఠాపురం వరకూ, కళింగ రాజ్యం అని తెనాలి రామకృష్ణుడు, తన భక్తి ప్రబంధం పాండురంగ మహాత్మ్యంలో పక్కాగా వందల ఏళ్ల కిందటే రాశారు. గురజాడ,కన్యాశుల్కంలో, కరటక శాస్త్రి చేత, "నీలాంటి కాంతామణి లేకపోతే, ఈ కళింగ రాజ్యానికి ఎంత లోటు వచ్చి ఉండేది" అనిపిస్తారు మధురవాణి తో మాట్లాడుతున్నప్పుడు. కన్యాశుల్కం తొలి ప్రదర్శన 1892లో విజయనగరంలో ఇచ్చినది జగన్నాథ విలాసినీ నాటక సమాజం. దీనికి మహారాజు ఆనంద గజపతి ప్రోత్సాహముండేది. ఒడియా, తెలుగు భాషలు మాట్లాడే వారు, మహానది, గోదావరి మధ్య ప్రాంతాల్లో ఉన్నారు అన్నది ఒక చారిత్రిక వాస్తవం.

తండ్రి పేరిట ఏర్పాటు చేసిన ఈ "చాసో స్ఫూర్తి పురస్కారం", గత ఇరవై రెండేళ్లుగా, తెలుగు కథా రచయితలకు ప్రదానం చేస్తూ వస్తున్న చాసో స్ఫూర్తి ట్రస్ట్, ఈ 23వ ఏడాది, పొరుగున ఉన్న ఒడియా సాహిత్యానికి చెందిన ప్రముఖ కథా రచయిత, 1981 నుంచీ మొదలు పెట్టి, నేటికీ పదిహేడు కథల సంపుటాలు వెలువరించిన గౌరహరిదాస్ కు ప్రదానం చేస్తున్నారు. గౌరహరి, రచయిత, జర్నలిస్ట్ కూడా, ఒడియాలో అత్యధిక సర్క్యులేషన్ గల "సంబాద్" దిన పత్రిక కు ఫీచర్స్ ఎడిటర్ గా పని చేస్తున్నారు ఒడియా రాష్ట్ర స్థాయి అవార్డ్ లు ఎన్నో స్వీకరించారు. ఒరిస్సా సాహిత్య అకాడెమీ అవార్డ్, జాతీయ సాహిత్య అకాడెమీ పురస్కారం అందుకున్నారు. కేంద్ర సాహిత్య అకాడెమీ సలహా సంఘ సభ్యులుగా పని చేశారు. కవి, నవల రచయిత, యాత్రా సాహిత్య కారుడు,



నాటక రచయిత, కాలమిస్ట్, సంపాదకుడు, ఇలా సాహిత్య రంగంలో పలు మాధ్యమాల్లో పాత్రలు పోషిస్తూ వస్తున్న ఈయన భద్రక్ సమీపంలో ఒక పల్లెటూరులో పుట్టారు. ప్రస్తుతం పాత్రికేయ వృత్తి దృష్ట్యా భువనేశ్వర్ లో నివాసం. "జ్వరా భాట" (1981) , వీరి తొలి కథా సంపుటి కాగా, "ఛాయా సొధర అబశేష"(1996) వీరి తొలి నవలా రచన.

వీరి కథా సంపుటాలు కొరాపుట్, లిటిల్ మంక్ అండ్ అదర్ స్టోరీస్, ద నెయిల్ అండ్ అదర్ స్టోరీస్, షేడ్స్ ఆఫ్ లైఫ్ (నవలిక) ఇంగ్లీష్‌లోకి అనువాదం అయ్యాయి. తెలుగు ఒడియా సాహిత్య రంగాల మధ్య మరింత సహకారపూర్వక ఉమ్మడి సాహిత్య కార్యక్రమాలు, అదాన ప్రదానాలు జరగడానికి ఇటువంటి ఉమ్మడి గుర్తింపులు చాలా అవసరం. ఇందుకు చాసో కుమార్తె, చాగంటి తులసి అభినందనీయురాలు. మరొకందుకు కూడా ఆమెకు సాహిత్య లోకం ఋణ పడిఉన్నది. చాసో సభా వేదిక పేరిట, విజయనగరంలో సాహిత్య సభలు జరగడానికి వీలుగా, గురజాడ జిల్లా గ్రంథాలయం మొదటి అంతస్తులో, ఒక సమావేశ భవన నిర్మాణానికి ఆమె స్థానిక ప్రభుత్వ యంత్రాంగానికి మేచింగ్ గ్రాంట్ అందచేసి, గత వత్సరమే, ఈ సభా వేదిక నిర్మాణం పూర్తయి, అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకున్నారు. అందువల్ల, ఈ ఇరవైమూడవ చాసో స్ఫూర్తి పురస్కారం, తొలిసారిగా, ఘనంగా, చాసో సభా వేదిక పైన జరుగుతున్నది.

చాసో రాసిన 'పరబ్రహ్మం' కథలో, అన్నం కోసం, ఒక పిచ్చివాడు, అంగలార్చి, మిలిటరీ భోజన హోటల్ లోంచి పెరట్లోకి గిరాటేసే ఎంగిలి విస్తరి కోసం రెండు చేతులను చాచి నిలబడతాడు ఆ విస్తరి వచ్చి వాడి చేతిలో పడుతుంది . ఇది ఒక బిగి గల కథకు ముగింపు. "అన్నమే పరబ్రహ్మం" ఆకొన్న వారికి, పేదవారికి, రోజుల తరబడి అన్నార్తులకు అని చాసో చెప్పే ఈ కథ, లోకం తీరు పైన ఒక కలం చిత్రం. అన్నం దొరక్క అంగలార్చే పిచ్చి వాడు ఈ కథలో కనిపిస్తే, , విస్తరి నిండా (అదే లంచ్ ప్లేట్ లో) ఒక కార్పొరేట్ వర్కింగ్ లంచ్ సమయంలో నాజూకు లంచ్ పద్ధతులు ఎరగక,, తమ కంపెనీ యజమాని, ఇక్కడికి వచ్చి ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ కుదుర్చుకుంటున్న అమెరికన్ వ్యాపార బృందం,ఆకలితో ఉంటారని,వీరికి ప్లేట్ నిండా ఆహారం వడ్డించినందుకుగాను, సుదామ్ జెనా, తన ఉద్యోగం పోగొట్టుకుంటాడు. ఆ వడ్డింపు సరిదిద్ది, తగు మాత్రం ఆహారం తో సరిపెట్టిన తరువాత, ఒప్పందం కుదిరి,వెళ్లిపోతున్నఅమెరికన్లలో ఒకరు, సుదామ్ చేతిలో ఒక పది డాలర్లు ఉంచి వెళ్తాడు. అప్పుడు ఏమీ అనకపోయినా, కంపెనీ విదేశీ అగ్రిమెంట్ కుదిరి, కంపెనీ ఇస్తారణ జరిగాక, అక్కరలేని ఎన్నో ఉద్యోగాలను కంపెనీ తొలగించేస్తుంది. వారిలో సుదామ్ జెనా కూడా ఒకడు. తమ అగ్రిమెంట్ ప్రకారం పెట్టుబడులిచ్చి ఎలా కంపెనీ పని చేస్తున్నదో చూసేందుకు కొద్ది కాలం తర్వాత వచ్చిన ఆ అమెరికన్ యువకుడు, సుదామ్ జెనా కోసం ప్రశ్నిస్తాడు. ఎవరూ మాట్లాడరు. అతనికి తల్లి అమెరికాలో ఒక భారతీయ వనిత. తన చిన్నప్పుడు ఆమె ఇలాగే ప్లేట్ లో నిండా అన్నం పెట్టేది. అదీ ఆ యువకుడికి సుదామ్ జెనా పట్ల గల సాధు హృదయం. చాసో కథలో పిచ్చివాడు, మనకందరికీ తెలుస్తూనే ఉంటుంది పేదవాడు. ఈ కథలో ప్లేట్ నిండా అన్నం వడ్డించి, "అయ్యో ఎంత ఆకలి తో ఉన్నారో కంపెనీ బాగు కోసం పని చేస్తున్నఈ పెద్దలు"ని భావించిన సుదాముడు (కుచేలుడ్ని సుదాముడు అని కూడా పిలుస్తారు) కూడా పేదవాడే. ఇలా గౌరహరి కథల్లో ఒక ఉన్నత జీవన సంస్కార దర్శన ప్రయాస, మనకు సహజకల్పనగా, సమకాలీన ఒడియా సమాజం అంతా కనిపిస్తుంది. ఇలా కళింగాంధ్రప్రాంతంలో పొరుగుసాహిత్యానికి, ఒక బలమైన స్వరానికి,17.01 2018న విజయనగరంలో 23వ చాసో స్ఫూర్తి పురస్కార ప్రదానం,మరింత బలమైన తెలుగు ఒడియా భాషాసాహిత్య బంధాలకు దారులు తీస్తుందని ఆకాంక్షిస్తూ,తగు బాటలు వేస్తున్న చాగంటి తులసిగారి కృషి, తపన,సాఫల్య తీరాలను చేరాలని ఆశిద్దాము.

-రామతీర్థ
98492 00385

ప్రతి సోమవారం

రైటర్స్ అకాడమీ

వారం వారం విపుల సాహిత్య విహారం

క్రాంతి వాక్యం



త్యాగాల నా మాతృదేశమా
నీ పరితాపం చూస్తూనే ఉన్నాను
దహింపజేసే విషయాలెన్నో
నాలో మరిగిపోతున్నాయి
ప్రజల ప్రియమైన దేశమా!
ఎందరికో ఆకలి తీర్చే మాతృమూర్తివి
మరెందరికో ఆత్మీయురాలివి
నువ్వు ఎవరి చేతుల్లో ఉన్నావో
రేపు ఎవరి చెరలోకి వెళ్లిపోతావో
తలచుకొన్నప్పుడల్లా నాలో నేను కన్నీటితో.....
ఎవ్వరూ నీ పాటలు పాడటం లేదు
కాంతి లేని చీకటిలో శాంతి లేని అశాంతివి నువ్వు
క్రాంతి కోసం పోరాడే జీవులు
దుండగుల చేతిలో మాయమౌతున్నారు
ఇప్పుడు వందేమాతరం అనే శుష్క నినాదాలే తప్ప
నిన్ను నీ పతాకాన్ని ధ్యానించే వాళ్లే లేరు
సప్తతి చేసుకున్న నీ స్వతంత్రపు ఒడిలో
రకరకాల ఆత్మహత్యలు
భావ స్వేచ్ఛతో ప్రశ్నించేవాళ్ళకి
మతం తూటాలు గుండెల్లో దూసుకుపోతుంటే
కవులూ, ప్రజలూ ఏ జబ్బని ప్రశ్నించినా
మౌనమే సమాధానం
అక్షరంలో నిజాయితీ ఉంటే
మిగులుతున్నది కష్టాలు, కన్నీళ్ళే
అయినా సరే కవుల కలాలు అదరక బెదరక
రక్తాక్షరాలు లిఖిస్తూనే ఉన్నాయి
అందుకే ఈ విశాల ప్రపంచం మూలమూలనా
కవులు, రచయితల కలాలమీద
నిత్య అసహన హింస సాగుతూనే ఉంది
మతం పునాదుల్ని పూర్తిగా పెకలించి
హింసని ప్రేరేపిస్తున్న దుండగుల్ని
సజీవ సమాధి చేస్తేనే
ఈ ప్రపంచ గోళం మీద ప్రగతిని కోరే కవులు
తమ ఉనికిని కోల్పోకుండా ఉంటారు-
అందాక సుస్థిర దేశం కోసం కర్త కర్మ క్రియలకు
సజీవ వాక్యమై, నవీన కావ్యమై
కవులు నిలబడతారు
కొత్త వ్యవస్థలకు సందేశకులై పాలకులై
గోళం మీద ప్రమాదాలు లేకుండా
నిరంతరం కాపాడుకుంటారు
అప్పుడు దేశ భక్తిలో దాగున్న ప్రపంచ భక్తిని
ఆనందంగా పాడుకుంటారు
అలా జరిగితేనే
ఏడు పదుల దేశంలో ఏడేడు కడళ్ళ సాక్షిగా
సామాన్యుల నుదుట
క్షారసాగరాల చెమట ముత్యమై మెరుస్తుంది
శ్రమైక జీవన సత్యమై వెలుస్తుంది
శ్రామిక ధరిత్రిగా కాలాన్ని గెలుస్తుంది

- పి. అనంతరావు

* * * * * *

మన్యంలో

సమిష్టి సత్యాగ్రహం దేశాన్ని
సకలం ముంచెత్తిన రోజులు
మన్యంలో తిరుగుబాటు
ప్రభుత్వం విరగబాటు అణిచేసిన గొడ్డలి పెట్టు
రావరికపు బాటల్లో రాజుకున్న కారుచిచ్చు
మన్నుతిన్న పాముల్లాంటి మన్యం వీరుల గుండెల్లో
రేగిన ప్రళయ ప్రళయంగా తుఫాను సహస్రాలు
అమాయక హృదయాల్లో రగిలి విప్లవ జ్యోతులు
మన్య సముద్రంలో చెలరేగిన అవమాన
బడబాగ్ని జ్వాలకు రాజుకున్న ప్రభుత్వ భవనాల్
రాజధాని నగరంలో
మా చేసిన మన్యవిప్లవం దేశానికమార్గదర్శి
దిగి వచ్చిన వెలుగుబాట
సెంటు జార్జి కోట చెవుల్ చెదిరించిన విప్లవ దుందుభి!
'మిరపకాయ తపాలా'కు మిలిటరీ తుపాకి బారులు
సమాధానం చెప్పలేక నగం చచ్చి కూచుంటే
తెనుగు రాజు కరకు దనం తెలిసింది ప్రభుత్వానికి
న్యాయం బుర్ఖా తగిలించిన ప్రభుత్వానికి పట్టు గొమ్ములు
విప్లవాన్ని విరిచెయ్యను ముఠాదార్ల శపథం!
ముఠాదారీ ముసుగుల్లో జరిగే అక్రమాలకు
విరుగుడు మన్య విప్లవం
మన్యంలో ప్రభుత్వానికి మలేరియా చలి జ్వరం
పట్టుకొని బాధిస్తే విజృంభించి నిప్పుల కంఠం
వినిపించిన విప్లవ గీతం వినేసరికి బెదిరిపోయి
ప్రభుత్వానికి తెల్ల గుడ్లు పడినై
మదరాసు నుండి మలబారు నుండి
తోలుక వచ్చిన సైన్యంలో కమాండరిన్ చీపులు
శివాలయం గోడమీద చెక్కించిన విగ్రహాలు!
మన్యంలో పేరుకున్న మత్తంతా విదిలించిన
మా హృదయాలు కదిలించిన
దిగంతాలు మండించిన దీపికలై శౌర్యాగ్నులు
ప్రచండమైన మన్య విప్లవం
అనామకంగా వీచిన ఒక చిరుగాలి తరంగంగా
చేసింది ప్రభుత్వం వ్రాసింది రికార్డుల్లో
మూసేద్దామని లోకం కళ్లు!
రాజద్రోహంగా, నేరంగా, దోపిడిగా, దొమ్మీగా
చరిత్రలో వ్రాసుకున్న చేదస్తపు వ్రాతలకేం -
మన్య విప్లవం మా చరిత్రలో వీచిన జంఝూనిల వీచిక!
విదళించిన వీరుని ఖడ్గం పగ పట్టిన పాము బుసా
చూపించిన విప్లవ మార్గం
సామ్రాజ్యపు కత్తుల వానకు పట్టించిన స్వర్ణ ఛత్రం
అధికారపు అన్యాయమ్ములు అడ్డించిన రక్షా కవచం!
మన్యవిప్లవం మా చరిత్రలో వీచిన జంఝూనిల వీచిక!
బంధించిన బానిసత్వ విచ్ఛేదక వీర మూర్తి
విప్లవ శరదాకాశం వెలిగించిన విద్యుద్దీపం రామరాజు
హృదయంలో రగిలిన స్వాతంత్ర్యేచ్ఛ!
మన్యవిప్లవం మా చరిత్రలో వీచిన జంఝూనిల వీచిక!



-కుందుర్తి ఆంజనేయులు
75 ఏళ్ల నాటి నయాగరా సంపుటి కవిత





స్వేచ్ఛ ఫ్యామిలీ..
సాధికారిక మహిళలతో సంపన్న దేశం
ఎన్‌సీసీ విద్యార్థులు సామాజిక అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: 'భారత్ పార్వ్' వేడుకల్లో భాగంగా నేవీ బాలల ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరూ "శశకత్ నారీ, సుఖీ పరివార్, సంరుధ్ దేశ్" అనే పేరుతో ఆదివారం బీచ్‌రోడ్డులో వీధి నాటకాన్ని ప్రదర్శించారు. మహిళా సాధికారత ప్రాముఖ్యతను అవగాహన చేసేలా 225 మంది పిల్లలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శన జాతీయ అభివృద్ధిలో ప్రాముఖ్యతను కలిగించడమే కాకుండా ప్రజల మధ్య సామాజిక మేల్కొలుపు కూడా ప్రభావితం చేసింది. బీచ్‌రోడ్డులో ఉదయం వ్యాయామాల కోసం వచ్చే వారంతా ప్రదర్శన తిలకించి అభినందించారు.

ఆర్కే బీచ్‌లో సైకిల్ ర్యాలీ

ఇంధన వనరులను పొదుపు చేయాలనే నినాదంతో భారత్ పెట్రోలియం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం విశాఖ బీచ్ రోడ్‌లో వైఎంసిఎ నుంచి ఆర్కే బీచ్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సామర్థ్య సమతా మహోత్సవ మాసోత్సవాలలో భాగంగా జరిగిన ఈ ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, భారత్ పెట్రోలియం టెరిటోరి మేనేజర్ సుఖేష్, ఏయూ రిజిస్టర్ ఉమామహేశ్వరరావు విశాఖ పెట్రోల్ బంక్‌ల అసోసియేషన్ ప్రతినిధి వెంకన్న చౌదరి, భారత్ పెట్రోలియం సేల్స్ మేనేజర్ కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





అందాలతో 'పూజ' దిగ్బంధనం



డిజే సినిమా సక్సెస్ అయ్యిందా లేదా అనే విషయం పక్కన పెడితే అందులో నటించిన హీరొయిన్ పూజా హెగ్డే మాత్రం తన అందాలతో అందరికి ఫిదా చేసేసింది. అంతకు ముందు ముకుందా – ఒక లైలా సినిమల్లో నటించినప్పటికీ అందులో ఎక్కడ చూపని అందాలు బన్నీ సినిమాలో బికినీలో హాట్ హాట్ గా చూపడంతో యువతలో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఆ ఒక్క సీన్ యు ట్యూబ్ లో దిల్ రాజు అఫీషియల్ ఛానల్ లోనే 4 మిలియన్ల వ్యూస్ సంపాదించుకుంది అంటేనే అర్థమవుతుంది కదా అది ఎంతగా కనెక్ట్ అయ్యిందో. అనధికార అప్ లోడ్స్ అన్ని లెక్క వేసుకుంటే మరో రెండు మూడు మిలియన్లు అదనంగా ఉంటాయి. మరి ఈ రేంజ్ లో తన అందాల విందును వడ్డించిన పూజా హెడ్గే సినిమాల విషయంలో మాత్రం తొందరపడటం లేదు. ప్రస్తుతం బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా శ్రీవాస్ దర్శకత్వంలో రూపొందుతున్న సాక్ష్యంలో హీరొయిన్ గా నటిస్తున్న పూజా హెగ్డే రామ్ చరణ్ రంగస్థలంలో ఒక స్పెషల్ సాంగ్ లో కూడా నర్తించబోతోంది. ఆ షూటింగ్ వచ్చే నెల జరపనున్నాడు దర్శకుడు సుకుమార్. చాలా సెలెక్టివ్ గా సినిమాలు చేస్తున్న పూజా డిమాండ్ తక్కువేమీ లేదట. డిజే విడుదలకు ముందే పూజను బెల్లంకొండ సినిమాకు బుక్ చేసుకున్న నిర్మాతలు టాప్ స్టార్ హీరొయిన్ కు సమానంగా రెమ్యునరేషన్ ఆఫర్ చేసారని టాక్ వచ్చింది కాని పూజా దాన్ని అప్పుడే ఖండించింది. ఇక పైన స్టిల్ చూస్తున్నారుగా. తన బాడీలో ఏది కిక్కిచ్చేదో సరిగ్గా అదే బయటికి హై లైట్ అయ్యేలా లాంగ్ గౌన్ తో పూజా నిలుచున్న స్టైల్ చూస్తే పూజాని తెరపై ఎప్పుడెప్పుడు చూస్తామా అనిపించేలా ఉంది కదూ. క్రేజ్ ఉన్నా పూజా కోరుకుంటున్న బ్లాక్ బస్టర్ మాత్రం ఇంకా అందని ద్రాక్షలాగే ఉంది. 2016లో హృతిక్ తో చేసిన మొహెంజొదారో కూడా పల్టీ కొట్టింది. సో సాక్ష్యం మీద తన ఆశలన్నీ పెట్టుకుంది.

అందరి చూపులు విద్యాబాలన్‌పైనే..

అన్ని రకాల పాత్రలు చేస్తూ ఎవరికి అంతు చిక్కని రీతిలో దూసుకుపోతున్న విద్యా బాలన్ ఇటీవలే విడుదలైన తుమారీ సులు సినిమాతో మరోసారి క్రిటిక్స్ ను కూడా మెప్పించింది. కహాని మూవీ ద్వారా తనలో బెస్ట్ యాక్టింగ్ యాంగిల్ ని ప్రపంచానికి పరిచయం చేసిన విద్యా బాలన్ డర్టీ పిక్చర్ ద్వారా తనలో మరో కోణాన్ని కూడా చూపించి శభాష్ అనిపించుకుంది. గ్లామర్ హీరొయిన్లకు ప్రధానంగా ఉండాల్సిన హైట్ విషయంలో కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ తన యాక్టింగ్ టాలెంట్ తో బాలీవుడ్ లో నెగ్గుకువస్తున్న విద్యా బాలన్ తనను పూర్తిగా హోమ్లీ బ్యాచ్ కింద కట్టేయకండని అప్పుడప్పుడు హింట్ ఇస్తూనే ఉంటుంది. అవకాశం కలిగినప్పుడు బోల్డ్ గా ఉండడానికైనా సిద్ధంగా ఉన్నానని ఇలాంటి ఫోటోలా ద్వారా చెబుతూనే ఉంటుంది. పైన చూస్తున్న స్టిల్ ప్రముఖ ఫోటోగ్రాఫర్ డబ్బూ రత్నాని క్యాలెండర్ కోసం విద్యా బాలన్ ఇచ్చిన ఫోజు.



కురులు మొత్తం విరబోసుకుని నల్లని డ్రెస్ లో టాప్ హాఫ్ లో క్లీవేజ్ బాగా కనిపించేలా కసి నిండిన కళ్ళలో అలా చూస్తే ఎవరికైనా మతి పోవడం ఖాయంగా కనిపిస్తోంది కదూ. 19 ఏళ్ళ నుంచి డబ్బూ రత్నాని రూపొందిస్తున్న ఈ క్యాలండర్ లో స్టిల్ ఇవ్వడం కోసం టాప్ మోడల్స్ హీరొయిన్స్ పోటీ పడి మరీ తమ అందాలను ఒలకబోస్తారు. మానుషి చిల్లార్ – ఐశ్వర్య రాయ్. అలియ భట్ – శ్రద్ధా కపూర్ – కత్రినా కైఫ్ ఇలా లిస్టు పెద్దదిగానే ఉంది లేండి. వాళ్ళు హాట్ ఫోజులు ఇవ్వడం కామనే కాని విద్యా బాలన్ ఇలా ఇవ్వడమే స్పెషల్. తుమరి సులు సక్సెస్ ఎంజాయ్ చేస్తున్న విద్యా బాలన్ ఇందిరా గాంధీ పై సాగరిక ఘోష్ రచించిన ఇందిరా–ది

చిన్నారుల నోట
తెలుగు మాట పలికించాలి
సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు
డాక్టర్ మీగడ రామలింగేశ్వర స్వామికి లోక్‌నాయక్ పురస్కారం ప్రదానం


మీగడ రామలింగేశ్వర స్వామి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వృత్తిపరంగా ఎన్ని భాషలు నేర్చుకున్నా పర్వాలేదు కాని మాతృభాషను మరిచిపోవడం దుర్మార్గమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు తెలిపారు. కళాభారతి ఆడిటోరియంలో లోక్‌నాయక్ ఫౌండేషన్14వ వార్షికోత్సవ సాహిత్య పురస్కార ప్రధానోత్సవం కార్యక్రమం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తెలుగు భాషను చదివించి, బాలల చేత మాట్లాడించాలని పిల్లలకు పద్యాన్ని, పద్యనాటకాన్ని ఆచార సాంప్రదాయలను మరిచి బ్రతుకుతున్నామ న్నారు. గత 14సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి వార్షికో త్సవానికి సాహితీవేత్తలను గుర్తించి సన్మానించడం గర్వించదగ్గ విషయమని వైఎల్‌పీ తెలుగుభాషకోసంచేస్తున్నకృషి మరువలేనిదన్నారు. తెలుగుభాష కోసం విశేష కృషిచేస్తున్న 26 నంది అవార్డుల గ్రహీత, డాక్టర్ మీగడ రామలింగ స్వామికి లోక్‌నాయక్ ఫౌండేషన్ అవార్డుతో పాటు రూ.లక్షన్నర నగదును అందజేసారు. ఎన్టీఆర్‌కు డ్రైవర్‌గా విధులు నిర్వహించిన లక్ష్మణ్, భద్రత అధికారిగా సేవలందించిన కృష్ణారావు, పిఏగా సహకరించిన మోహన్‌ను




కార్యక్రమంలో మాట్లాడుతున్న జెస్టిస్ లావు నాగేశ్వరరావు, యార్లగడ్డ

తెలియజేసి నేర్పించాలన్నారు. 2002సంవత్సర గణాంకాల ప్రకారం ఏడుకోట్ల మంది తెలుగుమాట్లాడేవారుంటే రానురాను ఆసంఖ్య తగ్గిపోతోందని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రజల్లోకి మరుగునపడుతున్న తెలుగును తీసుకెళ్దామని మీగడ రామలింగస్వామి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. యార్లగడ్డ ఇచ్చిన రామాయణం పుస్తకాన్ని చదవందే రోజు గడవదన్నారు. కెఎల్ యూనివర్సిటీ అధినేత కోనేరు సత్యన్నారాయణ మాట్లాడుతూ సాహిత్యం, భాషా,సంస్కృతుల కోసం వైఎల్‌పీ చేస్తున్న కృషి చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోందన్నారు. గతంలో తన యూనివర్సిటీలో తెలుగు డిపార్టుమెంటును ప్రారంభించమని వైఎల్‌పీ చాలాసార్లు సూచించారని కాని ఇక్కడికి వచ్చిన తర్వాతగాని వీరి తపన అర్థం కాలేదన్నారు. తక్షణమే కెఎల్ యూనివర్సిటీలో తెలుగుడిపార్టుమెంటును ప్రారంభిస్తానని ప్రకటిస్తున్నాన్నారు. విజ్ఞాన్ అధినేత లావు రత్తయ్య మాట్లాడుతూ సాహిత్యం సంస్కృతీ కలిసే వుంటాయని మన భాషా సంస్కృతులకు దూరమైతే భావ దారిద్ర్యం వస్తుందని రెండువేల సంవత్సరాలక్రితమే తక్షశిలలో చాణుక్యుడు చెప్పాడని గుర్తుచేశారు. రెండువేల సంవత్సరాలుగా మన కట్టు బొట్టు ప్రముఖులు సత్కరించారు. అనంతరం అవార్డు గ్రహీత మీగడ రామలింగ స్వామి మాట్లాడుతూ ఆదివారం సెలవుదినం కావడంతో తెలుగు దినంగా ప్రకటించాలని పిల్లలకు తెలుగుభాష, కుటుంబ వ్యవస్థ గురించి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అధ్యక్షుడు డాక్టర్ ముక్కామల అప్పారావు, సినీనటుడు గొల్లపూడి మారుతీరావు, యార్లగడ్డ శివరామ్‌ప్రసాద్,కోనేరు ప్రసాద్,ప్రొఫెసర్ బాలమోప ానదాస్,పైడా కృష్ణప్రసాద్ అధికసంఖ్యలో సాహితీప్రియులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

23న అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

నక్కపల్లి, న్యూస్‌లీడర్: నక్కపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గల అంగన్వాడీ కార్యకర్తలకు, అంగన్వాడీ సహాయకులకు ఈ నెల 23న నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని సీడీపీవో శారదాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. నక్కపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 32 పోస్టులు భర్తీ చేయుటకు గాను ఇంటర్వ్యూలు నిర్వహించబడునని అన్నారు. ఇంటర్వ్యూలకు వెళ్లే అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరుకావాలని కోరారు.

అంబరాన్నంటిన

గౌరీపరమేశ్వరుల ఉత్సవం



భక్తులను ఆకట్టుకున్న ఈశ్వరుని సెట్టింగు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

ప్రసిద్ధిగాంచిన వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల మహోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. సాయంత్రం ఆరు గంటల నుంచి నేలవేషాలతో గౌరీపరమేశ్వరులను వేల్పులవీధి పురవీధుల గుండా ఊరేగించారు. రాత్రి పది గంటల నుంచి స్టేజ్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన జనాలతో ఉత్సవం మరింత ఆకట్టుకుంది. ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన లైటింగు, ఎన్టీఆర్ స్టేడియంలో రాత్రి రెండు గంటలకు భారీ బాణ సంచాలను వెలిగించారు. ఈ బాణ సంచాలను తిలకించేందు గ్రౌండ్ కిటకిటలాడింది. కీర్తిశేషులు మందు సీతారామయ్య, భార్య అమ్మాజీ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ మందుగుండు సరికొత్త రకాలతో భారీ మందుగుండును ఏకధాటిగా రెండు గంటలసేపు వెలిగించారు. ఉత్సవానికి విచ్చేసిన అశేష ప్రజానీకం సరికొత్త రకాలతో కూడిన మందుగుండును చూసి మంత్రముగ్ధులయ్యారు. అదే విధంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఏర్పాటు చేసిన లైటింగు, స్టేజ్ ప్రోగ్రామ్‌లు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా జరిగాయి.

భారీ బందోబస్తు... ఉత్సవానికి విచ్చే సిన అశేష ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డీఎస్పీ కేవీ రమణ సారథ్యంలో పట్టణ సీఐ ఎస్.విద్యాసాగర్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు జాగ్రత్తలు తీసుకున్నారు. ఉత్సవానికి విచ్చేసిన వేలాది మంది ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా ఉత్సవాన్ని నిర్వహించే చర్యలను చేపట్టారు. స్టేజ్ ప్రోగ్రామ్‌లను రాత్రి ఒంటి గంటతో నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వాకాద శంకరరావు, ఉపాధ్యక్షులు మద్దాల అచ్యుత రామయ్య, కార్యదర్శి మద్దాల చలపతి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొప్పోజీ చిన్న, కోశాధికారి వాకాద కృష్ణమోహన్, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొర్లి శేఖర్, అర్బన్ జిల్లా తెలుగుదేశంపార్టీ సభ్యుడు వాకాద కోటి, బొడ్డపు ప్రసాద్, దోమరౌతు రామారావు, నల్లల దేముడు, మద్దాల కూర్మారావు, వాకాద బాబు, నల్లల రాజు, ముత్తా శ్రీనివాసరావు ఉన్నారు.



ఇటుక ధరలు పైపైకి

వెయ్యి ఇటుక ధర రూ.7వేలు నుంచి రూ.8వేలు


గృహ నిర్మాణాలపై ప్రభావం



పచ్చి ఇటుకను కాలుస్తున్న దృశ్యం

నాతవరం, న్యూస్‌లీడర్:

గృహ నిర్మాణాలకు అవసరమయ్యే ఇటుకల ధరలు రోజు రోజుకు పెరిగిపోవడంతో గృహ నిర్మాణదారులు ఆందోళన చెందుతున్నారు. ఇటుక తయారీలో ఉపయోగించే ముడి సరుకుల ధరలు పెరిగిపోవడంతో ఇటుక రేటు పెరిగిందని బట్టీల యాజమానులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇటుక ధర వెయ్యి ఇటుక(చార) రూ.7వేలు నుంచి రూ.8వేలు దాకా పలుకుతోంది. ఏడాది క్రితం రూ.3వేలు నుంచి రూ.4వేలుమధ్య ఉన్న ఇటుక ధర రెట్టింపు కావడంతో ఇంటి నిర్మాణం చేపట్టాలంటే సామాన్య, మధ్య తరగతి ప్రజలు వెనుకడుగువేస్తున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి సుమారు 25వేల నుంచి 60వేల ఇటుకలు అవసరమవుతాయి. ప్రస్తుతం ఇటుక ధర అమాంతంగా పెరిగిపోవడంతో ఇంటి నిర్మాణం వ్యయం పెరిగిపోతుందని గృహ నిర్మాణదారులు వాపోతున్నారు. ముఖ్యంగా ఇటుక తయారీకి మట్టి, ఊక, కొబ్బరిపీచు, బూడిద, పుల్లలు అవసరమవుతాయి. బట్టీ కోసం ఎకరం చేను లీజుకు సంవత్సరానికి రూ.40వేలు, కొబ్బరిపీచు(టన్ను) రూ.1500, పుల్ల(టన్ను), రూ.2,400 ఊక రూ.4వేలు, డస్ట(టన్ను) రూ.4500, కూలీల అడ్వాన్స్‌లు రూ.25వేలు, ఒక్కొక్క కూలీకి రోజుకు రూ.500తో పాటు రవాణా ఖర్చులు పెరిగిపోయాయని బట్టీ యాజమానులు చెబుతున్నారు. దీంతో ఇటుకల తయారీలో నష్టాలు చవిచూస్తున్నామన్నారు. దీంతో సొంత ఇంటి కలను నిజం చేసుకొనేందుకు సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఎన్నో కలలు కంటు రాత్రి పగలు కష్టపడుతూ గృహ నిర్మాణాలు చేపడతారు. కాని ఇంటి నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించే ఇటుక ధరలు ఆకాశన్నంటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఇటుక ధరల సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



తయారైన అచ్చులను ఎండబెడుతున్న దృశ్యం

ఈ పాస్ ద్వారా పంపిణీ చేసే యూజర్ చార్జీలు చెల్లించాలి

డీలర్ సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టిరాజు

రావికమతం, న్యూస్‌లీడర్

ఈ పాస్ ద్వారా పంపిణీ చేసే ప్రతీ కార్డుకి రూ.15 యూజర్ చార్జీలు చెల్లించాలని డీలర్ సంఘం జిల్లా అధ్యక్షులు పి.చిట్టిరాజు అన్నారు. రావికమతం డీలర్ల కార్యదర్శి బోళ్ల నూకాలతల్లి ఇంటి వద్ద రోలుగుంట, రావికమతం, బుచ్చియ్యపేట మండలాల రేషన్ డీలర్లసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిరాజు మాట్లాడుతూ విలేజ్‌మాల్స్ అన్ని చోట్ల ప్రారంభించాలి, ప్రారంభించే ప్రతీ షాప్‌కి 2లక్షల రూపాయలు ముద్రలోన్ ఇప్పించాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేసే సరుకులపై 10శాతం డీలర్స్ కమిషన్ చెల్లించాలని చెప్పారు. డీలర్స్ హెల్త్ కార్డులు, చంద్రన్న బీమా అవకాశం కల్పించాలని, గోడౌన్ ఈ పోస్ మిషన్‌లో జీఓ నెంబరు 16 ప్రకారం నామిని సౌకర్యం కల్పించాలన్నారు. తూనికలు, కొలతలు స్టాంపింగ్ ఫీజ్ వసూలు చేయకుండా స్టాంపింగ్ చేయాలని, సంక్రాంతి కానుకలలో మాకిచ్చిన సరుకులలో వచ్చిన తరుగులలో పరిగణలో తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి 20న జరగబోయే ఆల్ ఇండియా మీటింగ్‌కు అమరావతికి అందరూ రావాలన్నారు. ఐపిటిసి మిషన్, కాటా రిపేర్‌లో రిపేర్ చార్జీలు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్.కరుణాకరణ్, సెక్రటరీ మాకిన ప్రసాద్, శేషు డీలర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిట్టిరాజు

ఫిబ్రవరి 5 నుంచి గ్రామాలలో ధర్మ ప్రచారం

మాడుగుల, న్యూస్‌లీడర్:

ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతీ గ్రామంలో ఇంటింటికి ధర్మ ప్రచారం నిర్వహిస్తున్నామని మాడుగుల మండల ధర్మ ప్రచార కన్వీనర్ జల్లు సంజయ్ తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీదేవీ ఆడిటోరియంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి మండలాల్లో సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా ప్రతీ గ్రామంలో దేవాలయాల్లో భజనలు, సామూహిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డివిజనల్ ధర్మ ప్రచారక్ ఆదారి గంగాధర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి టీటీడీ ద్వారా ఎస్సీ, ఎస్టీ మత్సకార గ్రామాలలో జిల్లాలో 80 దేవాలయాల నిర్మాణం జరుగుతుందని, ఈ ఏదాదిలో రాష్ట్రానికి మరో ఐదు వందల దేవాలయాలు కొత్తవి నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మప్రచార సామాగ్రి, కరపత్రలు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తవ్వా సన్యాసయ్యశెట్టి, గౌరీపట్టపు మహేష్‌కుమార్, పుట్టా బలరాం, జాగాని ఈశ్వరరావు, మానేపల్లి సూర్యనారాయణ, ఎం.నారప్ప, ట్రైలర్ చిన్నారావు పాల్గొన్నారు.

వైసీపీ మండల అధ్యక్షునిగా జగన్నాథరావు

రావికమతం, న్యూస్‌లీడర్ వైసిపి రావికమతం మండల అధ్యక్షునిగా రావికమతంకు చెందిన కంచిపాటి జగన్నాథరావు ఎన్నికయ్యారు. చోడవరం నియోజకవర్గ వైసిపి కన్వీనర్ ధర్మశ్రీ ఆధ్వర్యంలో జగన్నాథరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన ఈ బాధ్యతను బాధ్యతగా నెరవేరుస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో వైసిపి గెలుపునకు తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన చెప్పారు.

జోరుగా కోడి పందాలు, బల్లాటలు



కోడి పందాలు నిర్వహిస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్:

మాడుగుల మండలంలో భోగి పండగ నుంచి తీర్థాలు ప్రారంభమయ్యాయి. గ్రామాలలో జరిగే తీర్థాలలో కోడి పందాలు, బల్లాటలు జోరుగా సాగుతున్నాయి. పోలీసులు హెచ్చరికలు జారీ చేసినా నిర్వాహకులు పట్టించుకోకుండా పందాలను నిర్వహిస్తున్నారు. నిబంధనలకు వ్యతిరేకమైన తీర్థాలు విజయవంతం కావాలంటే కోడి పందాలు, బల్లాటలు తప్పనిసరిగా ఉండాలని గ్రామస్తులు అంటున్నారు. పోలీసుల దాడులు నిర్వహించినా నిర్వాహకులలో ఎటువంటి మార్పులేదు. ఈ బల్లాటల్లో పాల్గొనేవారు చిన్న వయస్సు కలిగిన వారే ఎక్కువ మంది పందాలు కాసి జేబీలు ఖాళీ చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ఈ పరిస్థితి గమనించి పోలీసులు ఈ పందాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బాత్‌రూమ్ ట్యాంకులో పడి వ్యక్తి మృతి

చీడికాడ, న్యూస్‌లీడర్: ప్రమాదవశాత్తు బాతురూమ్ ట్యాంకులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘం మండలంలోని వరహాపురంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే చీడికాడ మండలం వరహాపురం గ్రామానికి చెందిన రాపేటి నానాజీ (20) తన ఇంటి సమీపంలో బాతు రూమ్ నిర్మాణం గురించి గుంత తవ్వారు. అయితే ఈ నెల 17వ తేదీ బయటకు వస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి గోతులో పడిపోయేటపుడు వచ్చే శబ్దం విని కుటుంబ సభ్యులు గ్రహించి అతనిని హుటాహుటిన విశాఖ డెయిరీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సలు పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతునికి భార్య దేవి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

గెడ్డను ఆక్రమించిన వారిపై చర్యలకు డిమాండ్

రోలుగుంట, న్యూస్‌లీడర్: మండలంలోని వెదుళ్లవలస రెవెన్యూ పరిధిలోని శిమ్మన్నబంద చెరువు నీరు వచ్చే వాలుగెడ్డను క్వారీ యాజమానులు, గెడ్డ పక్కన ఆనుకొని ఉన్న భూస్వాములు ఆ గెడ్డను ఆక్రమించి మడులుగా గట్లు వేసికున్నారని, ఈ విషయాన్ని స్థానిక మండల తహసీల్దార్ పెంటకోట అప్పలనాయుడు శిమ్మన్న కుటుంబీకులు మద్దు ఎర్రినాయుడు, నూకరాజు, శ్రీను, సత్యనారాయణ, నారాయణమూర్తి, రుత్తల చింతల్లి తదితరులు చెరువు ఆయకట్టు రైతులంతా మూకుమ్మడిగా వచ్చి తెలియజేశారు. ఈ విషయంపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వర్షం పడితే ఆ గెడ్డ నుండి వచ్చే నీరు చెరువులోనికి పారుతుందని, వారు ఆక్రమించడం వల్ల దిగువున్న గెడ్డలోనికి వెళ్లిపో తుందని ఆ చెరువులోని నీరు చేరకపోవడం వలన మా ఉపాధి కోల్పోతామని వారంతా తహసీల్దార్‌కు విన్నవించుకుంటున్నారు. ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరగా సోమవారం ఆర్ఐను పంపించి సర్వే చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఆశాజనకంగా ఆయిల్‌పామ్

టన్ను రూ.8,200 కొనుగోలు



నాతవరంలో ఆయిల్ పామ్ గెలలు లోడింగ్

నాతవరం, న్యూస్‌లీడర్:

ఆయిల్ పామ్ సాగు రైతులకు కల్పతరువుగా మారింది. కొద్ది కాలంగా నష్టాలు ఎదుర్కొన్న రైతులకు మార్కెట్ ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ నాతవరం మండలంలోనే అధిక విస్తీర్ణంలో 2,890 ఎకరాల్లో సాగవుతోంది. ద్వితీయ స్థానంలో దేవరాపల్లి మండలం ఉందని ఉద్యానవనశాఖ అధికారులు తెలిపారు. మండలంలో చమ్మచింత, నాతవరం, గుమ్మడి గొంద, వెదురుపల్లి, కెవి.శరభవరం, పెదగొలుగొండపేట, బాపన్నపేట, డొంకాడ, తాండవ, కొడవటిపూడి అగ్రహారం, లింగంపేట, నాయుడుపాలెం ప్రాంతాల్లో రైతులు ఆయిల్‌పామ్ సాగుకు ప్రాధాన్యమిస్తున్నారు. ఆయిల్‌పామ్ గెలలు టన్నును రూ.8,200 కొనుగోలు చేస్తున్నట్లు రుచిసోయా ఆయిల్ కంపెనీ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు తెలిపారు. పదేళ్ల పైబడి వయసున్న ఆయిల్ పామ్‌తోట పై ఏదాదికి ఎకరాకు 11 నుంచి 13 టన్నుల గెలలు దిగుబడి వస్తున్నట్లు రైతులు తెలిపారు. ధర ఇలాగే ఉంటే ఏడాదికి సుమారు రూ.లక్ష వరకు నికలద ఆదాయం పొందవచ్చునని వారు వివరించారు. దీనిలో పెట్టుబడిగా రూ.20వేలు ఖర్చవుతుందన్నారు. ఈ విషయమై ఉద్యానవనశాఖాధికారి బిందు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. దీంతో సాగు చేపట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం

గొలుగొండ, న్యూస్‌లీడర్: గొలుగొండ మండలం రావణాపల్లి, కొమిర గ్రామాల్లో నర్సీపట్నం ఏబీఎం జూనియర్, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు ఎస్.రామకృష్ణ, పి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరంలో వాలంటీర్లు నిర్వహించాల్సిన కార్యక్రమం బహిరంగ మలవిసర్జన నిర్మూలన, పరిసరాలు పరిశుభ్రత, వ్యాధుల పట్ల అవగాహన, గ్రామస్తులు, జీవనశైలి, పరిశీలన, గ్రామస్థులతో ఏ విధంగామమైకం అవ్వాలో, సేవా ప్రాముఖ్యతను రక్తదానంపై అపోహలను వివరించారు. ఈ కార్యక్రమంలో రావణాపల్లి సర్పంచ్ కొల్లు రాజేశ్వరి, గ్రామ నాయకులు కొల్లు సత్యనారాయణ, కొమిర సర్పంచ్ కర్రి మంగ, గ్రామ పెద్దలు కర్రినాయుడు పాల్గొన్నారు.

తెల్లవారినా తొలగని మంచుతెర

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: గత కొద్ది రోజులుగా మైదాన ప్రాంతంలో కూడా పొగమంచు విపరీతంగా కురుస్తుంది. ఉదయం 8 గంటల వరకు మంచు దుప్పటి కప్పేస్తుంది. దీంతో రోడ్లపై ప్రయాణించే వాహనదారులకు ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ఇబ్బంది పడుతున్నారు. శని వారం కూడా ఇదే పరిస్థితి కనిపించింది. వడ్డాది పెద్దేరు నది, వంతెనపై కురుస్తున్న మంచు అందాలు చూడటానికి ఆహ్లాదపరుస్తున్నాయి. ప్రస్తుతం చలి తీవ్రత కూడా బాగా పెరిగింది. రథసప్తమి తర్వాత ఈ చలి తీవ్రత తగ్గే అవకాశం ఉంది.



రూపే కార్డులతో లావాదేవీలు సులభతరం



సమావేశంలో మాట్లాడుతున్న పిఏసిఎస్ చైర్మన్

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:

రూపే కార్డులతో నగదురహిత లావాదేవీలు సులభంగా చేసుకోవచ్చని పిఏసిఎస్ అధ్యక్షుడు దొండా సన్యాశిరావు అన్నారు. శనివారం సాయంత్రం వడ్డాదిలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో ఆయన రైతులకు రూపే కార్డుల వినియోగంపై అవగాహన కల్పించారు. మొబైల్ నెంబరును బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేసుకుని లావాదేవీల వివరాలు తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వేతన కార్యదర్శి పి.నాగేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు, సభ్య రైతులు పాల్గొన్నారు.

అమ్మకు వందనం చేపట్టాలి

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:

ఈనెల 22వ తేదీ సోమవారం వసంత పంచమి సందర్భంగా అన్ని పాఠశాలల్లోను అమ్మకు వందనం కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఎంఈఓ కే.ఏ.సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులను, అధికారులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. తల్లిదండ్రులను పాఠశాలలకు రప్పించి విద్యార్థులకు తల్లి దీవెనలు అందేలా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అమ్మ గొప్పదనంపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు.

నర్సీపట్నంలో.. విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్‌ల నేతృత్వంలో ఈ నెల 22న అమ్మకు వందనం కార్యక్రమం అన్ని ఉన్నత పాఠశాలల్లో నిర్వహించాలని ఎంఈఓ సాయిశైలజ అన్నారు. ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మాతృమూర్తులకు జరిగే వసంత పంచమి సందర్భంగా జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని తల్లిదండ్రులకు సమాచారం పంపించాలన్నారు. తల్లులు అందరికి వారి పిల్లలచే పాదాభిషేకం, పాదాభివందనాలు చేయించాలన్నారు. తరగతిలో ప్రతిభ చూపిన తల్లిదండ్రులకు సన్మానించాలన్నారు. అదే విధంగా 22 ఉదయం విద్యార్థులకు అమ్మ గొప్పతనం పై వ్యక్తత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. ఉన్నత పాఠశాల హెచ్‌ఎంలు అందరు అమ్మకు వందనం కార్యక్రమంపై పై కార్యక్రమాలను నిర్వహించాలని ఆమె ఆదేశించారు.

వడ్డాది వెంకన్న ఆలయానికి మహర్దశ



వెంకటేశ్వరస్వామి ఆలయం

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:

ఈ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన వడ్డాది వెంకటేశ్వరస్వామి ఆలయానికి మహర్దశ పట్టనుంది. సుదీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోని ఆలయానికి ఇటీవల కాలంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు దాతల సహకారంతోనే ఆలయాన్ని అభివృద్ధి చేశారు. కొండపైకి వెళ్లేందుకు సరైన రహదారి సౌకర్యం కూడా లేదు. కొండ వెనుక నుండి వెళ్లే రహదారి రాళ్ళు,రప్పలు తేలి ఉండేది. మెట్ల మార్గంలో వెళ్లలేని భక్తులంతా ఈ రహదారిలో వాహనాలలో వెళ్లేవారు. రాళ్లు ఉండడంతో భక్తులు తరుచూ ప్రమాదాలకు గురయ్యేవారు. కొంత మంది కొండపైకి వెళ్లలేక కిందనుండే స్వామివారికి నమస్కారం చేసుకుని తిరిగి వెళ్లిపోయేవారు. ఈ నేపథ్యంలో స్థానిక తేదేపా నాయకులు మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావులు ఆలయ అభివృద్ధిపై ఎమ్మెల్యే రాజుకి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. దీంతో ఎమ్మెల్యే పలు గ్రాంట్ల నుండి నిధులు మంజూరు చేయించారు. ఉపాధి,జెడ్పీ సంయుక్త నిధులు రూ.60లక్షలు రోడ్ల నిర్మాణాలకు మంజూరు చేయించారు. ఈ నిధులతో 2 కి.మీ. మేర గొల్లవీది, మార్కెట్ యార్డుల నుండి కొండపైకి 2 సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. సాయిబుల వీధి నుండి మరో రోడ్డు నిర్మించాల్సి ఉంది. ఈ రోడ్డు కూడా పూర్తయితే శ్రీవారి భక్తులకు రహదారి సమస్య పూర్తయినట్లే. కొండపైన ఆలయ అభివృద్ధికి టిటిడీ నుండి రూ.30లక్షలు మంజూరు చేయించారు. దీనికి టెండర్ ఖరారు కావలసి ఉంది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొండా కన్నబాబు, దేవాదాయ అధికారులతో చర్చించి ఈ పనులు చేపట్టనున్నారు. కొండ కిందన కళ్యాణ మండపం నిర్మాణానికి విశాఖడెయిరీ నుండి రూ.50లక్షలు మంజూరు చేశారు. స్థల వివాదం వలన ఈ నిర్మాణం వాయిదా పడింది. స్థల సమస్యను పరిష్కరించి కళ్యాణమండపాన్ని కూడా పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో ఉన్నారు. ఇది కూడా పూర్తయితే శ్రీవారి భక్తుల చిరకాల వాంఛ తీరినట్లే. కొండపైన వాహనాల పార్కింగ్, భక్తులు కూర్చుని సేదతీరేందుకు సిమ్మెంటు బల్లల నిర్మాణం, కొండపైకి వెళ్లే రోడ్ల మధ్యలో విద్యుత్ లైట్లు, మొక్కలతో పర్యాటకంగా అభివృద్ధి చేయనున్నారు. ఆలయాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు నేతలు కృషి చేస్తున్నందుకు భక్తులు సంతోషిస్తున్నారు. వచ్చే నెల 26వ తేదీ నుండి నిర్వహించనున్న శ్రీవారి కళ్యాణోత్సవాలు కళ్యాణోత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఒడిస్సా, తమిళనాడు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రానున్నారు.



కొండపైకి వేసిన సీసీ రోడ్డు

కళాశాలకు అదనపు భవనం

రావికమతం, న్యూస్‌లీడర్: మండలంలో కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విశాఖ డెయిరీ నిధులతో చేపట్టిన అదనపు తరగతి గదుల భవనం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వసతి సమస్య వేధిస్తోంది. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం, ఒకేషనల్ కోర్సులు కలిపి 250 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. తరగతి గదులు, లైబ్రరీ, సైన్సు పరికరాలు, కంప్యూటర్, ఒకేషనల్ కోర్సుల నిర్వహణకు పదికి పైగా తరగతి గదులు అవసరం కాగా ప్రస్తుతం అరే ఉన్నాయి. దీనిలో ప్రిన్సిపాల్ కార్యాలయం, సిబ్బంది అవసరాల కోసం రెండు గదులు పోగా మిగిలింది. నాలుగు గదులే. దీంతో వసతి సమస్య తలెత్తి ఒక్కో గదిలో రెండేసి సెక్షన్‌లు నిర్వహిస్తున్నారు. ల్యాబ్ కోసం కేటాయించిన గదిలోనే బైపిసి విద్యార్థులను కూర్చోబెడుతున్నారు. మరో వైపు కళాశాల భవనాలు చాలా కిందట నిర్మించిన కావడంతో ప్రస్తుతం శిధిలావస్థకు చేరాయి. బీటలు వారి గోడలు దెబ్బతిన్నాయి. తరగతుల నిర్వహణకు వసతి చాలక కొన్ని సందర్భాల్లో విద్యార్థులను ఆరుబయట కూర్చోబెట్టి పాఠాలు చెప్పాల్సి వస్తోంది. వసతి సమస్యను ఎంపిపి దంగేటి రామకృష్ణ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన విశాఖ డెయిరీ చైర్మన్ ఆదారి తులసీరావుతో చెప్పగా కళాశాల వార్షికోత్సవం కార్యక్రమానికి హాజరైన తులసీరావు అదనపు తరగతి గదుల భవనాలు నిర్మాణానికి రూ.25లక్షల వరకు ఇవ్వనున్నట్లు ఇటీవల ప్రకటించారు. ఆ మేరకు విశాఖ డెయిరీ నిధులతో రెండు అంతస్తుల్లో నాలుగు గదుల అదనపు తరగతి భవనాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే మొదటి అంతస్తు నిర్మాణం పూర్తయింది. మరో రెండు లేదా మూడు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేనున్నారు. దీంతో కళాశాలకు కొంత వరకు వసతి సమస్య తీరనుంది.

